بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 15
వార్షిక చందా 500/-రూ॥

**15 ఏప్రిల్ 2021 క్రీ, శ.** **15 షహాదత్ 1400 హి, శ.**
**02 రమజాన్ 1442 హి, ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

فَاَمَّا الَّذِیۡنَ اٰمَنُوۡا بِاللّٰہِ وَاعۡتَصَمُوۡا بِہٖ
فَسَیُدۡخِلُہُمۡ فِیۡ رَحۡمَۃٍ مِّنۡہُ وَفَضۡلٍ ۙ
وَّیَہۡدِیۡہِمۡ اِلَیۡہِ صِرَاطًا مُّسۡتَقِیۡمًا

అనువాదం: అల్లాహ్‌ను విశ్వసించి, అతనినే దృఢముగా నమ్మిన వారిని అతడు తప్పక తన అనుగ్రహమును, కారుణ్యమునకు పాత్రులను చేయును. తన కడకు వచ్చుటకు వారికి సత్పథమును ఉపదేశించును. (నిసా: 176).

మానవుడు ముందుగా తన ధర్మబద్ధమైన ఆచరణలను పరిశీలించుకోవాలి. ఎందుకనగా దేవుని సాంప్రదాయం ప్రకారం సంస్కరణ క్రియాశీలతపై ఆధారపడి ఉంటుంది. ఏదో ఒక క్రియాశీలత వలన సంస్కరణకు కావలసిన మార్గములు తెరుచుకుంటాయి. ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

ఎలాంటి ప్రయత్నాలు చేయని వ్యక్తి దుఆలు కూడ సరిగా చేయలేడు. పైగా దేవుని పరీక్షించాలని చూస్తుంటాడు. అందుకే దుఆ చేయుటకు ముందు అన్ని రకాలుగా ప్రయత్నించాలి. దుఆ అర్థము ఇదే. అందుకే మానవుడు ముందుగా తన ధర్మబద్ధమైన ఆచరణలను పరిశీలించుకోవాలి. ఎందుకనగా దేవుని సాంప్రదాయం ప్రకారం సంస్కరణ క్రియాశీలతపై ఆధారపడి ఉంటుంది. ఏదో ఒక క్రియాశీలత వలన సంస్కరణకు కావలసిన మార్గములు తెరుచుకుంటాయి. కావున దుఆ చేసిన తరువాత మరల ప్రయత్నాలు చేయవలసిన అవసర ఏముందని? వాదించే వారు ఈ సందర్భమును ఒక్కసారి ఆలోచించాలి. దుఆయే ఒక గోప్యమైన క్రియాశీలతని, దాని ద్వారనే ఇతర క్రియాశీల మార్గాలు తెరుచుకుంటాయని భావించని వారందరు మూర్ఖపు ఆలోచనలు చేయువారే. అందుకే ఇయ్యాక నఅబుదు అను దుఆ పదం ఇయ్యాక నస్తయీన్‌కు ముందుకు వచ్చి ఈ విషయాన్నే వివరముగా తెలియ జేయడం జరిగింది. మొత్తానికి మనం సాధరణముగా దేవుని సాంప్రదాయంను చూస్తూనే ఉంటాము. అతడే మార్గాలను తెరుచును. చూడండి దాహంను తీర్చుటకు మంచినీటిని, ఆకలిని తీర్చుటకు అహారాన్ని స్వయముగా అతడే ఏర్పాటు చేసినాడు. కాని ఇవి కూడ క్రియాశీలతను ఆధారము చేసుకొనియే ఏర్పాటు చేసెను. కావున ఈ క్రీయశీల పరంపర నిర్విర్యామంగా కొనసాగుతూనే ఉంది. పైగా ఈ మానవక్రీయశీలత తప్పనిసరి. ఎందుకనగా అల్లాహ్ తాలాకు రెండు పేర్లు గలవు. మౌల్వీ ముహమ్మద్ అహ్సన్ గారు తెల్పినట్లు కానల్లాహు అజీజన్ హకీమఅ. (నిసా: 159). అందరి మన్ననలు పొందినవాడు, అందరి పనులు చేసిపెట్టును. వివేకవంతమైనవాడు. అనగా మయస్ఫూర్తిని ఆధారము చేసుకొని సరైన విధానములో , చక్కగా చేసిపెట్టును. చూడండి పశుపక్షాదులన్ని రకరకాల ప్రత్యేకతలను కల్గి ఉంటాయి.......... అకారణముగా మలము వచ్చునట్లు లేదా మంచినీరు లేకుండానే దాహం తీర్చునట్లు ఏర్పాట్లు చేయుశక్తి అల్లాహ్‌కు ఉన్నప్పటికి అతడు తన అద్భుత శక్తులను మీకు పరిచయం చేయాలని భావించాడు. ఎందుకనగా ఏ స్థాయి మేరకు అద్భుత మహిమలను గూర్చి అవగాహన, పరిజ్ఞానము మానవునికి ఉండునో ఆ స్థాయి మేరకు మానవుడు దేవుని విశిష్టతలను గూర్చి అవగహాన పెంచుకొని అతని సామిప్యంను పొందుటకు అర్హుడగును. వైద్యపరంగా, శాస్త్రవేత్తల పరంగా అన్వేషకులకు చాలా ప్రత్యేకతలు తెలిసివచ్చును.

ఇది ఎంతటి సాధారణమైన, మధురమైన ఆధారమో చూడండి. ఒక నిర్జీవుడిని ప్రాణుడిగా మార్చవలసి అవసరం దేవునికి ఎందుకు వచ్చింది?. ఇందుకు ఒక ప్రత్యేక కారణమే లేనిచో ఉదా॥నకు ఎలాంటి కారణమే లేదనుకున్నచో ఒక వ్యక్తిని వివేకం విజ్ఞతతో పుట్టించి చంపవలసిన అవసరం ఏమున్నది?.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు:

ఏ దేవుడైతే మిమ్ములను నిర్జీవ స్థితిలో నుండి ప్రాణ స్థితికి తీసుకవచ్చాడో అతడే మీకు ప్రాణం పోసిన తరువాత మరల మీకు మరణంను ప్రసాదించును. అలాంటి దేవుని విషయంలో మీకు మరణంను ప్రసాదించిన తరువాత మరల జీవితాన్ని ప్రసాదించడని అతని గూర్చి ఆలోచించడం విజ్ఞతకు వ్యతిరేకము. ఒకవేళ మరల జీవితం లభించనున్నచో అట్టి జీవితంను మానవుడు పొందుటకు మార్గదర్శకం చేయుటకు ఎవరో ఒకరు ఆ దేవుని వైపు నుండి తప్పకుండా అవతరించవలసి యున్నది అని ఈ సూక్తిలో తెలుపడం జరిగింది.

ఇది ఎంతటి సాధారణమైన, మధురమైన ఆధారమో చూడండి. ఒక నిర్జీవుడిని ప్రాణుడిగా మార్చవలసి అవసరం దేవునికి ఎందుకు వచ్చింది?. ఇందుకు ఒక ప్రత్యేక కారణమే లేనిచో ఉదా॥నకు ఎలాంటి కారణమే లేదనుకున్నచో ఒక వ్యక్తిని వివేకం విజ్ఞతతో పుట్టించి చంపవలసిన అవసరం ఏమున్నది?. ఒకవేళ మరణం తరువాత ఒక గొప్ప జీవితాన్ని ప్రసాదించాలనే ఉద్దేశమే లేకుండా, కేవలం ఈ ప్రాపంచిక సు:ఖ సంతోషాల కోసమే మానవులను పుట్టించినచో, ఇన్ని సంవత్సరాలు కృషి చేసి ఈ సృష్టిని సృష్టించిన తరువాత నిర్జీవులకు ప్రాణాలు పోసి వారికి మరణవు రుచి చూపించవలసిన అవసరం ఏమున్నది?.

మృతి చెందిన తరువాత సమాధి శిక్షలే లేవని, స్వర్గ నరకముల ను చూసినప్పుడు ఆలోచించుదాములే అని వాదించేవారి అభిప్రాయాలను ఈ సూక్తి ఖండిస్తుంది. ఎందుకనగా, ఈ సూక్తిలో 5 కాలములను గూర్చి తెలుపడం జరిగింది. మొదటిది నిర్జీవ స్థితి కాలము, రెండవది ప్రాపంచిక జీవనపు కాలము, మూడవది శారీరకపరమైన మరణపు కాలము, నాలుగవది మరొక నూతన జీవితమును పొందు కాలము, ఆ తరువాత మానవుడు దేవుని ముందు మరల సజీవముగా నిలబడునట్టి కాలము. అనగా ప్రళయ దినము. మరణము తరువాత పరలోక జీవితము. (తఫ్సీరే కబీర్, సంపుటి 1, పుట 265, 266, (ప్రచురణ ఖాదియాన్ 2010).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

اَللّٰھُمَّ اِنِّیۡ اَسۡتَخِیۡرُکَ بِعِلۡمِکَ وَاَسۡتَقۡدِرُکَ
بِقُدۡرَتِکَ وَاَسۡاَلُکَ مِنۡ فَضۡلِکَ الۡعَظِیۡمِ
فَاِنَّکَ تَقۡدِرُ وَلَا اَقۡدِرُ وَتَعۡلَمُ وَلَا اَعۡلَمُ
وَاَنۡتَ عَلَّامُ الۡغُیُوۡبِ اَللّٰھُمَّ اِنۡ کُنۡتَ
تَعۡلَمُ اَنَّ ھٰذَا الۡاَمۡرَ خَیۡرٌ لِّیۡ فِیۡ دِیۡنِیۡ وَمَعَاشِیۡ
وَعَاقِبَۃِ اَمۡرِیۡ (اَوۡقَالَ عَاجِلِ اَمۡرِیۡ وَآجِلِہٖ)
فَاقۡدُرۡہُ لِیۡ وَیَسِّرۡہُ لِیۡ ثُمَّ بَارِکۡ لِیۡ فِیۡہِ وَاِنۡ
کُنۡتَ تَعۡلَمُ اَنَّ ھٰذَا الۡاَمۡرَ شَرٌّ لِّیۡ فِیۡ دِیۡنِیۡ
وَمَعَاشِیۡ وَعَاقِبَۃِ اَمۡرِیۡ (اَوۡقَالَ فِیۡ عَاجِلِ
اَمۡرِیۡ وَآجِلِہٖ) فَاصۡرِفۡہُ عَنِّیۡ وَاصۡرِفۡنِیۡ عَنۡہُ
وَاقۡدُرۡ لِیَ الۡخَیۡرَ حَیۡثُ کَانَ ثُمَّ اَرۡضِنِیۡ بِہٖ قَالَ
وَیُسَمِّیۡ حَاجَتَہٗ

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ విజ్ఞానం మేరకు శ్రేష్టతను కోరుకుంటున్నాను. నీ శక్తి సామార్థ్యముల నుండి బలాన్ని కోరుకుంటున్నాను. నీ గొప్ప గొప్ప అనుగ్రహాలను నుండి అనుగ్రహాన్ని కోరుకుంటున్నాను. నీవు శక్తిమంతుడవు, నేను బలహీనుడను. నీవు సర్వజ్ఞుడవు, నేను అజ్ఞానిని. గోప్యమైన విషయాలను కూడ నీవు ఎరుగుదువు. ఓ నా అల్లాహ్! ఒకవేళ నేను , చేపట్టిన ఈ పని నా కొరకు, నాధర్మమునకు, నా ఉపాదికి, నా వృత్తికి లాభదాయకమైనచో (లేదా ఈ సమయంలోగాని, భవిష్యత్తులో గాని ప్రయోజ నకరమైనచో) నీవే ఆ పనిని విజయవంతము చేయుము, నా కొరకు సులువుగా చేయుము, ఆ పనిలో నాకు శుభములను కల్గించుము, ఒకవేళ ఆ పని నాకు గాని, నా ధర్మమునకు గాని, నా ఉపాదికి గాని, నా వృత్తి రీత్య నష్టమును కల్గించునదైనచో (నేడు లేదా భవిష్యత్తులో నష్టాన్ని కల్గించునదైనచో ) దానిని నా నుండి దూరము చేయుము, ఎక్కడైతే నాకు శ్రేయస్సుకరమో అక్కడే నాకు అనుగ్రహించుము, ఆపై నాకు సంతృప్తిని కల్గించుము. కథకుడు ఇలా తెల్పినాడు: హుజూర్ (స) ఇలా తెల్పినారు: దుఆ చేయుచున్నప్పుడు తలపెట్టునట్టి పని పేరును కూడ ఉచ్చరించగలరు. (సహీ బుఖారి, సంపుటి 2, కితాబు త్తహజ్జుద్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ్రజత్ ఉస్మాన్ రజి కాలములో జరిగిన యుద్ధాలు మరియు విజయాలను గూర్చి ప్రస్తావించబడుచుండెను. నేడు కూడ ఆ అంశాల ప్రస్తావనే కొనసాగుతుంది. అలీ బిన్‌ముహమ్మద్ మదాయిని ఇలా ఉల్లేఖించారు. హ్రజత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలం హిజ్రి 30వ సంవత్సరమున హ్రజత్ సయీద్ బిన్ ఆస్ రజియల్లాహు తాలా అన్‌హు నాయకత్వంలో తబ్రస్తాన్‌లో ఒక యుద్ధం జరిగింది. అక్కడి కోటలను జయించారు.

మర్వరోజ్, తాలఖాన్, ఫారియాబ్, జోజా జాన్ మరియు తఖారిస్తాన్ విజయాలు కూడ హిజ్రి 32వ సంవత్సరంలో లభించాయి. హిజ్రి 32వ సంవత్సరములో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ గారు మర్వారోజ్ , తాలఖాన్ ఇవి నేటి అఫ్గానిస్తాన్‌లో ఉన్నాయి. బలక్ మరియు మర్వారోజ్ మధ్యలో ఫర్యాబ్ ప్రాంతం గలదు. ఇది కూడ అఫ్ఘానిస్తాన్‌కు చెందినదే. జోజాన్ కూడ అఫ్గానిస్తాన్‌కు చెందిన ప్రాంతమే, తఖారిస్తాన్ కూడ అఫ్గానిస్తాన్‌కు చెందిన ప్రాంతమే. ఈ ప్రాంతాలన్నింటిని వారు జయించారు.

హిజ్రి 32వ సంవత్సరములోనే హరాత్ యుద్ధం జరిగింది. హ్రజత్ ఉస్మాన్ రజి ఖులైద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ హన్ఫీ ని హరాత్ మరియు బాజ్‌ఘీస్ వైపు పంపించగా, వారు ఆ రెండు ప్రాంతాలను జయించారు. కాని తరువాత కాలంలో వారు ఎదురు తిరగారు. ఖారిన్ చక్రవర్తితో కలసిపోయాడు.

హ్రజత్ ఉస్మాన్ రజి ఖిలాపత్ కాలంలోనే ఉపఖండమైన భారత, పాకిస్తాన్ దేశాలలో కూడ ఇస్లాం చేరుకున్నది. ఇమాం యూసుఫ్ గారు కితాబుల్ ఖరాజ్‌లో ఇమాం జహరి గారిని ఆధారము చేసుకొని ఈ విధముగా వ్రాసారు: ఈజిప్ట్ మరియు సిరియా దేశాలు హ్రజత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలోనే జయించబడ్డాయి. అదే విధముగా ఆఫ్రికా మరియు ఖరాసాన్, సింద్‌కు చెందిన కొన్ని ప్రాంతాలు కూడ హ్రజత్ ఉస్మాన్ రజి కాలంలోనే జయించబడ్డాయి.

హ్రజత్ ఉస్మాన్ రజి మరియు హ్రజత్ అలీ రజిలు ఇరువురు మహాత్ములు, ఇస్లాం ప్రారంభదశ సమర్పితులు. వారి మిత్రులు కూడ ఇస్లాం కోసం శ్రేష్ఠమైన ఫలములు. వారి న్యాసం, వారి ధార్మికతపై ఆరోపణలు చేయడం అనేవి వాస్తవానికి ఇస్లాంలో లోపాలు ఉన్నాయనే సంకేతాలు చూచిస్తుంటాయి. స్వచ్ఛమైన మనస్సుతో ఏ ముసల్మానుడు ఈ విషయంలో ఆలోచించినను వారి వ్యక్తిత్వాలు అన్ని రకాల లోటుపాట్ల నుండి పూర్తిగా దూరముగా ఉన్నట్లు తెలుస్తుంది.

హ్రజత్ ఉస్మాన్ రజి ప్రారంభపు ఆరు సంవత్సరాల వరకు మనకు ఎలాంటి అల్లరులు అలజడులు కనిపించవు. పైగా ప్రజలందరు సు:ఖసంతోషాలతో ఉండేవారని మనకు తెలుస్తుంది. చరిత్ర ఆధారాలను చూసినచో ఆ కాలంలో హ్రజత్ ఉమర్ రజ కంటే ఎక్కువ ప్రజాధారణ పొందిన వారిలో గలరు. అనగా ప్రజలలో హ్రజత్ ఉస్మాన్ రజికు హ్రజత్ ఉమర్ రజి కంటే ఎక్కువ అభిమానులు గలరు. కేవలం అభిమానం గాకుండా ప్రజల హృదయాలలో వారి పట్ల గౌరవం కూడ ఉండేది.

హ్రజత్ ఉస్మాన్ ఆయా దుష్టులను మరియు ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను పిలిపించారు. అందరు ఏకమైన తరువాత వారికి అన్ని రకాల విషయాలను తెలియజేశారు. ఇద్దరు గూడాచారులు కూడ వారికి వ్యతిరేకముగా సాక్ష్యాన్ని ఇచ్చారు. ఆ దుష్టులు ఎలాంటి దుష్టత్వములను వ్యాపింపజేయాలని ప్రయత్నిస్తున్నారో తెలుసుకొని హ్రజత్ ఉస్మాన్ రజికు వారు సమాచారంను అందించేవారు. అందుకు అనుచరులు ఇలాంటి వారికి మరణశిక్ష విధించాలని పత్వాను జారి చేశారు.

హ్రజత్ ఉస్మాన్ రజి కరుణా దాతృత్వాన్ని కూడ వారు చూశారు. అలాంటి మహాత్ముడికి ఉదాహరణ ఆ కాలంలో ప్రపంచములో మరెక్కడ లేరు అనే విషయాన్ని వారి ప్రాణాలే సాక్ష్యమిస్తున్నాయి. అంతగా కరుణించేవారు.

ఇప్పుడు నేను కొంత మంది క్రీ॥శే॥ విశిష్టతలను ప్రస్తావించదలిచాను. గత కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. వారిలో అందరికన్న ముందుగా ఒక అమరుడు అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ బషీర్ అహ్మద్, బాజైద్ ఖైయిల్ పేషావర్‌కు చెందిన వీరిని ఫిబ్రవరి 11వ తేదిన అమరుడిని చేశారు. రెండవ జనాజ దైవ మార్గములో ఖైదీగా వున్న అక్బర్ అలీ గారిది. వీరు ఇబ్రాహీమ్ గారి కుమారులు. షౌకత్‌ఆబాదీ కాలోని జిల్లా నన్కానా నివాసులు. వీరు ఫిబ్రవరి 16 వ తేదీన మృతి చెందారు. దైవ మార్గములో ఖైదీగా వున్న అక్బర్ అలీ గారు 2021 ఫిబ్రవరి 16వ తేదీన షేఖుపూర కారాగారములో గుండె నొప్పితో మృతి చెందారు. మరో జనాజ ఖాలిద్ మహ్‌మూదుల్ హసన్ భట్టి గారిది. మరో ప్రస్తావన ముబారక్ అహ్మద్ తాహిర్ ముషీరె ఖానూన్ సదర్ అన్జుమన్ అహ్మదియ్య గారిది. ఫిబ్రవరి 17వ తేదీన తాహిర్ హార్ట్ ఇన్సిటిట్యూట్‌లో 81 సం॥ల వయసులో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 26 ఫిబ్రవరి 2021, (26 తబ్లీఘ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

హ్రజత్ ఉస్మాన్ రజి కాలములో జరిగిన యుద్ధాలు మరియు విజయాలను గూర్చి ప్రస్తావించబడుచుండెను. నేడు కూడ ఆ అంశాల ప్రస్తావనే కొనసాగుతుంది. అలీ బిన్‌ముహమ్మద్ మదాయిని ఇలా ఉల్లేఖించారు. హ్రజత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలం హిజ్రి 30వ సంవత్సరమున హ్రజత్ సయీద్ బిన్ ఆస్ రజియల్లాహు తాలా అన్‌హు నాయకత్వంలో తబ్రస్తాన్‌లో ఒక యుద్ధం జరిగింది. అక్కడి కోటలను జయించారు. (తారీఖే తబ్రీ, సంపుటి 5, పుట 102-103, హిజ్రి 30, దారుల్ ఫికర్ 1998)

అదే విధముగా హిజ్రి 31వ సంవత్సరములో సవారియాను జయించడం జరిగింది. ఈ యుద్ధం ఏ ప్రాంతంలో జరిగింది అనే విషయాన్ని ఏ చరిత్రకారుడు కూడ ఖచ్చితముగా పేర్కొనలేదు. కాని అల్లామా ఇబ్నే ఖుల్దావాన్ మాత్రం ఈ యుద్ధం సికింద్రియాలో జరిగిందని పేర్కొన్నారు. (తారీఖే ఇబ్నే ఖుల్దాన్, సంపుటి 2, పుట 575.... దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2000) (అన్నూజూము అజ్జాహిరతు ఫి ములూకి మిసర్ వల్ ఖాహిరతు, సంపుటి 1, పుట 80,... దారుల్ కుతుబుల్ మిసిరియ్యతు 1929).

మరొక కథనము మేరకు హిజ్రి 31 వ సంవత్సరములో ముసల్మానులు రోమన్ సైన్యంతో ఒక యుద్ధం చేశారు, దానినే సవారియా యుద్ధం అని అంటారని పేర్కొన్నారు. అబూ మఅషర్ కథనము ప్రకారం ఈ యుద్ధం హిజ్రి 34వ సంవత్సరం జరిగింది. అదే విధముగా అసావిదా సముద్ర యుద్ధం కూడ హిజ్రి 31 వ సంవత్సరంలోనే జరిగింది. వఖ్ది ప్రకారం సవారియా మరియు అసావిదా యుద్ధాలు రెండు హిజ్రి 31వ సంవత్సరములోనే జరిగాయి. (తారీఖే తిబ్రీ, సంపుటి 5, పుట 115, ఘజ్వా సవారి, హిజ్రి 31వ సం॥ దారుల్ ఫికర్ 1998).

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అబీ సఅద్ బిన్ అబీ సరాహ్ రజి ఫ్రెంచ్ కూటములను అనగా ఫ్రెంచీ మరియు బరిబరియోలను ఆఫ్రికా మరియు ఇండ్లీస్ ప్రాంతాలలో ఓడించినప్పుడు రోమన్‌లు చాలా ఉద్రేగంనకు గురై అందరు కలసి కట్టుగా ఖస్తంతీన్ బిన్ హర్‌కిల్ వద్ద ఏకమై వారి ఆద్వర్యంలో ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాడుటకు ఆరంభ ఇస్లాం నుండి మొదలు నేటి వరకు కనిపించని విధముగా అధునాతనమైన ఆయుధాలను, సామాగ్రిని తీసుకొని ఆ సైన్యం 500ల ఓడలలో ముసల్మానులను ఎదురించుటకు బయలు దేరింది. అమీరే ముఆవియా అబ్దుల్లాహ్ బిన్ సఅద్ బిన్ అబీసరాహ్‌ను ముస్లిం సముద్రపు సైన్యానికి సైన్యాధ్యక్షుడిగా నియమించారు. ఇరు పక్షాలసైన్యం ఎదురు పడగానే తీవ్ర భయంకరమైన యుద్ధం జరిగింది. చివరికి అల్లాహ్ తాలా సహాయ సహకారముల వలన ముసల్మానులకు విజయం చేకూరింది. ఖస్తంతీన్ మరియు అతని మిత్ర పక్ష సైన్యం వారిని చూసి పరులుగులు తీసింది. (తారీఖే తిబ్రీ, సంపుటి 5, పుట 116, దారుల్ ఫికర్ 1998) (అల్ బిదాయత్ వన్నిహాయతు లి ఇబ్నే కసీర్ సంపుటి 7, పుట 152-153, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2001).

అర్మానియా యుద్ధం హిజ్రి 31వ సంవత్సరములో జరిగింది. వఖ్ది కథనం ప్రకారం హిజ్రి 31 సంవత్సరంలో హబీబ్ బిన్ మస్లమ ఫెహ్‌రీ హస్తాలపై అర్మానియా విజయం లభించినది. (తిబ్రి, సంపుటి 5, పుట 118, దారుల్ ఫికర్ 1998)

అదే విధముగా హిజ్రి 31వ సంవత్సరములోనే ఖురసాన్‌ను జయించడం జరిగింది. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ ఖురాసాన్ వైపు బయలు దేరారు. అలా వారు అబ్రహోషహర్, తూస్, అబీ వర్ద్ మరియు నేసాలను జయించారు. అలా వారు సరాఖస్ వరకు చేరుకున్నారు. మర్వ్వా ప్రాంతీయులు కూడ ఆ సంవత్సరమే సంధి చేసుకున్నారు. (తిబ్రి, సంపుటి 5, పుట 123, .. దారుల్ ఫికర్ 1998).

తర్కమనిస్తాన్‌లోని ఒక ప్రాంతం పేరు మర్వ్వా. మిగిలిన ప్రాంతాలు ఇరాన్‌కు చెందినవి. రోమ్ నగరం వైపు హిజ్రి 32వ సంవత్సరము అడుగులు వేశారు. హిజ్రి 32వ సంవత్సరములో అమీరే ముఆవియా రోమ్ నగరాలపై యుద్ధం ప్రారంభించారు. అలా వారు ఖస్తంతనీయా ద్వారము వరకు చేరుకున్నారు. (అల్ బిదాయ్ వన్నిహాయత్ లి ఇబ్నే కసీర్, సంపుటి 7, పుట 155, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2001).

మర్వరోజ్, తాలఖాన్, ఫారియాబ్, జోజా జాన్ మరియు తఖారిస్తాన్ విజయాలు కూడ హిజ్రి 32వ సంవత్సరంలో లభించాయి. హిజ్రి 32వ సంవత్సరములో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ గారు మర్వారోజ్ , తాలఖాన్ ఇవి నేటి అఫ్గానిస్తాన్‌లో ఉన్నాయి. బలక్ మరియు మర్వారోజ్ మధ్యలో ఫర్యాబ్ ప్రాంతం గలదు. ఇది కూడ అఫ్ఘానిస్తాన్‌కు చెందినదే. జోజాన్ కూడ అఫ్గానిస్తాన్‌కు చెందిన ప్రాంతమే, తఖారిస్తాన్ కూడ అఫ్గానిస్తాన్‌కు చెందిన ప్రాంతమే. ఈ ప్రాంతాలన్నింటిని వారు జయించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 630, ఫతహ్ ..........దారుల్ కుతుబుల్ ఇల్మియత్, బెహ్రూత్ 1987)(సీరతుస్సహాబ, సంపుటి 1, పుట 168, దారుల్ ఇషాఅత్ కరాచి 2004).

అబుల్ అష్హబ్ సఅది తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు: అహనబ్ బిన్ ఖైస్ మరూరోజ్, తల్కాన్, ఫర్యాబ్, జోజజాన్ ప్రాంతపు సైనికులతో రాత్రి వేళ వరకు యుద్ధం చేశారు. చివరికి అల్లాహ్ తాలా శత్రువులకు పరాజయాన్ని కల్పించాడు. (తారీఖే తిబ్రీ, సంపుటి 5, పుట 130, ......దారుల్ ఫికర్1998)

అహనబ్ బిన్ ఖైస్, అఖ్రాహ్ బిన్ హాబస్‌కు ఒక అశ్వదళ సైన్యంను ఇచ్చి జుజజాన్ వైపు పంపించారు. అహనబ్ ఓడించగా మిగిలిన సైన్యం వైపు అఖ్రాహ్‌ను పంపించడం జరిగింది. అఖ్రాహ్ బిన్ హాబస్ వారితో తీవ్రముగా యుద్ధం చేశారు. ఫలితముగా ఒంటెల సైనికులలో కొందరు అమరులైనారు. కాని చివరికి అల్లాహ్ తాలా వారికి విజయాన్ని చేకూర్చినాడు. (తిబ్రీ, సంపుటి 5, పుట 130-131, ........ దారుల్ ఫికర్ 1998).

హ్జి 32వ సంవత్సరములో బలఖ్‌ను జయించారు. అహనబ్ బిన్ ఖైస్ మరోరోజ్ నుండి బలఖ్ వైపు ప్రయాణం సాగించారు. అక్కడికి చేరుకొని బలఖ్ వారిని ముట్టడించారు. పురాతన బలఖ్ ప్రాంతం ఖరస్తాన్‌కు చెందిన ఒక ప్రముఖ నగరం. నేటి అఫ్ఘానిస్తాన్ యొక్క అతి పురాతాన నగరం. ఈ పురాతన నగరం సమాధుల దిబ్బగా మిగిలిపోయింది. ఈ నగరం బలఖ్ నదికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. అక్కడి ప్రజలు 4 లక్షల రూపాయలను చెల్లించి సంధి చేసుకొనుటకు సుముఖతను తెల్పినారు. ఫలితముగా వారి సంధిని అహనబ్ బిన్ ఖైస్ ఆమోదించారు. (తిబ్రి, సంపుటి 5, పుట 131, జికర్ సులహ్ అహ్నఫ్ మఅ అహ్లే బలఖ్, దారుల్ ఫికర్ 1998) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 1, పుట 568, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్).

మరల హ్జి 32వ సంవత్సరములోనే హరాత్ యుద్ధం జరిగింది. హజ్రత్ ఉస్మాన్ రజి ఖులైద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ హన్ఫీ ని హరాత్ మరియు బాజ్ఘీస్ వైపు పంపించగా, వారు ఆ రెండు ప్రాంతాలను జయించారు. కాని తరువాత కాలంలో వారు ఎదురు తిరగారు. ఖారిన్ చక్రవర్తితో కలసిపోయాడు. (తిబ్రీ, సంపుటి 5, పుట 131, జికర్ సులహ్ అల్ అహ్నబ్ మఅ అహ్లే బలఖ్, దారుల్ ఫికర్ 1998).

హ్జి 32వ సంవత్సరములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ ఖరాసాన్‌కు ఖైస్ బిన్ హాషిమ్‌ను తమ ఉత్తరాధికారిగా నియమించారు. ఆపై స్వయముగా వారు అక్కడి నుండి వెళ్ళిపోయారు. (తిబ్రి, సంపుటి 5, పుట 132, జికర్ సులహ్ అల్ అహనఫ్ మఅ అహలే బలఖ్, దారుల్ ఫికర్ 1998).

ఖారిన్‌లో ఒక పెద్ద సైన్యాన్ని ముసల్మానులతో పోరాడుటకు సిద్ధముగా ఉంచారు. ఖైస్ బిన్ హాషిమ్ గారు అబ్దుల్లాహ్ బిన్ ఖాజిమ్‌కు పరిపాలన బాధ్యతలను అప్పగించి అబ్దుల్లాహ్ బిన్ అమర్‌కు సహాయ సహకారములను అందించుటకు బయలు దేరారు.(తిబ్రి, సంపుటి 5, పుట 132-133, జికర్ ....అహ్లే బలఖ్, దారుల్ ఫికర్ 1998).

ఎదుర్కొవలసిన సైన్యం చాలా అధికముగా ఉన్నందున అబ్దుల్లాహ్ బిన్ ఖాజిమ్ 4వేల సైన్యాన్ని తీసుకొని ఖారిన్‌లో ఉన్నటు వంటి సైన్యంతో యుద్ధం చేయుటకు బయలు దేరారు. అబ్దుల్లాహ్ బిన్ ఖాజిమ్ ప్రతి 6వందల సైనికులతో కూడిన పటాలమును ఏర్పాటు చేసి వారిని ముందుగా పంపించేవారు. వారి తరువాత మరో 6 వందల సైనికులతో కూడిన పటాలమును పంపేవారు. అలా ప్రతి పటాలము అర్ధరాత్రి వేళ ఖారిన్ ప్రాంతానికి చేరుకుని, వారిపై దాడి చేసేది. అలా అకస్మిక దాడుల వలన శత్రుసైన్యాలు భయబ్రాంతులకు గురయ్యేవి. అలా పూర్తిగా ముసల్మానుల సైన్యం అక్కడికి చేరుకొనేలోగా శత్రుసైన్యం పూర్తిగా ఓటమిపాలైనది. చివరికి ఖారిన్ హత్యచేయబడ్డాడు. ఆ తరువాత ముసల్మానులు శత్రుసైన్యాన్ని వెంబడించి అనేక మందిని హతమార్చారు, మరి కొందరిని ఖైదీలుగా బంధించారు. (తిబ్రి, సంపుటి 5, పుట 132, దారుల్ ఫికర్ 1998).

హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాపత్ కాలంలోనే ఉపఖండమైన భారత, పాకిస్తాన్ దేశాలలో కూడ ఇస్లాం చేరుకున్నది. ఇమాం యూసుఫ్ గారు కితాబుల్ ఖరాజ్‌లో ఇమాం జహరి గారిని ఆధారము చేసుకొని ఈ విధముగా వ్రాసారు: ఈజిప్ట్ మరియు సిరియా దేశాలు హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలోనే జయించబడ్డాయి. అదే విధముగా ఆఫ్రికా మరియు ఖరాసాన్, సింద్‌కు చెందిన కొన్ని ప్రాంతాలు కూడ హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలోనే జయించబడ్డాయి. (కితాబుల్ ఖరాజ్, ఇమాం అబూ యూసూఫ్, పుట 218, .. అల్ మక్తబత తౌఖియతు 2013)

ఉపఖండములో ఇస్లాం వ్యాప్తిని గూర్చి ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ ఉస్మాన్ రజి తమ ఖిలాఫత్ కాలంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముఅమ్మార్‌కు ఒక సైన్యాన్ని అప్పగిస్తూ మక్రాన్ మరియు సింద్ ప్రాంతాల వైపు పంపించారు. మక్రాన్‌ను జయించు విషయంలో వారు చాలా ధైర్యసహాసాలను ప్రదర్శించారు. ఆ తరువాత ఈ నూతన జయించిన ప్రాంతాలకు వారినే నాయకులుగా నియమించడం జరిగింది. (బర్రే సఘీర్‌లో ఇస్లాం కే అవ్వలీన్ నఖూష్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ భట్టి, పుట 63, నంబర్ 2009).

హజ్రత్ ముజాషిహ్ బిన్ మస్‌వూద్ సులమ్మిని గూర్చి ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ ముజాషిహ్ నేటి అఫ్ఘానిస్తాన్‌కు చెందిన రాజధాని కాబుల్‌లో ఒక ముస్లిం సైన్యపు పటాలముతో ఇస్లాం వ్యతిరేకులతో జిహాద్ చేశారు. చరిత్ర కారుల దృష్టిలో ఆ కాలంలో కాబుల్ హైందవ దేశంలో భాగంగా పరిగణించబడేది. హజ్రత్ ముజాషిహ్ హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో నేటి పాకిస్తాన్‌కు చెందిన బులిచిస్తాన్ రాష్ట్రంలో ఇస్లాం వ్యతిరేక శత్రువులతో పోరాడారు. ఆపై ఆ ప్రాంతం ప్రక్కనే ఉన్నటు వంటి సజిస్తాన్‌పై ఇస్లాం పతాకమును ఎగరవేశారు. ఆ తరువాత ముసల్మానులు ఈ ఉపఖండపు ఆయా ప్రాంతాలలో జీవించసాగారు. వాటినే తమ దేశాలుగా ఏర్పర్చుకున్నారు. (బర్రే సఘీర్ మే ఇస్లాం కే అవ్వలీన్ నఖూష్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ బట్టి, పుట 65, నవంబర్ 2009).

హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో ఉద్భవించునట్టి అలజడులను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగానే భవిష్యవాణి చేశారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెల్పినారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఓ ఉస్మాన్! అల్లాహ్ తాలా నీకు ఒక చొక్కాను తొడిగించును. కాని ప్రజలు నీ నుండి ఆ చోక్కాను విప్పించుటకు ప్రయత్నించెదరు. వీరు ప్రయత్నిస్తున్నారు కదా అని నీవు ఆ చోక్కాను విప్పకూడదు. ఇది తిర్మిజికి చెందిన కథనము. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మనఅన్న బియ్యు (స) ఉస్మాన్ ... హదీస్ సంఖ్య 3705).

సునన్ ఇబ్నే మాజాలో ఈ కథనము ఈ విధముగా గలదు: హజ్రత్ ఆయిషా రజి ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: ఓ ఉస్మాన్! అల్లాహ్ తాలా ఒకవేళ ఏదో ఒక రోజున నీకు ఈ బాధ్యతలను అప్పగించినప్పుడు, అల్లాహ్ తాలా తొడిగించిన ఆ చొక్కాను దాంబికులు విప్పించుటకు ప్రయత్నిస్తారు, కాని నీవు మాత్రం ఆచొక్కాను విప్పకూడదు. అలా హుజూర్ (స) వారితో మూడు సార్లు అన్నారు. కథకుడు నుఅమాన్ మరల ఇలా తెల్పినారు: మీరు ఈ విషయాన్ని ఎందుకు ప్రజలకు తెలియజేయలేదని నేను హజ్రత్ ఆయిషా (రజి)తో విన్నవించుకోగా, అందుకు వారు (రజి) నేను ఆ విషయాన్ని మర్చిపోయానని అన్నారు. (సునన్ ఇబ్నే మాజా, ఇఫ్తతాహల్ కితాబ్...... హదీస్ సంఖ్య 112).

హజ్రత్ కఅబ్ బిన్ ఉజ్రా ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అలజడిని గూర్చి తెల్పినారు. అది కూడ సమీపంలోనే ఉన్నదని తెలిపారు. హుజూర్ (స) తెల్పుచున్న సమయంలో ఒక వ్యక్తి అక్కడి నుండి వెళ్ళుచున్నాడు. ఆ వ్యక్తి తల కనబడకుండా చుట్టుకున్నాడు, శరీరంపై ఒక దుప్పటిని కప్పుకున్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యక్తిని చూపిస్తూ అలజడులు ఉద్భవించిన ఆకాలంలో ఇతడు సన్మార్గములో నడుచునని అన్నారు. కథకుడు ఇలా అన్నాడు: నేను వెంటనే దూకుతూ ఆ వ్యక్తిని పట్టుకొనిచూడగా వారు ఉస్మాన్ రజి. వారిని నేను రెండు చేతులతో పట్టుకున్నాను. ఆ తరువాత నేను రసూలుల్లాహ్ సల్లాహు అలైహి వసల్లంను చూస్తూ ఆ వ్యక్తి ఇతడేనా? అని అడిగి తెలుసుకోగా, హుజూర్ (స) అవును, ఇతడే ఆ వ్యక్తి అని అన్నారు.

(సునన్ ఇబ్నే మాజా, ఇఫ్తతహ్ అల్ కితాబ్... హదీస్ సంఖ్య 111)

హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనారోగ్య సమయంలో ఈ విధముగా అన్నారు. నా చుట్టు ప్రక్కల కొందరు అనుచరులు ఉన్నచో బాగుటుంది అని ఆలోచిస్తున్నాను. అందుకు అనుచరులు ఓ దైవ ప్రవక్త! మేము వెళ్ళి అబూబకర్ రజిను పిలుచుకరావలెనా? అని అనుమతి కోరగా అందుకు హుజూర్ (స) మౌనంగా ఉన్నారు. అప్పుడు మేము ఓ దైవ ప్రవక్త! మీరు అనుమతి ఇచ్చినచో మేము ఉమర్‌ను పిలుచుకరావలెనా? అని అడుగగా, అందుకు కూడ హుజూర్ (స) మౌనంగానే ఉన్నారు. ఆ తరువాత మేము హజ్రత్ ఉస్మాన్ రజిను పిలుచుకొని వచ్చుటకు అనుమతి ఇవ్వండి అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ (స) అవును అని అనుమతినిచ్చారు. ఉస్మాన్ రజివచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఒంటరిగా మాట్లాడారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో సంభాషించుచుండగా ఉస్మాన్ రజి ముఖం రంగులు మారింది. ఖైస్ ఇలా అన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి స్వతంత్ర బానిస అబూ సహెలా నాతో ఇలా అన్నారు: హజ్రత్ ఉస్మాన్ రజి యౌముద్దార్ రోజున ఇలా తెల్పినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఒక విషయాన్ని తెలిపారు. నేను దానిని ఆచరించదలుచుకున్నాను. కథకుడు ఇలా తెల్పినాడు. హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా అన్నారు: అనా సాబిర్ అలైహి. అనగా నేను ఆ విషయంపై పటిష్టముగా నిలబడుతాను.

యౌముద్దార్ అనగా దాంబికులు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని ముట్టడి చేసి, వారిని అమరుడిని చేసిన రోజు. (సునన్ ఇబ్నే మాజా, ఇఫ్తతాహల్ కితాబ్...... హదీస్ సంఖ్య 113).

హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో చెలరేగిన అల్లరులు మరియు వాటికి గల కారణాలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఎంతో వివరముగా ఇలా తెల్పినారు.

హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ అలీ రజిలు ఇరువురు మహాత్ములు, ఇస్లాం ప్రారంభదశ సమర్పితులు. వారి మిత్రులు కూడ ఇస్లాం కోసం శ్రేష్టమైన ఫలములు. వారి న్యాసం, వారి ధార్మికతపై ఆరోపణలు చేయడం అనేవి వాస్తవానికి ఇస్లాంలో లోపాలు ఉన్నాయనే సంకేతాలు చూచిస్తుంటాయి. స్వచ్ఛమైన మనస్సుతో ఏ ముసల్మానుడు ఈ విషయంలో ఆలోచించినను వారి వ్యక్తిత్వాలు అన్ని రకాల లోటుపాట్ల నుండి పూర్తిగా దూరముగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది నిరాధారమైన విషయమ కాదు. కన్నులను తెరిచి చూడునటు వంటి వ్యక్తుల కోసం చరిత్ర పుటలు సాక్ష్యనిస్తుంటాయి. నేను చేసిన అన్వేషణల ఆధారముగా తెలియునదేమనగా, ఆ మహాత్ములను గూర్చి చేయు ఆరోపణలన్నియు ఇస్లాం యొక్క శత్రువుల కల్పితాలుమాత్రమే. అనుచరుల తరువాత కొందరు ముసల్మాసులు కూడ వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఆ మహాత్ములలో ఒకరు లేదా ఇద్దరిపై ఆరోపణలు చేస్తుండేవారు. అయినా కూడ సాక్ష్యము ఎల్లప్పుడు గొప్పగా అత్యున్నత స్థానంలోనే ఉంటుంది. సత్యం ఎన్నడు కాల పరిణామాలలో కనుమరుగు కాలేదు. (ఇస్లాం మ్మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 249).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ రజి తాలా ఇలా తెల్పుచున్నారు: హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో ఉద్భవించిన అల్లరులకు గల కారణాలను గూర్చి తెల్పుచూ వారు ఇలా అన్నారు: అల్లరులు ఎక్కడి నుండి ప్రారంభమైనాయి?. అనునదే ముఖ్యమైన ప్రశ్న. అందుకు కారణం కొందరు హజ్రత్ ఉస్మాన్ రజిను చూపించగా, మరి కొందరు మాత్రం హజ్రత్ అలీ రజిను చూపిస్తుంటారు. హజ్రత్ ఉస్మాన్ రజి కొన్ని దురాచారాలకు శ్రీకారం చుట్టారు, వాటి వలన ముసల్మానులు ఉద్రేకానికి గురైనారని కొందరు ఆరోపణలు చేస్తుంటారు. మరి కొందరు మాత్రం హజ్రత్ అలీ రజి ఖిలాఫత్ కొరకు రహస్య కార్యచరణను కొనసాగించారని, స్వయముగా ఖలీఫా కావడం కొరకు హజ్రత్ ఉస్మాన్ రజికు వ్యతిరేకముగా వ్యతిరేకతను సృష్టించారని ఆరోపణలు చేస్తుంటారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచు న్నారు. ఆ రెండు వాధనలు అర్థరహితమే. హజ్రత్ ఉస్మాన్ రజి ఎలాంటి దురాచారాలకు శ్రీకారం చుట్టలేదు. హజ్రత్ అలీ రజి ఖలీఫా కావడం కొరకు ఎలాంటి రహస్య మంతనాలు జరుపలేదు. వారి హత్యోదంతములో ఏ విధముగాను పాల్గొనలేదు. ఈ అలజడులకు మరొక కారణం గలదు. హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ అలీ రజిల పవిత్ర జీవితాలు ఇలాంటి ఆరోపణలకు పూర్తిగా దూరంగా ఉన్నవి. వారు ఎంతో పవిత్రులు. హజ్రత్ ఉస్మాన్ రజిను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: వారు ఇస్లాం కొరకు ఏ స్థాయివెరకు సేవలందించారనగా

ఇకవారు ఏమి చేసినను వారిని దేవుడు ప్రశ్నించడు. ఇది తిర్మిజీకి చెందిన కథనము. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెల్పినారు: దీని అర్థం ఏమిటనగా ఒకవేళ వారు ఇస్లాంను వీడినను వారు ప్రశ్నించబడరని అర్థం కాదు. దాని అర్థమేమనగా వారిలో ఎన్ని విశిష్టతలు ఉన్నాయనగా, వారు సత్కార్యములలో ఏ స్థాయికి చేరుకున్నారనగా, వారు పొరపాటున కూడ దైవాదేశాలకు భిన్నముగా ఎన్నడు ఎలాంటి పనులు చేయరని అర్థం. కావున హజ్రత్ ఉస్మాన్ రజి ఎన్నడు కూడ ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా నడుచుకోలేదు. అదే విధముగా హజ్రత్ అలీరజికు కూడ ఖిలాఫత్ కొరకు రహస్యముగా వ్యవహారాలు చేయవలసిన అవసరం లేకుండెను. (ఇస్లాం మ్మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 253-254).

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పినారు: హజ్రత్ ఉస్మాన్ రజి ప్రారంభపు ఆరు సంవత్సరాల వరకు మనకు ఎలాంటి అల్లరులు అలజడులు కనిపించవు. పైగా ప్రజలందరు సు:ఖసంతోషాలతో ఉండేవారని మనకు తెలుస్తుంది. చరిత్ర ఆధారాలను చూసినచో ఆ కాలంలో హజ్రత్ ఉమర్ రజ కంటే ఎక్కువ ప్రజాధారణ పొందిన వారిలో గలరు. అనగా ప్రజలలో హజ్రత్ ఉస్మాన్ రజికు హజ్రత్ ఉమర్ రజి కంటే ఎక్కువ అభిమానులు గలరు. కేవలం అభిమానం గాకుండా ప్రజల హృదయాలలో వారి పట్ల గౌరవం కూడ ఉండేది. అందుకే ఆ కాలపు కవులు ఈ విషయాన్ని వారి కవిత్వాలలో పేర్కొనేవారు. అనగా ఓ దుష్టులారా! ఉస్మాన్ ఖిలాఫత్ కాలంలో మీరు అన్యాయముగా ప్రజల సంపదను దోచుకొని తినకండి. ఎందుకనగా ఇబ్నే అఫ్ఫాన్ నుగూర్చి మీకు తెలిసే ఉంటుంది. వారు దోపిడి దారులను ఖుర్ఆన్ ఆదేశానుసారంగా శిక్షిస్తారు. పైగా వారు ఎల్లప్పుడు ఖుర్ఆన్ ఆదేశాలను కాపాడుతుంటారు. ప్రజల వ్యవహార శైలికనుగుణముగా ఆదేశాలు జారి చేసేవారు. కాని 6 సంవత్సరాల తరువాత 7 సంవత్సరం ప్రారంభం కావడంతోనే మనకు ఒక్కసారిగా వ్యతిరేక గాలులు వీస్తున్నట్లుగా కనిపిస్తుంటాయి. ఆ గాలులు హజ్రత్ ఉస్మాన్ రజికు వ్యతిరేకముగా కాదు. ఆ వ్యతిరేకత కేవలం కొందరు అనుచరులు లేదా కొంత మంది గవర్నలకు సంబంధించినది. ఈ క్రమంలోనే తబ్రీలో ఈ విధముగా వ్రాసి యున్నది. ప్రజల హక్కులను హజ్రత్ ఉస్మాన్ రజి కాపాడేవారు. కాని ప్రజలలో ప్రారంభపు కాలంలో ఇస్లాంను స్వీకరించని వారు మరియు ప్రాధాన్యత లేనివారు, పూర్వీకులు మరియు ప్రముఖ ముసల్మానుల స్థాయి గౌరవానికి సమానులు కాని వారు, సమావేశాలలో ప్రాధాన్యత లభించనివారు, రాజ్యాధికారంలో సమాన హక్కులు లేనివారు, సంపదలో సమాన హక్కు లభించని వారు కొంత కాలం తరువాత బాగా ఆలోచించుకొని తమకు అన్యాయం జరుగుతుందని భావించుకునేవారు. కాని మరోవైపు ఒకవేళ వీరు వారి భావాజాలాన్ని వ్యక్తపర్చినచో ముసల్మానులు వారిని వ్యతిరేకిస్తారని భయపడేవారు. అందుకే వారు గోప్యముగా కొందరు అనుచరులపై ఆరోపణలు చేస్తూ వారిలో ఒక ఉద్రేకాన్ని పెంచేవారు. ఎప్పుడైన ఎవరైన అజ్ఞాన ముసల్మానుడు కనిపించినచో లేదా ఎవరైన గ్రామీణుడు కనిపించినచో లేదా స్వతంత్ర బానిస ఎదురైనచో వారి ముందు ఆయా అనుచరులపై ఆరోపణలు చేసేవారు. అలా వారు నెమ్మది నెమ్మదిగా ఎక్కువ సంఖ్యకు చేరుకున్నారు. చివరికి వారి సంఖ్య కూడ చాలా అధికమైనది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు మరల ఇలా తెలిపారు: ఎప్పుడైన ఏదైన అలజడి ఉత్పన్నం కావలసి యున్నచో అందుకు కారణాలు కూడ చాలా అసాధారణ రీతిలో ఏకమవు తుంటాయి. ఒకవైపు అనుచరులకు వ్యతిరేకముగా కొంత మంది ఈర్ష్యాపరుల రక్తం ఉడకడం ప్రారంభమైనది. మరోవైపు ఇతర మతాల నుండి వచ్చి ఇస్లాంను స్వీకరించినటు వంటి నూతన ముసల్మానులలో ఉన్నటు వంటి విశ్వాస ప్రామాణికం కూడ తగ్గుముఖం పట్టసాగింది. వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యం లభించలేదు, పైగా అనుచరులతో ప్రయోజనం పొందు అవకాశం లభించలేదు. ఇస్లామీయ ఉత్తేజం తగ్గుముఖం పట్టడంతోనే వారిలో ఉన్నటు వంటి ఇస్లామీయ ఆలోచనలు కూడ తగ్గుముఖం పట్టసాగాయి. ఫలితముగా వారు ఇస్లాం స్వీకరించుటకు ముందు ఏయే దురాలవాట్లకు బానిసలుగా ఉన్నరో వాటినే మరల వారు అలవర్చుకోవడం ప్రారంభించారు. వారు చేసిన తప్పులకు శిక్షలు విధించినచో వాటి ద్వార తమను తాము సంస్కరించుకోవడానికి బదులు శిక్షించిన వారిపట్ల ఈర్ష్య, రాగద్వేషాలు పెంచుకునేవారు. మొత్తానికి ఐక్యమత్యానికి నిదర్శనముగా ఉన్నటు వంటి ఇస్లాం ధర్మములో భీటలు పారడం ప్రారంభమైనది. అలాంటి వారికి కేంద్రముగా కూఫా ఉన్నప్పటికి, దురదృష్టం కొద్ది మదీనా మునవ్వరాలో ఒక ఘటన చేటుచేసుకుంది. దీని ద్వారా తెలియునదేమనగా ఆ రోజులలో కూడ అనేకులకు ఇస్లాంను గూర్చి సరైన అవగాహన ప్రజలకు లేదని అర్థమవుతుంది. నేడు కూడ కొంత మంది అంధాకారములో ఉంటున్నారు.

హుమ్రాన్ ఇబ్నే అబ్బాన్ అనబడే ఒక వ్యక్తి ఒక మహిళను ఆమే నిర్ధేశిత కాల వ్యవధి పూర్తి కాకముందే ఆమేను వివాహం చేసుకున్నాడు. ఈ విషయం హజ్రత్ ఉస్మాన్ తెలియగానే వారు చాలా కోపగ్రస్తులై ఆ మహిళను ఆ వ్యక్తి నుండి వేరు చేశారు, ఆపై ఆ వ్యక్తిని బస్రాకు పంపించారు. ఈ ఘటనను చూసినచో ప్రజలు కేవలం ఇస్లాంను స్వీకరించి, ఏ అంశాన్ని కూడ క్షుణ్ణముగా తెలుసుకోకుండానే తమను తాము ముస్లిం పండితులుగా భావించుకునేవారని, విభిన్న ఆలోచనల కారణంగా ధర్మశాస్త్రమునకు అనుగుణముగా అనుసరించడం కూడ ఒక వ్యర్థ ప్రాయమని భావించేవారు మనకు అర్థమవుతుంది.
(ఇస్లాం మ్మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 262-263).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచున్నారు. ఇలాంటి వన్నియు రాహస్య మంతనాలకు కారణమయ్యాయి. వీటికి మూల కారణం యూదులు. ప్రాపంచిక ఆలోచనలో మునిగిన మరియు ఇస్లాం ధర్మం నుండి దూరముగా ఉన్నటివంటి వారు ఆయా కార్యకలాపాలలో పాల్గొనేవారు. అంతేగాని ఆయా ప్రాంతాలకు చెందిన గవర్నరుల తప్పిదాలుగాని, లేదా వారేగాని ఈ అలజడులకు ఏ మాత్రం కారణం కాదు. కొందరు యూదులే ఈ కుట్రలకు మూల కారకులు. వారితో మరి కొందరు ముసల్మానులు కూడ చేతులు కలిపారు. మొత్తానికి హజ్రత్ ఉస్మాన్ రజి నియమించిన గవర్నరుల తప్పిదము ఏమియును లేకుండెను. వారు కూడ ఈ అలజడులకు ఏ మాత్రం కారకులు కాదు. హజ్రత్ ఉస్మాన్ రజి వారిని అధికారులుగా నియమించడమే వారి తప్పిదము. వృద్ధాప్యంనకు చేరుకున్న తరువాత కూడ, బలం తగ్గిన తరువాత కూడ ఇస్లాం ఐక్యతకు మూలమైన త్రాడును వారు తమ చేతులతో గట్టిగా పట్టుకోవడం, ముస్లిం సమాజ బరువు బాధ్యతలను తమ వీపుపై మోయడం, ఇస్లామీయ ధర్మశాస్త్ర స్థాఫన కొరకు పాటుపడడం, దుర్మార్గులు, దుష్టులు బలహీనులపై, అమాయకులపై దౌర్జన్యం చేయకుండా అడ్డుకునే వారు. ఇవియే హజ్రత్ ఉస్మాన్ రజి గారి తప్పిదములు. కావున ఈ కార్యదీక్షతకు సాక్షిగా ఒక ఘటన కూడ చోటు చేసుకున్నది. ఇలాంటి అల్లరులు సృష్టించాలనే ఉద్దేశముతోనే ఒకసారి ఈ దుష్టుల సమావేశం కూఫాలో నిర్వహించబడింది. ముసల్మానులలో అలజడులు ఎలా సృష్టించాలి? అనే అంశంపై చర్చలు జరిగాయి. అందులో అందరు ముక్త కంఠంతో ఈ విషయాన్ని ఏకీభవించారు. లా వల్లాహి లా యర్ఫహు రఅసున్ మా దామ ఉస్మాను అలన్నాసి. అనగా ఉస్మాన్ ఖిలాఫత్ కాలం ఉన్నంత కాలం ఎవరు కూడ వారికి వ్యతిరేకముగా తల ఎత్తలేరు. ఉస్మాన్ రజి గారి వ్యక్తిత్వం ఒక్కటే దుష్టులను వారి దుష్టత్వముల నుండి అడ్డుకోసాగింది. అందుకే వారు స్వతంత్రముగా తమ ఇష్టానుసారం వ్యవహరించడం కోసం వారిని మధ్యలో నుండి తప్పించడం చాలా ముఖ్యం. (ఇస్లాం మ్మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 282-283).

ఈ అలజడులను గూర్చి అధిక విషయాలను తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు: హజ్రత్ ఉస్మాన్ ఆయా దుష్టులను మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను పిలిపించారు. అందరు ఏకమైన తరువాత వారికి అన్ని రకాల విషయాలను తెలియజేశారు. ఇద్దరు గూడాచారులు కూడ వారికి వ్యతిరేకముగా సాక్ష్యాన్ని ఇచ్చారు. ఆ దుష్టులు ఎలాంటి దుష్టత్వములను వ్యాపింపజేయాలని ప్రయత్ని స్తున్నారో తెలుసుకొని హజ్రత్ ఉస్మాన్ రజికు వారు సమాచారంను అందించేవారు. అందుకు అనుచరులు ఇలాంటి వారికి మరణశిక్ష విధించాలని పత్వాను జారి చేశారు. వీరు దుర్మార్గులు, సంస్కరణ పేరుతో దుష్టత్వములను వ్యాపింపజేస్తున్నారు. ఒక ఇమాం ఉన్న సమయంలో ఎవరైన తమకు విధేయులు కండి అని లేదా ఇతరులకు విధేయులు కండిఅని ఆహ్వానించువారిపై దేవుని శాపం అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శపించారు. కావున అలాంటి వారిని, వారు ఎవరైనా సరే మీరు హత్య చేయండి అని తెలిపారు. ఇది ముస్లింకు చెందిన కథనము. ఆపై హజ్రత్ ఉమర్ రజి వాక్యములను కూడ గుర్తుచేశారు. అనగా నా ప్రమేయం లేకుండా ఏ వ్యక్తికైన మరణ శిక్ష విధించుటకు నేను అనుమతి ఇవ్వను. అనగా ప్రభుత్వ ఆదేశాలు లేకుండా ఎలాంటి వారిని హత్య చేయడం సమంజసం కాదు. హజ్రత్ ఉస్మాన్ రజి అనుచరుల ఫత్వాను విన్న తరువాత కాదు మనం వారిని క్షమించి వేద్దాం, వారు ధార్మిక హద్దులను మీరనంత వరకు లేదా అవిశ్వాసాన్ని ప్రకటించనంత వరకు వారి కారణాలను స్వీకరిస్తూ, వారిలో మార్పు తెచ్చుటకు ప్రయత్నించెదము, ఎవరిని కూడ వ్యతిరేకించము అని అన్నారు. మరల ఉస్మాన్ రజి ఇలా అన్నారు. వారు కొన్ని కారణాలను తెలిపారు. వాటిని గూర్చి మీకు కూడ తెలుసు. బహుశా వారు ఈ విషయంలో నాతో చర్చించుటకు కూడ సిద్ధముగా ఉన్నారు. తద్వారా వారు తిరిగి వెళ్ళినప్పుడు మేము ఉస్మాన్ రజితో చర్చలు జరిపాము, కావున వారు ఆ చర్చలలో ఓడిపోయారు అని తెల్పుదురు. అంతేగాకా ఈ దుష్టులు ప్రజలను కూడ తప్పుదోవ పట్టించవచ్చును. వారు (అనగా హజ్రత్ ఉస్మాన్ రజిను గూర్చి చెప్పుకోవడం జరుగుతుంది) ఒక ప్రయాణంలో మక్కా నగరంలో పూర్తి నమాజ్‌ను సల్పినారు. వాస్తవానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణంలో కేవలం కసర్ నమాజ్ మాత్రమే సలుపేవారని ప్రచారం చేయవచ్చును. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఈ విధముగా సమాధానం ఇచ్చారు. నేను కేవలం మనాలోనే పూర్తి నమాజ్‌ను చదువించాను. అందుకు కూడ రెండు కారణాలు ఉన్నాయి. మొదటి కారణమేమనగా నాకు ఆయాప్రాంతంలో ఆస్తులున్నాయి, పైగా నా అత్తగారు కూడ ఆ ప్రాంతీయులే. రెండవ కారణమేమనగా నలువైపుల నుండి ప్రజలు హజ్ యాత్రకు వస్తున్న విషయం నాకు తెలిసింది. వారిలో అవగాహన లేని వారు ఖలీఫా కేవలం రెండు రకాతుల నమాజ్‌నే చదువించారు అందుకే మేము కూడ ఇకపై నుండి కేవలం రెండు రకాతుల నమాజ్‌నే సల్పుతాము అని ప్రచారం చేయవచ్చును. హజ్రత్ ఉస్మాన్ అనుచరులను ఉద్దేశించి ఈ విధముగా ప్రశ్నించారు. నేను చేసినది సరైనది కాదా? అని అడుగగా, అందుకు అనుచరులు సరైనదే అని సమాధానం ఇచ్చారు. మరల హజ్రత్ ఉస్మాన్ ఈ విధముగా తెల్పినారు: నేను రక్‌అనే నూతన దురాచార పద్ధతిని కొనసాగిస్తున్నాని నాపై ఆరోపణలు చేస్తున్నారు. నిజానికి ఈ ఆరోపణలు అవాస్తవం. రఖ్ నా కన్న ముందు ప్రారంభించడం జరిగింది. అది కూడ హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో. నేను దానిని ధాన ధర్మాలుచేయబడును ఒంటెలకు కూడ పర్తింపజేశాను. అనగా నేను ప్రభుత్వ కంచెలను విశృత పరిచాను. అది కాకుండా రఖ్ ద్వారా భూమికి చేయబడుచున్న ఖర్చు ఒక వ్యక్తికోసం కాదు. అది ప్రభుత్వ భూమి. దాని ద్వారా నాకు ఎలాంటి ప్రయోజనం చేకూరదు. నాకు కేవలం రెండు ఒంటెలు మాత్రమే ఉన్నాయి. నిజానికి చూసినచో నేను ఖలీఫాగా ఎన్నుకోబడిన సమయంలో అరబ్‌లోనే నేను అందరి కన్న ఎక్కువ సంపన్నుడను. నేడు కేవలం నా వద్ద హజ్ కోసం మాత్రమే కేవలం రెండు ఒంటెలు ఉన్నాయి. ఇది నిజంకాదా! అందుకు అనుచరులు కూడ అవును మీరు సత్యాన్నే పలికారు అని అన్నారు. మరల హజ్రత్ ఉస్మాన్ ఇలా అన్నారు: నేను నవయువకులనే పదవి దారులుగా నియమిస్తున్నాని కూడ నాపై వీరు ఆరోపణలు చేస్తున్నారు. నిజానికి నేను సద్గుణములు కల్గిన, సత్కార్య లక్షణములు గలవారినే పదవి దారులుగా నియమిస్తున్నాను. నా కంటే పూర్వంను చూసినచో వారు నేను నియమించిన పదవిదారుల కంటే ఇంకా తక్కువ వయస్సు ఉన్న యువకులను అధికారులగా నియమించేవారు. ఇప్పుడు నాపై ఆరోపణలు చేస్తున్నట్లుగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సైన్యాధ్యక్షుడిగా ఉసామా బిన్ జైద్‌ను నియమించినప్పుడు ఆరోపణలు చేశారు. ఇది వాస్తవం కాదా? అని అడుగగా అందుకు అనుచరులు అవును నిజమే అని సమధానం ఇచ్చారు. మరల హజ్రత్ ఉస్మాన్ ఇలా అన్నారు. వీరు ప్రజల ముందు లోపాలను ఎత్తి చూపుతారు కాని , వాస్తవాలను గూర్చి పూర్తిగా వివరించి చెప్పరు. మొత్తానికి హజ్రత్ ఉస్మాన్ వారి ఒక్కొక్క ఆరోపణను చర్చిస్తూ అందుకు సమాధానం ఇచ్చారు. ఫలితముగా అనుచరులు అట్టి దుష్టులను హతమార్చవలెనని పదే పదే ఫత్వాలు జారి చేసేవారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి వారి తీర్పును అమలు పర్చలేదు. వారిని క్షమించి వదిలి వేశారు. తబ్రీ ఇలా పేర్కొన్నాడు. అబల్ ముస్లిమూన ఇల్లా ఖతలహుం వ అబా ఇల్లా తర్కహుం. అనగా ఇతర ముసల్మానులు కూడ వారిని హత్య చేయాలనే తీర్పుకు కట్టుబడి యున్నారు. కాని హజ్రత్ ఉస్మాన్ వారిని శిక్షించుటకు ఏ మాత్రం సుముఖతను చూపలేదు.

దీని ద్వారా దుష్టులు ఏ విధముగా ప్రజలను మోసం, ధగా చేసేవారో కూడ మనకు అర్థమవుతుంది. నేటి కాలంలో ఉన్నట్లుగా ఆ కాలంలో ఎలాంటి ప్రెస్‌లు గాని, వేగంగా ప్రయాణించే సాధనాలు గాని లేకుండెను. అయినా కూడ ప్రజలను మోసం చేయుటకు వీరు ఎలాంటి సులువైన మార్గాలను ఎంచుకున్నారో చూడండి. నిజానికి చూసినచో అలజడులు సృష్టించుటకు వారి వద్ద ఎలాంటి ధర్మబద్ధమైన కారణం లేకుండెను. వారు నిజాయితిపై లేకుండెను. వారు నిజాయితి పరులు అంతకన్న కాదు. వారి వ్యావహార శైలి అంతయు అబద్ధం, మోసంపైనే ఆధారపడి యున్నాయి. కేవలం హ॥్రజత్ ఉస్మాన్ క్షమించడం వలన వారు ప్రాణాలతో ఉన్నారు. లేనిచో ముసల్మానులు వారిని ముక్కలు ముక్కలు చేసేవారు, వారు ఎన్నడు కూడ ఈ విషయాన్ని భరించేవారు కాదు. అనగా అనుచరులు ఏ మాత్రం భరించేవారు కాదు. పూర్వపు ముసల్మానులు తమ ప్రాణాలను అర్పించి శాంతి సామరస్యములను ఏర్పర్చుకున్నారు. కేవలం కొంత మంది దుష్టుల దుష్టత్వం వలన వారు అట్టి శాంతి సామరస్యములను వదులుకొంటారా?. అలాంటి వారిని త్వరగా శిక్షించనిచో ఇస్లామీయ ప్రభుత్వం తలక్రిందులు అవుతుందని వారు భావించేవారు. కాని హ॥్రజత్ ఉస్మాన్ రజి కరుణా స్వభావుడు. ఏదో విధముగా వారికి సన్మార్గం లభించాలని, అవిశ్వాస స్థితిలో మరణించకూడదని ఉస్మాన్ రజి ఆకాక్షించేవారు. అందుకే వారు రజి చూసి చూడనట్లుగా వ్యవహరించేవారు. వారి ద్రోహపు చర్యలను కేవలం పొరపాటు చర్యలుగా భావించి, శిక్షించకుండా వదిలి వేసేవారు.

ఈ ఘటన ద్వారా తెలియునదేమనగా అనుచరులు వారిని పూర్తిగా ద్వేషించేవారు. ఎందుకనగా ముందుగా ఆ దుష్టులే మదీనాకు చెందిన ముగ్గురు వ్యక్తులు తమకు సహకరిస్తున్నారని అంగీకరించారు. అనగా దుష్టులు మదీనాలోని ముగ్గరు వ్యక్తుల పేర్లను మాత్రమే తీసుకున్నారు. ఆ ముగ్గరే వారితో ఉండేవారు. అంతకు మించి మరెవరు లేరు. ఒకవేళ అనుచరులు కూడ వారితో ఉన్నచో తప్పకుండా వారి పేర్లు తీసుకునేవారు. కావున ఇతర అనుచరులు తమ ఆచరణల ద్వారా ఆ దుష్టులకు వారికి ఎలాంటి సంబంధం లేదని నిరూపించారు. అందుకే వారు చేసిన దుష్టత్వములకు, ధర్మశాస్త్ర విరుద్ధముగా వ్యవహరించినందుకు వారికి మరణ శిక్ష కాకుండా మరే శిక్ష లేదని భావించేవారు. ఒకవేళ అనుచరులు గాని, మదీనా ప్రజలు గాని వారికి అనుకూలముగా ఉన్నచో వారికి ఇతర కారణాలు చూపవలసిన అవసరం ఉండేది కాదు. అప్పుడే హ॥్రజత్ ఉస్మాన్ రజిను హత్య చేసేవారు. ఒకవేళ మదీనా ప్రజలు అధికముగా వారికి సహకరిస్తున్నచో వారు మరొక వ్యక్తిని ఖలీఫాగా ఎన్నుకునేవారు. కాని మనకు కనిపించు దృశ్యమేమనగా, వారు హ॥్రజత్ ఉస్మాన్ రజిను హత్య చేయడంలో విఫలం కావడమే గాకుండ స్వయముగా వారే అనుచరుల ఖడ్గాల క్రింద తమ మృత్యువును చూసుకోసాగారు. ఎవరికి వ్యతిరేకముగా వీరు అలజడులు సృష్టించారో, ఎవరినైతే హత్య చేయాలని ఎత్తుగలడు వేశారో కేవలం ఆ కరుణా దయా వ్యక్తిత్వం వలనే వారు ప్రాణాలతో తిరిగి వెళ్ళిపోయారు. ఆయా దుష్టులు, విశ్వాస రహితులను చూసినచో ఆశ్చర్యం వేస్తుంది. అంత జరిగిన కూడ వారు ఆ ఘటన నుండి ఎలాంటి ప్రయోజనాన్ని పొందలేదు. వాస్తవానికి వారి ఒక్కొక్క ఆరోపణకు పూర్తి స్థాయిలో సమాధానం ఇవ్వడం జరిగింది. ఆరోపణలన్నియు నిరాధారమైనవి, అసత్యమైనవి అని నిరూపించడం జరిగింది. హ॥్రజత్ ఉస్మాన్ రజి కరుణా దాతృత్వాన్ని కూడ వారు చూశారు. అలాంటి మహాత్ముడికి ఉదాహరణ ఆ కాలంలో ప్రపంచములో మరెక్కడ లేరు అనే విషయాన్ని వారి ప్రాణాలే సాక్ష్యమిస్తున్నాయి. అంతగా కరుణించేవారు. కావున వారు తమ తప్పులను తెలుసుకొని ప్రాశ్చాత్తాపం చెందుతూ సిగ్గుతో తమ పొరపాట్లను సరి చేసుకుంటూ తమ దుష్టత్వముల నుండి దూరం ఉండుటకు బదులుగా వారి హృదయాలలో ఈర్ష్య రాగ ద్వేషాలు ఇంకా అధికముగా పెంచుకున్నారు. అవమానంగా భావించారు. అంతేగాకుండా వారు నిస్సహాయులైనను, అవమానించబడినను, హ॥్రజత్ ఉస్మాన్ రజి కనికరమును తమ అద్భుత పన్నాగంగా భావిస్తు, ఇక ముందు తమ మిగిలిన కార్యక్రమమును పూర్తి చేయాలనే సంకల్పంతో ఆస్థానం నుండి బయటికి వచ్చారు. (ఇస్లాం మ్మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 293-296).

ఈ పరంపర కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ తరువాత జుమాలో ప్రస్తావించెదను.

ఇప్పుడు నేను కొంత మంది క్రీ॥శే॥ విశిష్టతలను ప్రస్తావించదలిచాను. గత కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. వారిలో అందరికన్న ముందుగా ఒక అమరుడు అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ బషీర్ అహ్మద్, బాజైద్ ఖైయిల్ పేషావర్‌కు చెందిన వీరిని ఫిబ్రవరి 11వ తేదిన అమరుడిని చేశారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి వివరాలు ఇలా ఉన్నాయి. అబ్దుల్ ఖాదిర్ గారు తమ పిన్నాన్న క్రీ॥శే॥ డాక్టర్ మంజూర్ అహ్మద్ గారి క్లీనిక్‌లో పని చేసేవారు. ఈ క్లీనిక్ బాజైద్‌ఖైయిల్ పేషావర్‌లో ఉన్నది. ఈ దివంగతుడు ఇతర జమాఅత్ సభ్యులతో కలసి క్లీనిక్‌లోనే ఉన్నాడు. ఒక గదిలో జొహర్ నమాజ్ కొరకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రోగుల ప్రక్కన ఉన్నటు వంటి గదిలో బెల్ మ్రోగింది. అందుకు అబ్దుల్ ఖాదిర్ గారు తలుపులు తెరిచారు. ఆ రోగులు కూర్చున్న గదిలో ఉన్నటు వంటి ఒక యువకుడు వారిపై కాల్పులు జరిపాడు. ఫలితముగా వారు తీవ్రంగా గాయపడ్డారు. చాతిలో రెండు బుల్లేట్లు దిగాయి. వెంటనే ఆసుపత్రికి తరలించారు. కాని తీవ్ర గాయాల వలన వారు త్వరగా మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అమరుడికి 65 సం॥ వయస్సు. మొత్తానికి ఆ యువకుడిని ప్రజలు పట్టుకొని పోలీస్‌లకు అప్పగించారు. దివంగతుడి కుటుంబానికి మరియు వారి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అహ్మదియ్య కుటుంబాలకు తీవ్ర వ్యతిరేకత ఉండేది. జనవరి 19, 2009 నాడు కొందరు మత చాందస్త వాదులువారి క్లినిక్‌పై దాడులు చేశారు. ఆ సమయంలో కూడ డాక్టర్ అబ్దుల్ ఖాదిర్ గారి కాలుకు బుల్లేట్ తగిలింది. అందువలన వారు పేషావర్ నుండి తప్పని పరిస్థితులలో ప్రస్థానం చేశారు. చాలా కాలం తరువాత మరల వారు పేషావర్‌కు చేరుకొని జీవితాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం నెలకొన్న వ్యతిరేకతల వలన జమాఅత్ సూచనల మేరకు రెండు మాసాల క్రితం వారు రబ్వాకు ప్రస్థానం చేశారు. వారి కుటుంబం ప్రస్తుతం కూడ రబ్వాలోనే ఉన్నది. కాని ఈ దివంగతుడు ఉధ్యోగరీత్య బాజైద్‌ఖీల్ ఉన్నటు వంటి క్లీనిక్‌కు వెళ్ళారు. అక్కడే నివాసం ఉన్నారు. ఈ దివంగతుడి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తాతా గారైన నిజామోద్దీన్ అహ్మద్ గారి వలన వ్యాపించినది. వారు మొదటి ఖలీఫా కాలంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును పొందారు. వారి తాతా గారు మరియు వారి ఇద్దరు సోదరులు కూడ ఉన్నారు. ఒకరు డాక్టర్ ఫతహెూద్దీన్ గారు, సివిల్ సర్జన్ పేషావూర్, మరొకరు ఇంజనీర్ అబ్దుల్ లతీఫ్ గారు. ఫతహెూద్దీన్ గారు తమ విద్యార్థి దశలో అనగా 1902లో హ॥్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దానంను గూర్చి తెలుసుకొని ఖాదియాన్‌కు కూడ వెళ్ళి వచ్చారు. హుజూర్ అలైహిస్సలాం కరుణా దృక్పథంతో వారిపై తమ హస్తమును ఉంచారు. చాలా మంచి బాలుడు అని పొగిడారు. కాని ఆ సమయంలో వారు బైఅత్ చేయలేదు. ఆ తరువాత వారు స్కాలర్‌షిఫ్‌పై యు.కేకు వచ్చారు. ఇక్కడ వారు డాక్టర్ కోర్సులో ఉన్నత అభ్యాసంను అభ్యసించారు. కాని 1908లో హ॥్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన విషయాన్ని తెలుసుకొని వారు ఖాదియాన్‌కు చేరుకొని మొదటి ఖిలాఫత్ కాలంలో బైఅత్ చేశారు. వారి తాతా గారి మరో సోదరుడు అబ్దులతీఫ్ ఇంజనీయర్ గారు కూడ తమ సోదరుడితో కలిసి ఖిలాఫత్ మొదటి కాలంలో బైఅత్ చేశారు. ఆ ఇద్దరు సోదరుల ప్రోత్సాహం వలన వారి కుటుంబ సభ్యులు కూడ బైఅత్ చేశారు. వారిలో ఈ దివంగతుడి తాతా గారుకూడ ఉన్నారు. వీరు కొంచం ఆలస్యముగా బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. దివంగతుడు అనేక విశిష్టతలను కల్గి యున్నారు. ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. జమాఅత్ పదవి దారులతో చాలా అభిమానంతో కలిసేవారు. అహ్మదియ్య ప్రచార విషయంలో చాలా ఆసక్తిని చూపేవారు. అందువలన వారు చాలా వ్యతిరేకతలను ఎదుర్కొవలసి వచ్చింది. ఆ వ్యతిరేకత గత రెండు సంవత్సరాలలో ఏడు గృహాలను మార్చినారు. అయినా కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదియ్యత్‌పై స్థిరముగా ఉన్నారు. తహాజ్జుద్ మరియు నమాజ్‌లనే కాకుండా ప్రతిరోజు ఖుర్‌ఆన్ కరీం పారయణం క్రమబద్ధముగా చేసేవారు. ఎంతో కలగోల్పు తనంగా ఉండేవారు. జీవితంలో ఎన్నడు కూడ ఎవరితో ఎలాంటి తగాదలు పడేవారు కాదు. వారి శ్రీమతి గారు ఇలా తెలిపారు: వారి జీవితంలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదురైనను ఏనాడు కూడ కఠినముగా వ్యవహరించలేదు. ఒకవేళ నేను ఏదేని విషయంలో కఠినముగా మాట్లాడినను వారు మాత్రం సున్నితముగా వ్యవహరించేవారు. పిల్లలతో కూడ ఎల్లప్పుడు కరుణా, దయ ప్రేమాభిమనపు భావాలతో వ్యవహరించే వారు. అమరుడు కావాలని ఎంతగానో ఆకాంక్షించేవారు. ఒకవేళ ఎప్పుడైన ఏదేని పరీక్ష కాలం వచ్చినచో ఖిలాఫత్-ఏ-అహ్మదియ్యతో దూరం ఉండడం కంటే మరణాన్నే స్వీకరిస్తాను అని అనేవారు. మరల వారు ఇలా వ్రాసారు. నమాజ్‌లు వారు ఏ విధముగా చేసేవారనగా కొన్ని సందర్భాలలో కుటుంబ సభ్యులు వారి సజ్దా సమయంలో వారిని తట్టి చూసేవారు. సజ్దాలో ఏమైన జరిగిందా అని ఆలోచించేవారు. చాలా ఎక్కువ సేపు సజ్దాలు చేసేవారు. ఈ దివంగతుడికి బాజైద్ ఖీల్ జమాఅత్‌లో ముంతజీమ్ తర్బియత్ పదవిలో సేవలు అందించు భాగ్యము లభించినది. వీరి జ్ఞాపకార్థంగా వారి శ్రీమతి సాజిదా ఖాదిర్ గారు, నలుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. అల్లాహ్ తాలా దివంగతుడి స్థాయిని అంతస్తును పెంచుగాకా!, వారి కుటుంబ సభ్యుల సంరక్షకుడు అగును గాకా!, వారి పిల్లలకు, వారి వారసులకు వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా! (ఆమీన్).

రెండవ జనాజ దైవ మార్గములో ఖైదీగా వున్న అక్బర్ అలీ గారిది. వీరు ఇబ్రాహీమ్ గారి కుమారులు. షౌకత్‌ఆబాదీ కాలోని జిల్లా నన్కానా నివాసులు. వీరు ఫిబ్రవరి 16 వ తేదీన మృతి చెందారు. దైవ మార్గములో ఖైదీగా వున్న అక్బర్ అలీ గారు 2021 ఫిబ్రవరి 16వ తేదీన షేఖుపూర కారాగారములో గుండె నొప్పితో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరికి ఇంకా ఇద్దరు వ్యక్తులుండిరి. 2020 మే 2వ తేదీన వీరిపై వాజ్యము మోపబడెను. హైకోర్టులో అక్టోబర్ నెలలో జమానత్ కన్ఫర్మేషన్ తేదీన వీరికి తాత్కాలికంగా లభించిన జమానత్ రద్దు చేయబడెను. తద్వారా బంధించు ఆదేశములు వెలువడెను. ఇలా ఈ ముగ్గరు సహచరులు బంధించబడిరి. అనంతరం నన్కానా న్యాయమూర్తి గారు ఒక వినతి పత్రము వలన ఏకపక్షంగా మన అభిప్రాయము వినకుండానే 2021 జనవరిలో 295సి చట్టమును పెంచెను. ఇదొక ప్రమాదకరమైన చట్టము. సారాంశమేమనగా మృతులు గత నాలుగున్నర నెలల నుండి ఖైదీగా వుండిరి. మృతి చెందినప్పుడు వీరి వయసు 55 సం॥లు వుండెను. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ వ్యవస్థలో చేరిరి. మృతుని వంశములో అహ్మదియ్యత్ వీరి తండ్రి గౌ॥ ఇబ్రాహీమ్ గారి ద్వారా ప్రవేశించినది. వారు తమ సోదరుడు మియాం ఇస్మాయీల్ గారితో కలిసి 1920 సం॥లో ద్వితీయ ఖిలాఫత్ హయాంలో బైఅత్ చేసిరి. అక్బర్ అలీ గారు సైన్యములో హవాల్దార్ స్థాయిలో ఉద్యోగిగా 23 సం॥లు గా సేవలందించిరి. 16 సం॥ల క్రితం సైన్యము నుండి పదవి విరమణ పొందిరి. అనంతరం సెక్యూరిటి గార్డ్‌గా పని చేస్తుండిరి. చాలా బాధ్యత, ధైర్యము గల వ్యక్తి. ఖైదీ కాక ముందు బ్యాంకులో సెక్యూరిటి గార్డుగా పని చేస్తుండిరి. ఒక విరోధి ఆ బ్యాంకు మేనేజర్‌తో మీరు అక్బర్ అలీకి ఉద్యోగమిచ్చారు, అతడొక అవిశ్వాసి అని ఫిర్యాదు చేసెను. బ్యాంక్ మేనేజర్ బుదులగా ఇట్లనెను. నేను ప్రతి రోజు వచ్చి ఉదయం రికార్డింగ్ పరిశీలిస్తాను. అనగా సి.సి.టి.వి.రికార్డింగ్. అక్బర్ అలీ రాత్రి పూట నఫిల్ చదువుతాడు. పవిత్ర ఖుర్‌ఆన్ పఠిస్తాడు. రమజాన్‌లో ఉపవాసాలు వుంటాడు. ఇటువంటి వ్యక్తి అవిశ్వాసి ఎలా అవుతాడు. చాలా ధైర్యవంతుడైన మేనేజర్ వున్నట్లున్నాడు. సదర్ జమాఅత్‌గా ఆరు సంవత్సరముల వరకు మృతునికి సేవలందించు అనుగ్రహము లభించెను. ఖైదీ కాక ముందు ఆర్థిక కార్యదర్శిగా సేవలందిస్తుండిరి. పేదలకు సహాయము చేయడమే కాక అతిథులకు

సేవలందించేవారు. వంశములో అందరితో కలిసి మెలిసి వుండేవారు. అల్లాహ్ వైపు ఆహ్వానించు ఆసక్తి చాలా వుండెను. సదా నిదర్శములతో మాట్లాడేవారు. అందుకే వ్యతిరేక పరిస్థితులను ఎదుర్కొన్నారు. సెక్యూరిడి గార్డ్ ఉద్యోగము కూడ వ్యతిరేకత వలన విడిచి పెట్టవలసి వచ్చెను. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు భార్యలు జైనత్ బి.బి.గారు, ఫజీలత్ బి.బి. గారున్నారు. ఇంకా 19 సంగల ఒక కుమారుడు, 16 సంగల ఒక కుమార్తె వున్నారు. అల్లాహ్ తఆలా వీరితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించు గాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! వీరి సంతానమునకు కూడ రక్షకుడిగా, సహాకారిగా వుండుగాక! వారిని వారి (అనగా మృతుని) సత్కార్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

మరో జనాజ ఖాలిద్ మహ్మూదుల్ హసన్ భట్టి గారిది. వీరు తహ్రీకె జదీద్‌లో మూడవ వకీలుల్ మాల్‌గా వుండిరి. ప్రస్తుతం అన్సారుల్లాహ్ ఉపాధ్యక్షులుగా, నాయిబ్ అఫ్సర్ జల్స సాలానాగా కూడ వుండిరి. తాహిర్ హార్ట్ ఇన్సిటిట్యూట్‌లో 67 సంగల వయసులో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి దాదా బాబుల్ ఖాన్ భట్టి గారు అహ్మదియ్యత్ స్వీకరించిరి. కాని భట్టి గారి తండ్రి గారు అనగా ఖాలిద్ మహ్మూదుల్ హసన్ భట్టి గారి తండ్రి అహ్మదియ్యత్ స్వీకరించలేదు. వారికి పూర్తి నమ్మకము లేకుండెను. తండ్రి స్వీకరించెను కాని కుమారుడు స్వీకరించ లేదు. సారాంశమేమనగా వీరు వ్యవసాయము చేసేవారు. ఒక రోజు వ్యవసాయ క్షేత్రంలో వీరు కూర్చొని వుండగా ఖాలిద్ మహ్మూద్ గారి తండ్రి చద్దరు కప్పుకొని పడుకొని వుండిరి. వీరు ఏ మస్జిద్‌లో నమాజ్ చదువుటకు వెళ్లేవారో దాని అహ్మదియేతర మౌల్వీ అక్కడి నుండి వెళ్తుండెను. కావున అతడు కూడ అక్కడ కూర్చొనెను. అహ్మదియ్యత్ గురించి చర్చ మొదలయ్యెను. మాట్లాడుతుండగా అహ్మదియ్యత్ సత్యమైనదని ఆ మౌల్వీ అంగీకరించెను. అప్పుడు వీరి తండ్రి తమ ముఖము నుండి చద్దరు తొలగించి లేచి కూర్చొని ఇట్లనిరి. అహ్మదియ్యత్ సత్యమైనదే అయినచో మీరు మమ్ములను ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారు. కావున అహ్మదియ్యత్ అసత్యమైనది, దానిని స్వీకరించకూడదు, తమ తండ్రి వెనుక నడవకూడదని ఇక ముందు మీరు నన్ను తప్పుదోవ పట్టించకూడదు. ఎందుకనగా నేటి నుండి ఎటు సత్యమున్నదో నేను అటే వెళ్తాను. ఇలా వారు వెళ్లి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ హస్తమున బైఅత్ చేసిరి. ఖాలిద్ మహ్మూదుల్ హసన్ భట్టి గారు బి.ఏ. తర్వాత పంజాబ్ యూనివర్సిటి నుండి 1978వ సంగలో పొలిటికల్ సైన్స్‌లో, 1980వ సంగలో ఎమ్.ఏ.హిస్టరి చేసిరి. అనంతరం రెండు సంవత్సరములు ప్రభుత్వ ఉద్యోగము చేసిరి. అనగా ప్రభుత్వ లెక్చరర్‌గా రెండు సంగలు ఉద్యోగము చేసిన తర్వాత రాజీనామా ఇచ్చిరి. 1982వ సంగలో జీవితము సమర్పించి వివిధ స్థాయిలలో సుమారు 38 సంగలు జమాఅత్‌నకు సేవలందించు అనుగ్రహము పొందారు. 1982వ సంగలో వీరు వకాలత్ తామీల్ వ తన్ఫీజ్‌లో నియమించబడిరి. అనంతరం వీరు నాయిబ్ వకీల్‌గా కూడ వుండిరి. అనంతరం వకీలుద్దీవాన్‌గా నియమితులైరి. తర్వాత వీరు వకీలుల్ మాల్ సాలిస్‌గా పదోన్నతి పొందిరి. అప్పుడు ఇండోనేషియా, సింగాపూర్, బర్మా, శ్రీలంక, నేపాల్, యుగాండాలో పర్యటించు అనుగ్రహము పొందారు. ఎక్కడ పర్యటించినా చాలా లోతుగా పరిశీలన చేసేవారు. వారికి మార్గదర్శకాలు అందించేవారు. వీరు జమాఅత్‌లలో ఎక్కడికి వెళ్లినా ప్రత్యేకంగా బర్మా, శ్రీలంకలో సభ్యులు వీరితో చాలా నేర్చుకున్నారు. జమాఅత్ సభ్యులు దీనిని అంగీకరిస్తున్నారు. మేము చాలా నేర్చుకున్నామని, వ్యవస్థ గురించి మాకు సరియైన అవగాహన బట్టి గారు కల్పించారని, మమ్ములను ఖిలాఫత్‌తో జోడించుటకు కీలక పాత్ర పోషించారని అక్కడి ప్రజలు నాకు వ్రాస్తున్నారు. ఇదేవిధంగా ఖుద్దాముల్ అహ్మదియ్య కేంద్ర కార్యవర్గములో, అన్సారుల్లాహ్ కేద్ర కార్యవర్గములో వివిధ కమిటీలకు సభ్యులుగా వుండిరి. ఖజా బోర్డు సభ్యులుగా కూడ వుండిరి. వీరి భార్య నుస్రత్ నాహీద్ గారున్నారు. వీరికి అల్లాహ్ తఆలా ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారున్ని ప్రసాదించెను. ఒక కుమారుడు ఖుర్రమ్ ఉస్మాన్ ఇక్కడ ఎమ్.టి.ఏ.లో మన యు.కె.లో పని చేస్తున్నాడు. ఇతడు జీవిత సమర్పితుడు. మృతుని భార్య ఇట్లనిరి. ఎమ్.ఏ.పొలిటికల్ సైన్ చేసిన తర్వాత ఎమ్.ఏ.హిస్టరి కూడ చేయాలనుకుంటున్నానని తమ తండ్రికి చెప్పిరి. అప్పుడు వీరి తండ్రి ఇట్లు సమాధానమిచ్చిరి. ఎంత వరకైనా చదువుకో. కాని గుర్తుంచుకో! జమాఅత్ సేవయే చేయవలెను. 43 సంగల వైవాహిక జీవితములో ఎల్లప్పుడు ఆప్యాయతగా వ్యవహరించిరి. పర్యటనల నుండి ఎప్పుడు తిరిగి వచ్చినా అల్లాహ్ తఆలా వారితో ఎలా ప్రేమపూర్వకంగా వ్యవహరించెనో సంఘటనలు వినిపించేవారు. పిల్లల పట్ల సానుభూతిపరులైన తండ్రిగా వుండిరి. పిల్లల సముచితమైన ప్రతి కోరికను పూర్తి చేయుటకు ప్రయత్నించేవారు. వీరి పెద్ద కుమార్తె డా॥ సాయిమహ్ ఇట్లనిరి. నేను వీజాకు ఆర్జీ పెట్టుకోగా రెండు సార్లు రద్దైనది. మూడవ సారి ఆర్జీ పెట్టుకున్నప్పుడు భట్టి గారు జమాఅత్ పర్యటనలో వెళు ుండిరి. ఎంబస్సీ వెళ్లుటకు తేదీ వస్తున్నందున మీరు మీ పర్యటనను కొన్ని రోజులు వాయిదా వేసుకోండని ఆమె కోరెను. అప్పుడు వారిట్లు బుదులిచ్చిరి. నువ్వు ఒంటరిగానే వెళ్లు. నేను అల్లాహ్ తఆలా కొరకు ప్రయాణములో వెళ్తున్నందున అల్లాహ్ తఆలా కరుణించును. ఈ సారి ఈ అమ్మాయికి వీజా కూడ లభించెను. ఇంకా చిన్న కుమార్తె ఇట్లు తెలిపిరి. చాలా మృదు మనస్కులైన తండ్రిగా వుండిరి. చాలా మృదువుగా వ్యవహరించేవారు. మమ్ములను ఎన్నడు కోపగించుకోలేదు. చాలా ఆప్యాయతతో నచ్చచెప్పేవారు. ఎల్లప్పుడు జమాఅత్ పనులకు ప్రాధాన్యత నిచ్చేవారు. ఇంట్లో ఎంత ముఖ్యమైన పని వున్నను మొదట జమాఅత్ పని పూర్తి చేసుకొని ఇంటికి వచ్చేవారు. అనుక్షణం జమాఅత్ సేవకు సిద్ధంగా వుండేవారు. ప్రేమతో, కష్టపడి జమాఅత్ పని చేసేవారు. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రధాన్యతనిచ్చేవారు. నేను కూడ చూశాను. చాలా శ్రమటోడ్చి పనిచేసేవారు. చాలా విశ్వాసము, అంకిత భావ స్ఫూర్తితో ఎల్లప్పుడు సేవ చేసిరి. ఒక కుమార్తె ఇట్లు వ్రాసిరి. కఠిన సమయము ఎప్పుడు వచ్చినా అల్లాహ్ తఆలానే మనము శాశ్వతంగా నమ్మవలెనని హితబోధ చేసేవారు. అల్లాహ్ తఆలా ఎన్నడు వీడడని అనేవారు. అనంతరం అల్లాహ్ తఆలా ఎన్నడు విడిచి పెట్టలేదు. వారి కుమారుడు ఇట్లు తెలిపెను. మేము చూసినప్పటి నుండి వారిని సేవచేస్తుండగానే చూశాము. ఎప్పుడు ఏ కష్టము వచ్చినా, ఏదేని పరీక్ష వచ్చినా నేను ధార్మిక సేవ చేస్తున్నందున అల్లాహ్ తఆలా నా పని చేయునని చెప్పేవారు. అనంతరం అల్లాహ్ కూడ కరుణించేవాడు, వారి పనిని సులభతరం చేసేవాడు. వారు స్వచ్ఛమైన రీతిలో సమర్పణ స్ఫూర్తిని నెలకొల్పిరి. జమాఅత్ పనులు ఎన్ని వున్నా ఇంటి బాధ్యతలలో ఎన్నడు నిర్లక్ష్యము వహించలేదు. ప్రతి దానిని స్వయంగా పర్యవేక్షించేవారు. తహ్రీకె జదీద్‌లో ముషీరె ఖానూనీగా వున్న లయీఖ్ ఆబిద్ గారిట్లు వ్రాసిరి. 38 సంగల నుండి నేను వారి వెంట వున్నాను. జమాఅత్ పద్ధతుల పట్ల నిజాయితిగా వ్యవహరించేవారు. వారి అనేక విశిష్టతలలో వారిలో వున్న ఒక విశిష్టత ఏమనగా జమాఅత్ నగదును రక్షించుటను వారు చాలా ముఖ్యమని భావించేవారు. వారి తోటి విద్యార్థి ఒకరు ముహమ్మద్ ఇద్రీస్ గారిట్లనిరి. జీవితము సమర్పించిన తర్వాత మౌనముగా వుండే ఖాలిద్ ఒక ప్రత్యేక వ్యక్తిగా ఎదిగెను. బహుశా ఖిలాఫత్ పట్ల అభిమానము వారి అవయవాలలో ఇమిడి పోయెను. వర్తమాన ఖలీఫా విధేయతనే సర్వముగా భావించేవారు. అనుక్షణం ధార్మిక సేవలో నిమగ్నమగుట వారి ఇష్టమైన ఆహారముగా మారెను. వకాలతె మాల్ సాలిస్‌లోని ఒక సేవకుడు ఇట్లనిరి. కార్యాలయానికి వచ్చే ఉత్తరములను ఎన్నడు పెండిగ్‌లో పెట్టేవారు కాదు. తక్షణమే చర్యలు చేపట్టేవారు. ఏ రోజు పని ఆ రోజే చేయాలని, జీవితముపై ఎలాంటి నమ్మకము లేదని, రేపు ఆవకాశము దొరుకుంతో లేదో తెలియదని మాకు కూడ చెప్పేవారు. నేనింతకు ముందు చెప్పినట్లు పాకిస్తాన్‌తో పాటు విదేశాలకు ఎక్కడికి వెళ్లినా చాలా మంచి ప్రభావము నెలకొల్పిరి. సేవ దృక్పథముతో పని చేసిరి. చాలా విశ్వసనీయతతో సమర్పణను నెరవేర్చిరి. వారి స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచుగాక! వారి పుణ్యములను కొనసాగించుటకు వారి సంతానమును అనుగ్రహించుగాక!

మరో ప్రస్తావన ముబారక్ అహ్మద్ తాహిర్ ముషీరె ఖానూన్ సదర్ అన్జుమన్ అహ్మదియ్యా గారిది. ఫిబ్రవరి 17వ తేదీన తాహిర్ హార్ట్ ఇన్సిటిట్యూట్‌లో 81 సంగల వయసులో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వంశములో అహ్మదియ్యత్ వీరి తండ్రి గౌ॥ సూఫీ గులాం ముహమ్మద్ గారి ద్వారా 1927వ సంగలో వచ్చినది. ఖాదియాన్‌లో ఒక జమాఅత్ ఏర్పడినదని వారికి తెలిసినప్పుడు తమ స్నేహితులతో ఖాదియాన్ వెళ్లి చూడాలని నిర్ణయించుకొనిరి. కనుక 1926వ సంగలో సింధ్ నుండి థర్‌ప్కార్ ద్వారా ఖాదియాన్ జల్సలో పాల్గొనుటకు వెళ్లిరి. అలా జమాఅత్‌తో చాలా ప్రభావితులైరి. కాని బైఅత్ చేయలేదు. తరువాత మరల వారు సంకల్పించిరి. కాని మిత్రులు నిరాకరించిరి. అప్పుడు ఆ సంవత్సరం అనగా 1927వ సంగలో వారు అక్కడికి వెళ్లి జల్స వినిరి. అక్కడ బైఅత్ కూడ చేసిరి. అప్పుడు వారి వయసు 28 సంగలు వుండెను. వారి గ్రామము పచ్చి అహ్లె హదీస్‌గా వుండెను. తీవ్ర వ్యతిరేకత ఎదురైనది. ఇతడు అవిశ్వాసుడైనాడని వారి భార్యను వారి అత్తవారింటి వారు తిరిగి వెనక్కి పిలుపించుకున్నారు. కాని కొంత కాలము తర్వాత వారి భార్య అతడు అవిశ్వాసుడైన ఎక్కువ ముస్లింగా మారాడని, అతనితో దూరముండుటకు ఎలాంటి కారణము లేదని చెప్పి తిరిగి వచ్చేసిరి. అప్పుడు గ్రామం మొత్తం కలిసి వీరిని బహిష్కరించిరి. గ్రామములో వున్న మంచినీళ్ల బావి నుండి కూడ నీళ్లు తీసుకోకుండా వీరిని అడ్డుకున్నారు. కొన్ని మైళ్ల దూరము వెళ్లి మంచినీళ్లు తీసుకొనిరావలసి వచ్చేది. ఇంకా వారిట్లు తెలిపిరి. కొన్ని వారాల తర్వాత గ్రామస్తుల ఆ బావి ఎండిపోయినది. మనము సూఫీ గారి కొరకు నీళ్ల ఇవ్వనందున మన గ్రామానికే నీళ్లు లేకుండా అయినదని గ్రామస్తులు భావించిరి. అప్పుడు మరల వారు బావిని తవ్వడానికి సిద్ధమైనప్పుడు వారి వద్దకు వచ్చి అందరికంటే ముందు మీరు చందా ఇవ్వండి. ఎందుకనగా మీరు పైసలిచ్చినచో ఈ బావిలో మరల నీళ్ల వచ్చునని అనిరి. అలా బంధువులు అహ్మదియ్యత్ స్వీకరించలేదు. కాని దాని తర్వాత వ్యతిరేకతను వదిలిపెట్టిరి. వారి భార్య రాషీదహ్ పర్వీన్ గారిట్లనిరి. కాదు వారి భార్య రాషీదహ్ పర్వీన్ గారున్నారు. అల్లాహ్ తఆలా వారికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలను ప్రసాదించెను. ఒక కుమారుడు హాఫిజ్ ఈజాజ్ అహ్మద్ తాహిర్ ఇక్కడే ఇస్లామాబాద్‌లో మురబ్బి సిల్సిలహ్‌గా వున్నారు. జామిఅహ్ అహ్మదియ్య యు.కె.లో

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యాకాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఉపాధ్యాయులుగా వున్నారు. రెండవ కుమారులు నాసిర్ అహ్మద్ తాహిర్ జీవిత సమర్పితులు రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ కెనడా విభాగములో పని చేస్తున్నారు. గౌ॥ ముబారక్ తాహిర్ గారు కూడ 1968వ సం॥లో ఎమ్.ఏ.ఎకనామిక్స్ చేసిరి. అనంతరం 1969 సం॥లు ఎల్.ఎల్.బి పట్టా పొందిరి. జనవరి 1970 లో వారి సమర్పణ ఆమోదం పొందెను. ఎల్.ఎల్.బి., ఎమ్.ఏ. చేసిన అనంతరం వకాలతె ఉల్యాలో ప్రథమ శ్రేణి క్లర్క్‌గా నియమితులైరి. తర్వాత టీచర్‌గా 1971 ఫిబ్రవరి 5వ తేదీన యుగాండా పంపబడిరి. 1972 సం॥లో అక్కడి నుండి తిరిగి వచ్చిరి. తర్వాత వకాలతె మాల్ సానీలో కొంత సేవ చేయు అనుగ్రహము పొందిరి. తర్వాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ 1976 సం॥లో వారికి లాహోర్‌లో వివిధ న్యాయవాదుల ద్వారా ఇంకమ్ ట్యాక్స్, స్థిరాస్థుల పనుల గురించి శిక్షణ ఇప్పించిరి. బార్ కౌన్సిల్‌లో ఆన్ రోల్ కూడ అయిరి. 1970 సం॥లో వారు తహ్‌రీకె జదీద్‌లో ముషీరె ఖానూనీగా నియమితులైరి. 1983 జూలై ఒకటవ తేదీన వారిని ఖలీఫతుల్ మసీహిర్రాబె సదర్ అన్జుమన్ అహ్మదియ్యాహ్‌కు ముషీరె ఖూనూనీగా నియమించిరి. మరణించే వరకు వారు ఇదే పదవిలో వుండిరి. 50 సం॥ల కంటే ఎక్కువ వారు సేవలందించారు. ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్‌లో కూడ కేంద్ర ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్‌లో వారు వివిధ విభాగాలలో ముహ్‌తమిమ్ గా సేవలందించు అనుగ్రహము పొందారు. వారి భార్య రాషిదహ్ పర్వీన్ ఇట్లనిరి. ఎల్లప్పుడు చిరునవ్వుతో సలాం చేస్తూ ఇంట్లోకి ప్రవేశించేవారు. నమాజ్ చదివిన తర్వాతనే భోజనము చేసేవారు. మరల ఇట్లనిరి. ఖలీఫాలతో జరిగిన సంఘటనలను చాలా మంచిగా గుర్తుంచుకునేవారు. తమ కుటుంబములోని పిల్లలతో కూర్చున్నప్పుడు విశ్వాసభరిత సంఘటనలను వినిపించేవారు. ఖిలాఫత్‌తో కలిసి వున్నందుకు అల్లాహ్ తఆలా శుభములు, బహుమానములు లభించునని చెప్పేవారు. ఎవరికి తెలియకుండా పేదలకు సహాయము చేసేవారు. మాకు సైతం తెలిసేది కాదు. సహాయము పొందిన వారే కొన్ని సార్లు వచ్చి చెప్పేది. అప్పుడు మాకు తెలిసేది. ఇతరుల బాధలో పాలు పంచుకునేవారు. ఆనంద ఘడియలో నవాఫిల్ చదివేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ పఠించేవారు. దురూద్ షరీఫ్ చదివే వారు. జీవిత సమర్పితుని పనులను అల్లాహ్ తఆలా తన బాధ్యతగా తీసుకుంటాడు, అల్లాహ్‌పైననే నమ్మకము పెట్టుకోండి, ఇస్తిగ్ఫార్ చదవండి, ఖిలాఫత్‌ను ప్రేమించండి, దుఆ కొరకు వర్తమాన ఖలీఫాకు ఉత్తరములు వ్రాయండని అనేవారు. ఇది అత్యంత ఆవశ్యకమైనది. అన్ని వాస్తవాలే. వారికి అల్లాహ్‌పై చాలా నమ్మకముండెను. నేను నాజిర్ ఆలాగా వున్నప్పుడు, అంతకు ముందు కూడ కొన్ని విషయములలో వారితో సంప్రదింపులు చేయవలసి వచ్చెను. చాలా కష్టమైన పనులు అయినను జమాఅత్ పనులే, ఖలీఫా దుఆలు వున్నందున పూర్తి అగును. అన్‌షాఅల్లాహ్ అని చెప్పేవారు. దాన ధర్మములు, దుఆలతో పని మొదలు పెట్టేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము తర్వాత సఫలములు కూడ లభించేవి. వారి కుమారుడు హాఫిజ్ ఈజాజ్ గారిట్లు తెలిపిరి. 1967 సం॥లో వారొక సంఘటన వినిపించారు. ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కరాచీకి రైలు బండి ద్వారా ప్రయాణిస్తుండిరి. రైలు బండి హైద్రాబాద్ స్టేషన్‌లో కొంత సమయము వరకు ఆగినది. చాలా మంది అహ్మదీయులు హుజూర్‌తో భేటి అగుటకు వచ్చిరి. హుజూర్ రైలు తలుపు వద్ద నిలబడిరి. అక్కడి నుండి వారు ముబారక్ తాహిర్ గారిని తమ చేతితో సంజ్ఞ చేసి పిలిచిరి. అంతకు ముందు వారితో పరిచయం కూడ లేకుండెను. ఖలీఫా సాలిస్‌కు నేను తెలియదనే నమ్మకము వారికుండెను. ఇంకా ఇట్లు తెలిపిరి. భారీ గుంపు మధ్యలో నుండి ముబారక్ గారు వేగంగా ముందుకు అనగా హుజూర్ వద్దకు వచ్చిరి. తలుపు వద్దకు సమీపానికి చేరుకోగానే హుజూర్ తమ షేర్వానీ జేబులోంచి కొన్ని పైసలు తీసి ముబారక్ తాహిర్ గారి జేబులో వేసిరి. దాని తర్వాత రైలు బయలు దేరెను. ముబారక్ గారిట్లు తెలిపేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ నా జేబులో డబ్బులు వేసిన శుభము వలన నా జేబు ఎల్లప్పుడు నిండి వుండేది. ఇది నిజమే. అల్లాహ్ తఆలా వారి జేబును నింపే వుంచెను. ఊహకందని రీతిలో వారికి ఆదాయము లభించేది. ఇలాగే వారు పేదలపై ఖర్చు చేసేవారు. జమాఅత్ కొరకు చాలా ఖర్చు చేసేవారు. సారాంశమేమనగా తర్వాత వారొక స్వప్నము వలన తమ జీవితము సమర్పించిరి. జీవితము సమర్పించినప్పటికే వారి వివాహ సంబంధము కుదిరెను. వారి భార్య హైద్రాబాద్‌లో వుండెను. బంధువైన ఒక మహిళ వారి భార్యను చికిత్స కొరకు తీసుకొచ్చెను. వైద్యుని వద్దకు వెళ్ళాలని వారికి కూడ చెప్పెను. అక్కడ రైలు దిగిన తర్వాత ఆ బంధవైన మహిళ వారితో నువ్వు జీవితము సమర్పించినావని విన్నాము, సమర్పితునికి ఆహారము కొరకు కూడ డబ్బులు వుండవని అనెను. ముబారక్ గారు వెంటనే ఇట్లనిరి. ప్రస్తుతం నికాహ్ అయినది. ఇంకా అమ్మాయి వీడ్కోలు కాలేదు. కావున మీకు అనుమానమున్నచో మీరు మీ అమ్మాయిని తమ ఇంటికి తీసుకెళ్లండి. ఇలా బదులిచ్చి అక్కడి నుండి అసంతృప్తితో వెళ్లిపోయిరి. ఏదిఏమైనప్పటికి వారు పౌరుషము చూపిరి. అల్లాహ్ కూడ వారి పౌరుషమును నిలబట్టెను. సమర్పితునిగా వుండగానే వారిని చాలా కరుణించెను. ఆర్థికంగా చాలా గొప్పగా వారిని కనికరించెను. వారు ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కాలములో ముషీరె ఖానూనీగా వుండిరి. వాజ్యముల కొరకు నగరము నుండి పోవలసి వచ్చేది. బస్సుల ద్వారా ప్రయాణించేది. ప్రతి ఒక్కరి దగ్గర ప్రయాణ సౌకర్యములు అనగా కార్లు వంటి సౌకర్యములు అప్పుడు రబ్వాలో వుండేవి కావు. ప్రయాణము నుండి తిరిగి రాగానే నాకు నివేదిక సమర్పించాలని ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఆదేశించి యుండిరి. ఒకసారి రాత్రి చాలా ఆలస్యమైనది. ఫజ్ర్ నమాజ్ కంటే రెండు గంటల ముందు రబ్వా చేరుకొంటిని. కావున ఇప్పుడు వెళ్లి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కు సమాచారమిచ్చి నిద్ర చెడగొట్టవలసిన అవసరం లేదు, నఫిల్ నమాజ్ చదువుతున్నారో లేదా నమాజులు చదువుతున్నారో లేదా నిద్రిస్తున్నారో తెలియదు. రెండు గంటల ముందే చేరుకున్నందుకు ఫజ్ర్ నమాజులో సమాచారమిస్తానని భావించితిని. ఫజ్ర్ నమాజ్‌లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ వీరిని ముబారక్ గారు ఎప్పుడొచ్చారు? అని అడిగిరి. ఇప్పుడే ఒకటిన్నర, రెండు గంటల ముందు చేరుకున్నానని వారు సమాధానమిచ్చారు. హజ్రత్ గారిట్లనిరి. అప్పుడే వచ్చి మీరు నాకు చెప్పినచో నేను కొంత సేపు నిద్రించేవాడిని కదా! మీరు క్షేమంగా ప్రయాణము ముగించుకొని చేరుకున్నారో లేదో అని మీ కొరకు ఎదురు చూస్తూ వుంటిని.

ఇంకా వారి కుమారుడు ఇట్లనెను. జీవితము సమర్పించి జామిఅహ్‌కు వెళ్లాలని నేను నిర్ణయించుకున్నప్పుడు నాకిట్లు చెప్పిరి. సమర్పణ అనగా విధేయత. నీ స్వభావములో కొంత కోపమున్నది. దీని వలన వఖ్ఫ్ కొనసాగదు. మౌనము, విధేయతతో సేవ చేయుటను వఖ్ఫ్ అంటారు. ఇలా చేయగలిగినచో చాలా సంతోషము. కాని వఖ్ఫ్ చేసిన తర్వాత విడిచి పెట్టడం నాకిష్టము లేదు. ఇలా వారు హితబోధ చేసి సంస్కరించిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పటి వరకు కుమారునికి అనుగ్రహము లభిస్తుంది. భవిష్యత్తులో కూడ లభించుగాక! ఖుత్బాల సమయములో వర్తమాన ఖలీఫా ఖుత్బాల సమయములో ప్రతి పనిని విడిచి పెట్టి ఖుత్బా వినాలని కుటుంబ సభ్యులకు వారు చెప్పి వుండిరి. ఏదైనా ఉపదేశము లేదా ఆదేశము లేదా ఆర్థిక పిలుపు ఇవ్వబడినచో ఖుత్బా ముగియగానే ఆ పిలుపును ఆచరించేవారు, అప్పుడే పిల్లలకు కూడ సూచించేవారు.

అన్జుమన్‌లో వీరికి అసిస్టెంట్ ముషీరె ఖానూనీగా వున్న మిర్జా అదీల్ అహ్మద్ ఇట్లనిరి. నేను గమనించినంత వరకు ఖిలాఫత్ పట్ల నిజమైన అభిమానిగా వుండిరి. దుఆపై వారికి సడలని నమ్మకముండెను. ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు లేదా కష్టమైన పని పడ్డప్పుడు వారు ప్రయాణించవలసి నచో వారిట్లనేవారు. నవాఫిల్‌లో చాలా దుఆ చేశాను. దానము కూడ ఇచ్చాను. వర్తమాన ఖలీఫాకు దుఆ కొరకు వ్రాసెదము. చూడండి అల్లాహ్ కరుణించును. వారు చాలా స్వాభిమానము కలిగి వుండిరి. కాని జమాఅత్ పని కొరకు కార్యాలయములో చాయె చేసే వారితో లేదా క్రింది తరగతి సేవకుణ్ణి బతిమలాడవలసి వచ్చినను సంకోచించేవారు కాదు. అధికారులతో సంప్రదింపుల కొరకు సాధ్యమైన మార్గములన్నిటిని అనుసరించేవారు.

ఒకసారి అన్జుమన్ ఒక నిర్ణయము తీసుకొనెను. ఈ నిర్ణయముపై నడిచినచో అన్జుమన్ గురించి చెడు ప్రభావము పడునని లేదా తప్పుడు భావము కలిగే అవకాశమున్నదని వారు భావించిరి. ఇది మంచిది కాదని వారు నాకు చెప్పిరి. కాని తర్వాత వారిట్లనిరి. మనము మన అభిప్రాయమును వర్తమాన కలీఫాకు వ్రాసి పంపుదాము. వర్తమాన ఖలీఫాకు మన అభిప్రాయము తెలుపుట మన కర్తవ్యము. తర్వాత వారు ఏ నిర్ణయము వెళ్లడించినా అందులోనే శుభముండును.

డాక్టర్ సుల్తాన్ ముబష్షిర్ గారిట్లు తెలిపిరి. అధికారులతో మంచి పరిచయాలు చేసుకునేవారు. ఆయా పరిచయాలను సదా జమాఅత్ ప్రయోజనము కొరకు ఉపయోగించుకునేవారు. అతి కష్టమైన పరిస్థితులలో కూడ వారి ముఖములో చిరునవ్వు కనిపించేది. వారి ముఖముపై ఎన్నడు ఆందోళన లక్షణములు కనిపించేవి కావు. జమాఅత్ వాజ్యముల వలన ప్రాణ హాని సంభవించే పరిస్థితులు వున్న ప్రదేశాలకు కూడ ఈ సాహసవంతుడైన పురుషుడు తమ విధులను నిర్వర్తించుటలో ఎన్నడు వెనుకాడలేదు. నేనింతకు ముందు చెప్పినట్లు అల్లాహ్ వారిని ఆర్థికంగా చాలా కనికరించెను. బాండ్ల ద్వారా అల్లాహ్ తఆలా వారికి సహాయము అందించేవాడు. భారీ నగదు వారికి లభించేది. డాక్టర్ గారిట్లు తెలిపిరి. ఒక సారి వారికి 50 లక్షల బహుమతి వెలువడినది. అందులోని సుమారు 60 శాతం నగదును వారు వివిధ శాఖలలో, నిరుపేదల సహాయములో చెల్లించిరి. ఒకసారి కాదు ప్రతి సారి ఇదే సూత్రమును పాటించేవారు. వారికి రెండు కోరికలుండెనని వారు చెప్పేవారు. ఇందుకు దుఆ చేయాలని కోరేవారు. ఒకటి ఏమనగా చివరి శ్వాస వరకు జమాఅత్ సేవలో వుండాలని రెండవది నడుస్తు తిరుగుతున్నప్పుడే ఇహలోకమును వీడాలని, ఎవరిపై భారము కూడదని ఆశించేవారు. అల్లాహ్ తఆలా వీరి ఈ రెండు కోరికలను పూర్తి చేసెను. నేను చూశాను వారిలో ఇంకా అనేక విశిష్టతలుండెను. చాలా ఓర్పు, ధైర్యముతో పని చేసేవారు. ఎన్నడు ఆందోళన గల స్థితులు రాలేదు. అల్లాహ్‌పై నమ్మకము అసాధారణంగా వుండెను. వారి స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచుగాక! వారి దుఆలకు వారి సంతానమును వారసులుగా చేయుగాక!

నమాజుల తర్వాత నేను వీరందరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. ఇన్‌షాఅల్లాహ్.

---ఖుత్బా సానియా---

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
| --- | --- |

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉస్మాన్ రజికు వ్యతిరేకముగా చెలరేగిన అలజడులను గూర్చిన ప్రస్తావన కొనసాగుచుండెను. ఈ అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఈ విధముగా తెల్పుచున్నారు. వారు ఎక్కువగా తబ్రీకి చెందిన కథనాలనే తీసుకొని వాటిని విశ్లేషిస్తూ వాస్తవాలను తెలియపర్చడం జరిగింది. అందుకు అనుగుణముగానే తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తపరిచారు. వారు ఇలా తెలిపారు: ఆ ముగ్గురు అనగా ముహమ్మద్ బిన్ అబూబకర్, ముహమ్మద్ బిన్ ఉజైఫా, అమ్మార్ బిన్ యాసిర్‌లు ద్రోహుల మాటలకు ప్రభావితులై వారిలో కలసిపోయారు.

హజ్రత్ ఉమ్మే హబీబా గారి తండ్రి 15, 16 సంవత్సరాల తరువాత వారిని కలవడం కోసం ఒకసారి మదీనాకు వచ్చారు. అది కూడ వారి స్వంత రాజకీయ పని కోసం. ఆ క్రమంలో వారు తమ కుమార్తెను చూసి వెళ్దామని తన కూతురు ఇంటికి వచ్చారు, వచ్చి రాగానే దుప్పటిపై కూర్చోసాగారు. ఉమ్మే హబీబా గారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుప్పటిని వారి క్రింది నుండి ఒక్కసారిగా లాగివేశారు.

ఒకవేళ నేను వారి డిమాండ్లను ఒప్పుకోనిచో వారు నా విధేయత నుండి బయటికి వెళ్ళిపోవుటకు సిద్ధముగా ఉన్నారు. మొదటి డిమాండ్‌కు సమాధానమేమనగా, నా పూర్వపు ఖలీఫాలు కూడ కొన్ని సందర్భాలలో వారు తీసుకున్న నిర్ణయాలలో పొరపాట్లు జరిగాయి. కాని వారు అందుకు శిక్షించబడలేదు. పొరపాటు జరిగినా కూడ గత ఖలీఫాల నుండి ఎలాంటి ప్రతికారం తీసుకోలేదు. వారికి ఎలాంటి శిక్ష పడలేదు. వారి అడుగు జాడలోనే నేను నడిచాను. అయినా కూడ నాపై ఇలా ఒత్తిడి పెంచుతున్నారనగా ఈ దుష్టులు నన్ను హత్య చేయాలనే చూస్తున్నారు.

అందుకే హజ్రత్ ఉస్మాన్ రజి ఆదేశం మేరకు అనుచరులు బయటికి వచ్చినను ఆ ద్రోహులు అనుచరులపై ఏ మాత్రం దాడి చేయలేదు. మొత్తానికి ఆ అనుచరులు బయటికి వెళ్ళిపోయారు. ఇతర ప్రముఖ అనుచరులను ఏకం చేశారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహ అలైహి వసల్లం వెలుగు నింపిన ఒక జ్యోతి ఈ ప్రాపంచిక జీవితమును పూర్తి చేసుకొని పరలోకమునకు వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నప్పుడు వారందరు ఎందుకు ఏకం కాజాలరు?.

ఇదొక ప్రత్యేమైన యుద్ధం. పిడికెడు అనుచరులు తమ ప్రాణాలు లెక్కచేయకుండా ఒక గొప్ప సైన్యాన్ని ఎదురించినది. శాంతి కాముకులైన హజ్రత్ ఇమాం హసన్ రజి కూడ ఆ రోజు పద్యాలు పాడుచూ శత్రువులపై బలంగా దాడులు చేయసాగారు. వారి మరియు ముహమ్మద్ బిన్ తల్హా పద్యాలు ఆ రోజు చాలా ప్రధాన పాత్రను పోషించాయి.

పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు దుఆ చేయాలని కోరుతున్నాను. అలాగే అల్‌జీరియా కొరకు కూడ. అక్కడ మరల వాజ్యములు మోపుతున్నారు. వారందరి కొరకు అల్లాహ్ తఆలా సౌలభ్యములను తెరుచుగాక! వ్యతిరేకుల కఠినములను అల్లాహ్ తఆలా త్వరగా దూరము చేయుగాక! వసతులు కల్పించుగాక!.

మొదటి జనాజ, ప్రస్తావన గౌ॥ మౌల్వీ ముహమ్మద్ నజీబ్ ఖాన్ నాయిబ్ నాజిర్ దావతె ఇలల్లాహ్ జునూబీ హింద్ ఖాదియాన్ గారిది. వీరు కీ॥ శే॥ మాస్టర్ బి.ఎమ్.ముహమ్మద్ ఆఫ్ అహ్మదియ్య జమాఅత్ కాకనాడ్, జిల్లా ఎర్నాకులమ్, కేరళ గారిది. 14 ఫిబ్రవరి తేదీన గుండె నొప్పి వలన మృతి చెందారు. మరో ప్రస్తావన గౌ॥ అల్‌హాజ్ డాక్టర్ నానా ముస్తఫా ఏటిబాటింగ్ గారిది. వీరు ఘానాలో అల్‌హాజీ చూచూ పేరుతో సుప్రసిద్ధులు. జనవరి 17వ తేదీన 70 సం॥ల వయసులో మృతి చెందిరి. మరో ప్రస్తావన ఫజల్ దీన్ రబ్బా గారి కుమారులైన గౌ॥ గులాం నబీ గారిది. వీరు జియావుర్రహ్మాన్ తయ్యిబ్ మురబ్బి సిల్సిలహ్ గాబోన్ గారి తండ్రి. ఫిబ్రవరి 2వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 05 మార్చి 2021, (05 అమాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ ఉస్మాన్ రజికు వ్యతిరేకముగా చెలరేగిన అలజడులను గూర్చిన ప్రస్తావన కొనసాగుచుండెను. ఈ అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఈ విధముగా తెల్పుచున్నారు. వారు ఎక్కువగా తబ్రీకి చెందిన కథనాలనే తీసుకొని వాటిని విశ్లేషిస్తూ వాస్తవాలను తెలియపర్చడం జరిగింది. అందుకు అనుగుణముగానే తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తపరిచారు. వారు ఇలా తెలిపారు: ఆ ముగ్గురు అనగా ముహమ్మద్ బిన్ అబూబకర్, ముహమ్మద్ బిన్ ఉజైఫా, అమ్మార్ బిన్ యాసిర్‌లు ద్రోహుల మాటలకు ప్రభావితులై వారిలో కలసిపోయారు. వారు కాకుండా మరెవరు కూడ అనగా మదీనాకు చెందిన అనుచరులైనను లేకా ఇతర సామాన్య ముసల్మానులైనను ఎవరు కూడ ఆ దుష్టుల పట్ల సానుభూతిని చూపించలేదు. ప్రతి ఒక్కరు వారిని శపించేవారు, దూషించేవారు. ఆ సమయం వరకు కూడ దుష్టుల చేతికి అధికారం చిక్కలేదు. ఎవరు ఎంతగా దూషించిన పట్టించుకోలేదు. 20 రోజుల వరకు ఈ దుష్టులు మాటలతోనే ప్రయత్నాలు చేశారు. అనగా ఆ వ్యతిరేకులు హజ్రత్ ఉస్మాన్ రజిను ఖిలాఫత్ పదవి నుండి తప్పించాలని ప్రయత్నించారు. కాని హజ్రత్‌ఉస్మాన్ రజి అందుకు ఏ మాత్రం ఒప్పుకోలేదు. అంతేగాకా ఎవరి తోచినట్లుగా వారు ఇతరులపై దౌర్జన్యం చేసిన సరే కాని నేను మాత్రం అల్లాహ్ తాలా నాకు తొడిగించిన ఈ చొక్కాను విప్పను మరియు ముస్లిం సమాజాన్ని అనాథలుగా వదిలి పెట్టను, అని తెల్చి చెప్పారు. అంతేగాకా ఇలాంటి కార్యకలాపాలు చేయకండి అని ఆ దుష్టులకు కూడ నచ్చజెప్పారు. మరల ఇలా అన్నారు: నేడు ఈ దుష్టులు అలజడులను సృష్టిస్తున్నారు, నా జీవితం వలన అసహనానికి గురైపోతున్నారు. వారు ఇలా తెలిపారు: ఈ దుష్టులు విచ్చల విడిగా అల్లరులను సృష్టిస్తున్నారు, నేను ప్రాణాలతో ఉండడం భరించలేక పోవుచున్నారు. కాని నేను ప్రాణాలను విడిచినచో ఉస్మాన్ ప్రాణాలతో ఉంటే ఎంత బాగుండునో, వారి జీవితపు ఒక్కొక్క రోజు ఒక్కొక్క సంవత్సరముగా మారినచో ఎంత బాగుండునో, మా నుండి ఇంత త్వరగా దూరం కాకపోయి ఉన్నచో ఎంత బాగుండునో అని తల్లడిల్లుతారు. ఎందుకనగా నా తరువాత రక్త పాతం ప్రవహించును. ఒకరి హక్కులను ఒకరు హరించి వేయుదురు. పాలన వ్యవస్థ తలక్రిందులు అవుతుంది. కావున బనూ ఉమయ్య కాలంలో ఖిలాఫత్ సామ్రాజ్యంగా మారిపోయింది. దుష్టులను ఎంత ఘోరముగా శిక్షించారనగా దుష్టులకు అలజడులనే ఆలోచనయే రాలేదు.

మొత్తానికి 20 రోజులు గడిచిన తరువాత ఇతర ప్రాంతాల నుండి ముస్లిం చేరుకొని మనలను అంతం చేయడానికి ముందే ఏదో ఒకటి త్వరగా తేల్చాలి అని ఆ దుష్టులు నిర్ణయించుకున్నారు. వారు తప్పు చేస్తున్నారనే విషయం మరియు ముసల్మానులందరు హజ్రత్ ఉస్మాన్‌కు అనుకూలముగానే ఉన్నారు అనే విషయం కూడ వారికి తెలిసిపోయింది, అందుకే వారు హజ్రత్ ఉస్మాన్ రజి ను ఇంటి నుండి బయటికి వెళ్ళకుండా కట్టడి చేశారు. చివరికి తినుబంధారములను కూడ లోనికి వెళ్ళకుండా అడ్డుకున్నారు. అలా చేయడం వలన తప్పని పరిస్థితిలో హజ్రత్ ఉస్మాన్ వారు చెప్పినట్లుగా చేస్తారని భావించారు. కాని వారు ముందుగానే అల్లాహ్ తాలా తొడిగించిన చొక్కాను నేను ఎలా విప్పగలను అని తేల్చి చెప్పారు. మొత్తానికి మదీనాను వారు ఆధీనంలోకి తెచ్చుకున్నారు. వారందరు ఏకమై ఈజిప్ట్‌కు చెందిన సైన్యాధ్యక్షుడు ఘాఫిఖిని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. అలా ఆ సమయంలో మదీనాకు ఘాఫిఖియే అధికారిగా చెలాయించడం ప్రారంభించాడు. కూఫాకు చెందిన సైన్యాధ్యక్షుడి పేరు అష్తర్, బస్రాకు చెందిన సైన్యాధ్యక్షుడి పేరు హకీం బిన్ జబ్లా, ఇతడు జిమ్మా ప్రజల ధనమును దోచుకున్నందుకు హజ్రత్ ఉస్మాన్ రజి బస్రాలో ఇతడిని బంధించమని ఆదేశించారు. ఆ ఘజదొంగ నాయకుడైనాడు. ఆ ఇరువురు అనగా హకీం బిన్ జబ్లా మరియు అష్తర్‌లు ఘాఫిఖి ఆధ్వర్యంలో పని చేసేవారు. దీనిని ఆధారము చేసుకొని వారు రజి ఇలా తెలిపారు. దీనిని బట్టి చూసినచో ఈ అలజడులకు ముఖ్య కారకులు ఈజిప్టీయులే అని అర్థమవుచున్నది. అక్కడే అబ్దుల్లాహ్ బిన్ సబా ఈ దుష్టులతో కలసి పని చేయుచున్నాడు.

మస్జిద్-ఏ- నబ్వీలో ఘాఫిఖి నమాజ్ చదువించేవాడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు వారి వారి గృహాలలో కట్టడి చేయబడ్డారు లేదా బలవంతముగా అతడి వెనకాల నమాజ్ సల్పుటకు ఒత్తిడి చేయబడేవారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని ముట్టడి చేయాలని నిర్ణయించుకోనంత వరకు ఆ దుష్టులు ప్రజలను ఏమి అనకపోయేవారు. కాని ముట్టడి చేసిన తరువాత ఆ దుష్టులు సాధారణ ప్రజలపై కూడ దౌర్జన్యం చేసేవారు. ఫలితముగా శాంతికి నిలయముగా ఉండే మదీనా నగరము యుద్ధ నగరముగా మారిపోయింది. మదీనా ప్రజల గౌరవ మర్యాదలు శీలం, లజ్జ అని ఆపదలో పడ్డాయి. ఆయుధాలు లేకుండా ఎవరు కూడ బయటికి వచ్చేవారు కాదు. ఎవరైన ఆ దుష్టులను ఎదిరించినచో ఆ దుష్టులు వారిని కూడ హతమార్చేవారు. ఎప్పుడైతే ఆ దుష్టులు హజ్రత్ ఉస్మాన్‌ను కట్టడి చేశారో, వారికి మంచినీరు కూడ అందకూడదని అడ్డుకోసాగారో అప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి తమ పొరుగు వ్యక్తిని హజ్రత్ అలీ, హజ్రత్ తల్హా, హజ్రత్ జుబైర్ మరియు దైవ ప్రవక్త సతీమణులకు గృహాలకు పంపి త్రాగడానికి నీటిని కూడ అందుకోనివ్వడం లేదు కావున మీరు ప్రయత్నించి నాకు మంచి నీటిని అందించే ప్రయత్నం చేయగలరని కబురు పంపించారు. అందుకు పురుషులలో అందరి కంటే ముందుగా హజ్రత్ అలీ రజి ముందుకు వచ్చి వారితో మీరు చేస్తున్న పని మంచిది కాదు, మీ వ్యవహారం అటు విశ్వాసులతో గాని ఇటు అవిశ్వాసులతో గాని సరితూగడం లేదు, హజ్రత్ ఉస్మాన్ ఇంటికి తినుబంధారాలను చేరకుండా అడ్డుకోకండి, రోమన్‌లు, ఫార్శిలు కూడ ఖైదీలను బంధిస్తారు, కాని వారు ఆ ఖైదీలకు తినడానికి తిండి, త్రాగడానికి నీళ్ళు అందిస్తారు, ఇస్లాం విధానాల దృష్ట్యా మీరు నడిచే పద్ధతి ఏ మాత్రం సరైనది కాదు. హజ్రత్ ఉస్మాన్ మీకు ఎలాంటి అన్యాయం చేశాడు, మీరు వారిని బంధించాలని, హత్య చేయాలని చూస్తున్నారు అని హజ్రత్ అలీ వారికి నచ్చజెప్పాడు. కాని వారికి హజ్రత్ అలీ నచ్చ జెప్పిన ఏ విషయం కూడ వారిపై ప్రభావం చూపలేదు. అందుకే

వారు మీరు ఎన్ని చెప్పినా కూడ మేము వారికి అన్నపానియాలు అందకుండానే అడ్డుకుంటాము అని తెగేసి చెప్పారు. ఈ సమాధానంను వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మధ్యవర్తి మరియు వారి నిజమైన ఉత్తారాధికారి అని భావించిన వారికి అనగా హ్రజత్ అలీకి ఇచ్చారు. హ్రజత్ అలీని గూర్చియే వారు ఇలా అనేవారు. వారే అసలైన ఉత్తరాధికారి అని భావించేవారు. కాని వారికే ఇలాంటి సమాధానం ఇచ్చారు. ఈ సమాధానం విన్న తరువాత హ్రజత్ అలీని మధ్య వర్తిగా భావించు వర్గీయులు సత్యం కోసం లేదా దైవ ప్రవక్త కుటుంబీకులపై ఉన్న ప్రేమాభిమానాలతో గాకుండా కేవలం వారి స్వర్థ ప్రయోజనాలను నెరవేర్చుకోవడం కోసమే వారి గృహాల నుండి బయటికి వచ్చారు అనడానికి ఈ సాక్ష్యం సరిపోదా?.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సతీమణులలో అందరి కంటే ముందుగా ఉమ్మే హబీబా హ్రజత్ ఉస్మాన్ కు సహాయం అందించుటకు చేరుకున్నారు. వారు ఒక తోలు సంచిలో నీటిని నింపుకొని ఒక కంచర గాడిదపై కూర్చొని వచ్చారు. కాని వారు అక్కడికి చేరుకోవడానికి గల మరో ముఖ్యమైన విషయం ఏమిటనగా, బనూ ఉమయ్యకు చెందిన అనాథలు, వితంతువులకు చెందిన కొన్ని వీలుపత్రాలు హ్రజత్ ఉస్మాన్ రజి వద్ద ఉండెను. దుష్టులు హ్రజత్ ఉస్మాన్ రజికు మంచి నీరు అందకుండా అడ్డుకుంటున్నారని తెలియగానే ఆ వీలు పత్రాలు ఎక్కడైన కనుమరుగైపోతాయేమో అనే భయం వారిని పట్టుకున్నది. కావున ఏదో విధముగా ఆ విలునామ పత్రాలను జాగ్రత పర్చాలని అని ప్రయత్నించారు. అంతేగాని వారు మంచినీరు మాత్రమే అందించాలని చూసినచో మరే విధముగానైన అందించేవారు. మొత్తానికి వారు హ్రజత్ ఉస్మాన్ రజి ఇంటి గుమ్మం వరకు  చేరుకోగా ఆ ద్రోహులు  వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కాని ప్రజలు వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణి హ్రజత్ ఉమ్మే హబీబ గారు అని తెల్పినా కూడ ఆ ద్రోహులు వారిని లోనికి అనుమతించలేదు. పైగా వారి కంచర గాడిదను అటు ఇటు కదిలించ సాగారు. అప్పుడు ఉమ్మే హబీబా గారు ఆ ద్రోహులతో బనూ ఉమయ్యకు చెందినా కొందరు అనాథలు మరియు వితంతువులకు చెందిన వీలు పత్రాలు ఉన్నాయి. అవి ఎక్కడ చెల్లాచెదురైపోతాయో అని నేను భయపడుచున్నాను. కావున వాటిని జాగ్రత పర్చడం కోసం నేను వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చారు. అయినా కూడ ఆ దుష్టులు మీరు అబద్ధం చెప్పుతున్నారు అని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణికి సమాధానం ఇస్తూ, వారి గాడిదపై దాడి చేసి వారి పల్లకి త్రాళ్ళను కోసివేశారు. ఫలితముగా ఆ పల్లకి ప్రక్కకు ఒరిగిపోయింది. అలా హ్రజత్ ఉమ్మే హబీబ్ క్రిందపడి ఆ దుష్టుల ముందు అమరుల య్యేవారు కాని కొందరు మదీనా వాసులు  ముందుకు వచ్చి వారిని క్రిందపడకుండా పట్టుకొని సురక్షితముగా వారి ఇంటి వద్దకు చేర్చినారు.

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణి పట్ల ఆ దుష్టులు ఈ పై విధముగా వ్యవహరించారు. హ్రజత్ ఉమ్మే హబీబాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఎంతటి ప్రేమాభిమానాలు ఉన్నాయనగా,  హ్రజత్ ఉమ్మే హబీబా గారి తండ్రి 15, 16 సంవత్సరాల తరువాత వారిని కలవడం కోసం ఒకసారి మదీనాకు వచ్చారు. అది కూడ వారి స్వంత రాజకీయ పని కోసం. ఆ క్రమంలో వారు తమ కుమార్తెను చూసి వెళ్దామని తన కూతురు ఇంటికి వచ్చారు, వచ్చి రాగానే దుప్పటిపై కూర్చోసాగారు. ఉమ్మే హబీబా గారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుప్పటిని వారి క్రింది నుండి ఒక్కసారిగా లాగివేశారు. వారి తండ్రి మక్కాలో ఒక రాజు వంటి స్థానాన్ని కల్గిఉన్నప్పటికి అతని అవిశ్వాసపు దుర్గంధం ఎక్కడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్రమైన దుప్పటికి అంటుకుంటుందో అనే భయంతో వారి తండ్రి కూర్చోనుచుండగా ఆ దుప్పటిని ఒక్కసారిగా లాగివేశారు.  అలా కూర్చోవడంను కూడ వారు ఇష్టపడలేదు. హ్రజత్ ఉమ్మే హబీబాగారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత కూడ వారి దుప్పటికి విలువనిచ్చారు, కాని ఆ దుష్టులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణీ గారికి హుజూర్ (స) తరువాత ఎలాంటి విలువను ఇవ్వలేక పోవడం చాలా ఆశ్చర్యకరం. పైగా ఆ మూర్ఖులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణి అబద్ధం ఆడుతుందని పలికారు. వాస్తవానికి వారు చెప్పినది అక్షరాల నిజం.

హ్రజత్ ఉస్మాన్ రజి బనూ ఉమయ్య తెగకు చెందినవారి పర్యవేక్షకులు. ఆ దుష్టుల దుష్టత్వంను చూసినప్పుడు అనాథలు, వితంతువుల హక్కులు ఎక్కడ హరించబడుతాయెూ అని వారికి కల్గిన భయం కూడ నిజమే అనిపిస్తుంది. నిజానికి అసత్యవంతులు ఆ దుష్టులే. ఎందుకనగా ఒకవైపు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానాలను ప్రదర్శిస్తున్నట్లు ప్రకటిస్తూ మరోవైపు వారి ధర్మమును నాశనం చేయాలని కంకణం కట్టుకున్నారు. అంతేగాని విశ్వాసులకు తల్లి అయినా హ్రజత్ ఉమ్మే హబీబా మాత్రం అసత్యవంతురాలు కాదు. వారు ఏ మాత్రం అసత్యవంతురాలు కాదు.  హ్రజత్ ఉమ్మే హబీబా రజితో వ్యవహరించిన విధానంను గూర్చి మదీనా ప్రజలకు అనుచరులకు తెలియగానే వారందరు ఆశ్చర్యపోయారు. ఇకపై వారు మంచి చేస్తారనే నమ్మకం కల్గి ఉండడం వృధాయే అని భావించసాగారు. హ్రజత్ ఆయిషా రజి ఆ సమయంలోనే హజ్ యాత్రకు సంకల్పించుకొని అక్కడి నుండి బయలు దేరుటకు సిద్ధముగా ఉన్నారు. వారు మదీనాను వీడి వెళ్ళుచున్నారు అనే విషయం మదీనా వాసులకు తెలియగానే వారు హ్రజత్ ఆయిషా రజి వద్దకు చేరుకొని బహుశా మీరు ఇక్కడే ఉన్నచో ఈ అలజడులు అంతమవుతాయి, ద్రోహులపై ఏదేని ప్రభావం పడవచ్చును అని విన్నవించుకున్నారు. కాని వారు వారి విన్నపంను తిరస్కరించారు. అంతేగాకా హ్రజత్ ఉమ్మే హబీబాకు జరిగిన అవమానం నాకు కూడ జరుగాలని మీరు భావిస్తున్నారా? అని ప్రశ్నించారు. దేవుని ప్రమాణం! నేను నా గౌరవాన్ని ప్రమాదంలో పడవేసుకోను. ఎందుకనగా ఈ గౌరవం వాస్తవానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గౌరవం. ఒకవేళ వారు ఏదేని హింసాత్మక చర్యలకు పాల్పడినచో నన్ను ఎవరు రక్షించెదరు?.  వీరు తమ దుష్టత్వంలో ఎంత వరకు హద్దులు మీరుతారో, చివరికి వారి గతి ఎలా ఉంటుందో  దేవునికే తెలియును అని అన్నారు. అంతేగాకా హ్రజత్ ఆయిషా సిద్దీఖా రజిగారు హజ్ యాత్రకు బయలు దేరుతూ ఒక ఎత్తుగడను వేశారు. ఆ ఎత్తుగడ సఫలీకృతమైనచో బహుశా ఆ అలజడులలో తగ్గుదల ఏర్పడేది. ఆ ఎత్తుగడ ఏమిటనగా, తన అజ్ఞానం వలన లేదా చిన్నతనం వలన లేదా బలహీన విశ్వాసం వలన ఆ ద్రోహులలో కలసిపోయినా తన సోదరుడైన ముహమ్మద్ బిన్ అబూబకర్‌ను కూడ తనతో పాటు హజ్ యాత్రకు రమ్మని కబురు పంపారు. కాని వారు తిరస్కరించారు. అందుకు హ్రజత్ ఆయిషా రజి ఇలా అన్నారు. నేను ఏమి చేయాలి?. నేను ఒక నిస్సహాయురాలిని. ఒకవేళ నాకు శక్తి ఉన్నచో ఆ దుష్టులు చేయలకున్న పనిని నేను ఎన్నడు కూడ చేయకుండా అడ్డుకునే దానిని. ఆపై హ్రజత్ ఆయిషా రజి హజ్ యాత్రకు బయలుదేరినారు. అనుచరులలో అవకాశం లభించిన ప్రతి ఒక్కరు కూడ మదీనా నుండి బయటికి వెళ్ళిపోయారు. కొంత మంది ప్రముఖ అనుచరులు కాకుండి మిగిలిన వారందరు తమ తమ గృహాలలో ఉండిపోయారు. చివరికి ఇలా సున్నితముగా వ్యవహరించినచో వీరు వినడం లేదని హ్రజత్ ఉస్మాన్ రజి కూడ అర్థం చేసుకున్నారు. అందుకే గవర్నర్లందరి పేరున లేఖలు వ్రాసి పంపారు. ఆ లేఖల సారంశమేమనగా,  హ్రజత్ అబూబకర్, హ్రజత్ ఉమర్ ల తరువాత ఎలాంటి కోరిక కోరకుండానే, ఎలాంటి విన్నపం చేసుకోకుండానే  ఖిలాఫత్ కోసం నిర్ణయం తీసుకోను బాధ్యతను అప్పగించిన వారిలో నన్ను చేర్చడం జరిగింది. హ్రజత్ ఉస్మాన్ రజి లేఖలలో ఈ విధముగా వ్రాసారు. అంతేగాకా నేను  కోరకుండానే, నేను అడుగకుండానే నన్ను ఖలీఫాగా ఎన్నుకున్నారు.  నా కన్న పూర్వం ఉన్నటు వంటి ఖలీఫాలు చేసిన పనినే నేను కొనసాగిస్తు వచ్చాను. నేను ఎలాంటి దురాచారాలను  ప్రారంభించలేదు. కాని కొందరి మనస్సులో దురాలోచనలు ఉత్పన్నమైయ్యాయి. దుష్టత్వంలు కలిగాయి. వారు నాకు వ్యతిరేకముగా నడుచుకోసాగారు. ప్రజల ముందు ఒక విషయాన్ని ప్రస్తావిస్తూ, మనస్సులో మరొక విషయాన్ని దాచుకున్నారు. నా కన్న పూర్వపు ఖలీఫాలపై చేసినట్లుగానే నాపై ఆరోపణలు చేయసాగారు. వాటి గురించి తెలిసిన కూడ నేను మౌనంగా ఉండిపోయాను. వీరు నా సున్నితత్వంతో అప్రయోజనమైన లాభమును పొందుతూ వారి వారి దుష్కర్మలలో హెచ్చుమీరిపోయారు. చివరికి అవిశ్వాసుల వలే మదీనాపై దాడి చేశారు. కావున నేడు మీరు ఏదైన చేయదలచినచో ముందుగా సహాయమును అందించండి.

అదే విధముగా మరో లేఖను హజ్ యాత్రికుల వైపు కొన్ని రోజుల తరువాత మక్కాకు పంపారు. దాని సారంశమేమనగా, నేను మిమ్ములను దేవుని వైపు ఆహ్వానిస్తున్నాను. అతని బహుమానములను గుర్తుచేస్తున్నాను. ప్రస్తుతం కొందరు అలజడులను రేపుచున్నారు. ఇస్లాంలో విభేధాలు సృష్టించుటలో నిమగ్నమై ఉన్నారు. కాని వారు ఖలీఫాను దేవుడు నియమిస్తాడు అనే విషయాన్ని మర్చిపోయారు. ఈ విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

వదల్లాహుల్లజీనా ఆమను మిన్‌కుం వ ఆమిలుస్వాలిహాతి లయస్తఖ్‌లిఫన్నహుం ఫిల్ అర్జ్ (అన్నూర్: 56) అనగా మీలో విశ్వసించువారితో, సత్కార్యములు చేయు వారితో అల్లాహ్ తాలా వాగ్దానం చేయచున్నాడు. వారిని నేలపై ఖలీఫాగా నియమిస్తాడు. మరల వారు ఇలా వ్రాసారు: ఐక్యమత్యంను గౌరవించడం లేదు. వాస్తవానికి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వఅతసిము బిహబిలిల్లాహి జమీఅ (ఆలే ఇమ్రాన్: 104) అనగా మీరు అల్లాహ్ త్రాడును గట్టిగా పట్టుకొనుము. మరల వారు ఇలా వ్రాసారు: నాపై ఆరోపణలు చేయు వారి ఆరోపణలను సరైనవిగా భావించారు. ఖుర్‌ఆన్ కరీం యొక్క ఆదేశాన్ని పాటించడం లేదు.  యా అయ్యుహల్లజీనా ఆమను ఇన్ జాఅకుం ఫాసికున్ బినబఇన్ ఫతబయ్యనూ (అల్ హుజరాత్: 7) అనగా ఓ విశ్వాసులారా! ఒకవేళ ఏ దుష్టుడైనా మీ వద్దకు ఏదేని వార్తను తీసుకవచ్చినచో ముందుగా మీరు ఆ వార్త సరైనదా? కాదా? అని సరిచూసుకోండి. మరల ఇలా వ్రాసారు: నాతో చూసిన బైఅత్‌కు ప్రాధాన్యతనివ్వడం లేదు. ఈ విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.  ఇన్నల్లజీనా యుబాయి ఊనక ఇన్నమ యుబాయి ఊనల్లాహ్ (ఫతహ్: 11) అనగా నీ బైఅత్ చేయువారు అల్లాహ్ తాలాబైఅత్ చేసినవారగుదురు. మరల ఇలా తెలిపారు: నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతినిధిని. ఈ ఆదేశము, ఈ ఉపదేశము రెండు నా విషయంలో వర్తిస్తాయి. ఎందుకనగా నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతినిధిని. ఏ సమాజం కూడ నాయకుడు లేకుండా అభివృద్ధి సాధించలేదు. ఒక నాయకుడు లేనిచో ఆ సమాజపు పనులన్ని వృధాయే అవుతాయి. వీరు ముహమ్మదియ్య సమాజాన్ని నాశానం చేయాలని చూస్తూన్నారు.  మరల వారు ఇలా వ్రాసారు: వీరు ముహమ్మదియ్య సమాజాన్ని నాశనం చేయాలని చూస్తున్నారు. ఇది తప్ప వారికి మరే ఉద్దేశం లేదు. ఎందుకనగానేను వారి అభ్యర్థన మేరకు గవర్నర్లను మార్చాడానికి సిద్ధముగా ఉన్నాను. అయినా కూడ వారు తమ దుష్టత్వములను వీడలేదు. ఇప్పుడు వీరు ఈ మూడింటిలో ఒకదానిని తప్పకుండా అంగీకరించమని ఒత్తిడి తెస్తున్నారు. ద్రోహులు మూడు విషయాలను ప్రస్తావించారు. మొదటిది: నా కాలంలో శిక్షించబడిన వారందరికి బదులుగా నా నుండి ప్రతీకారం తీర్చుకుంటారట. ఒకవేళ నేను ఇందుకు అంగీకరించినచో  ఖిలాఫత్ నుండి వైదొలగాలని పట్టుబడుచున్నారు. ఒకవేళ నేను ప్రతీకారంకు సిద్ధముగా లేనిచో నన్ను ఖిలాఫత్ నుండి తప్పుకొమ్మని కోరుచున్నారు, ఆ తరువాత వారు నాకు బదులుగా మరొకరిని నియమిస్తారని పలుకుచున్నారు. ఒకవేళ ఈ విషయాన్ని కూడ నేను అంగీకరించనిచో ఇలాంటి ఆలోచనలు ఉన్నవారందరిని నా విధేయత నుండి వైదొలగాలని ప్రచారం చేయుటకు సిద్ధముగా ఉండాలని సందేశాన్ని పంపుతారటా!. ఒకవేళ నేను వారి డిమాండ్లను ఒప్పుకోనిచో వారు నా విధేయత నుండి బయటికి వెళ్ళిపోవుటకు సిద్ధముగా ఉన్నారు.

మొదటి డిమాండ్‌కు సమాధానమేమనగా, నా పూర్వపు ఖలీఫాలు కూడ కొన్ని సందర్భాలలో వారు తీసుకున్న నిర్ణయాలలో పొరపాట్లు జరిగాయి. కాని వారు అందుకు శిక్షించబడలేదు. పొరపాటు జరిగినా కూడ గత ఖలీఫాల నుండి ఎలాంటి ప్రతికారం తీసుకోలేదు. వారికి ఎలాంటి శిక్ష పడలేదు. వారి అడుగు జాడలోనే నేను నడిచాను. అయినా కూడ నాపై ఇలా ఒత్తిడి పెంచుతున్నారనగా ఈ దుష్టులు నన్ను హత్య చేయాలనే చూస్తున్నారు.  ఇంతకు మించి ఇంకేం ఉంటుంది. ప్రతీకారం తీర్చుకోవడం లేదా పరిహారం చెల్లించడం ఈ రెండింటి అర్థాలు ఏమిటనగా నన్ను హత్య చేయడమే. ఖిలాఫత్ నుండి వేరు కమ్ము అని నన్ను కోరినందుకు నేను ఇచ్చు సమాధానమేమనగా, వీరు నన్ను సువ్వలతో పొడిచి పొడిచి నన్ను ముక్కలు ముక్కలు చేసినా కూడ నేను ఖిలాఫత్ నుండి తప్పుకోలేను. అల్లాహ్ తాలా తిడిగించిన చొక్కాను నేను ఎన్నడు విడవలేను. మిగిలినది మూడవది: నా

ఆదేశాలను ఆచరించకూడదని వారు తమ వ్యక్తులను నలువైపులకు పంపుటకు సిద్ధముగా ఉన్నారు. ఒకవేళ వీరు ఒక ధర్మశాస్త్ర ఆదేశానికి వ్యతిరేకముగా నడుచుకోదలచినచో నడుచుకోనివ్వండి. వారు గతంలో నా బైఅత్ చేసినప్పుడు కూడ మీరు తప్పకుండా నా బైఅత్ చేయండి అని నేను ఎవరిని కూడ బలవంతం చేయలేదు. ఎవరైన తాను చేసిన వాగ్దానాన్ని భంగపర్చుకున్నచో అట్టి విషయాన్ని నేను అంగీకరించను, దేవుడు కూడ అంగీకరించడు. ఇప్పుడు ఒకవేళ వాగ్ధాన భంగం చేయదలచినచో చేసుకోండి నేను గతంలో ఎన్నడు బలవంతం చేయలేదు, ఇప్పుడు కూడ నేను బలవంతం చేయను. వారి విషయంలో నేను సంతృప్తిగా లేను. మొత్తానికి వారు చాల పెద్ద తప్పు చేస్తున్నారు. కావున అల్లాహ్ తాలా కూడ వారి పట్ల సంతృప్తిని వ్యక్త పర్చుడు. వారు తమకు నచ్చినట్లుగా చేయనియ్యండి. ఎందుకనగా హజ్ యాత్ర సమీపిస్తున్నది, నలువైపుల నుండి ప్రజలు మక్కాలో ప్రోగుఅవుచున్నారు. ఈ దుష్టులు అక్కడ కూడ అలజడులు చెలరేగ కూడదని, ఆ ద్రోహులు అలజడులు సృష్టించే ఉద్దేశంతో అక్కడ ఏకం కాకూడదని హజ్రత్ ఉస్మాన్ రజి భావించారు. అంతేగాకా హజ్ యాత్రలో పాల్గొన్న వారిని మదీనా వారికి సహాయ సహకారములను అందించాలని ప్రోత్సహించాలని భావించారు. ఇందుకై హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజిను హజ్ యాత్రికుల నాయకుడిగా నియమించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ కూడ ఉస్మాన్‌తో నాకు ఆ ద్రోహులతో జిహాద్ చేయడం ఇష్టము కాని మీరు నన్ను హజ్ పంపుచున్నారు అని విన్నవించుకున్నారు. మీరు నన్ను నాయకుడిగా నియమించి హజ్ కొరకు పంపిస్తున్నారు కాని నాకు మాత్రం ఆ ద్రోహులతో జిహాద్ చేయాలని ఉన్నది అని తమ కోరికను వెల్లడించారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి వారు హజ్ యాత్రకు వెళ్ళునట్లుగా మరియు హజ్ ప్రత్యేక రోజులలో ఒక నాయకుడిగా హజ్ బాధ్యతలను నెరవేర్చుమని బలవంతం చేశారు. తద్వారా దుష్టులు అలజడులు సృష్టించరని, ఫలితముగా అక్కడ ఏకమైన ముసల్మానులను మదీనా వాసులకు సహాయ సహాకరములు అందించునట్లుగా ప్రోత్సహించారు. పైన వ్రాసిన లేఖను కూడ వారి ద్వారానే పంపించారు.

ఆ ద్రోహులకు ఆయా లేఖల విషయం తెలియగానే వారు ఇంకా అధికముగా దౌర్జన్యం చేయడం ప్రారంభించారు. ఏదో విధముగా యుద్ధ పరిస్థితులు నెలకొనాలి ఆ తరుణంలోనే హజ్రత్ ఉస్మాన్ హత్యచేయాలని ప్రయత్నించారు. కాని వారి ప్రయత్నాలన్నియు వృధా అయిపోయాయి. హజ్రత్ ఉస్మాన్ వారికి అలజడులు చేయుటకు ఎలాంటి అవకాశాన్ని కూడ కల్పించలేదు. చివరికి ఏమి చేయాలో తెలియక రాత్రివేళ అందరు పడుకున్నాక హజ్రత్ ఉస్మాన్ ఇంటిపై రాళ్ళు విసిరేవారు. అంతేగాకా కుటుంబ సభ్యులకు కోపం తెప్పించుటకు వారిని దూషించేవారు. ఫలితముగా వారు కూడ కోపగ్రస్తులై తిరిగి ఆవేశంతో రాళ్ళు విసురుతారు, అప్పుడు ప్రజలతో చూడండి మేము ప్రశాంతంగా ఉన్నాము, కాని వారే రాళ్ళు విసురుతున్నారు అందుకే మేము ఆ దాడులను ఎదుర్కొంటున్నాము అని తెలుపుదాం అని భావించారు. కాని హజ్రత్ ఉస్మాన్ తమ కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాధానం ఇవ్వకూడదని అడ్డుకున్నారు. ఒకరోజు అవకాశం లభించినప్పుడు హజ్రత్ ఉస్మాన్ గోడ వద్దకు వచ్చి ప్రజలతో ఇలా అన్నారు: ఓ ప్రజలరా! మీ దృష్టిలో నేను మాత్రమే పాపాత్ముడను, నేను పాపాత్ముడనని మీరు భావిస్తున్నారు. అలాంటప్పుడు ఇతరులు ఏం తప్పు చేశారు. మీరు నన్ను పాపాత్ముడిగా భావించినప్పుడు నాపై ఎంత దౌర్జన్యం చేయదలుచుకున్నారో అంత దౌర్జన్యం చేసుకోండి అంతేగాని ఇతరులు ఏం తప్పు చేశారు, మీరు వాళ్ళపై కూడ రాళ్ళు విసురుతున్నారు, ఆ రాళ్ళ ద్వారా వారికి కూడ గాయాలు అవుతాయి కదా! అని హెచ్చరించారు. అందుకు ఆ దుష్టులు తాము రాళ్ళు విసరలేదని తిరస్కరించారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ ఒకవేళ మీరు విసరనిచో మరెవరు విసురుతారు? అని ప్రశ్నించారు. అందుకు ఆ దుష్టులు దేవుడు విసురుతున్నాడు కావచ్చును (నవూజు బిల్లాహ్) అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉస్మాన్ రజి మరల వారికి ఈ విధముగా సమాధానం ఇచ్చారు: మీరు అసత్యం పలుకుతున్నారు, ఒకవేళ దేవుడే రాళ్ళు విసురుచున్నచో అతని గురి తప్పదు. దేవుడు విసురునట్టి రాళ్ళు ఎట్టి పరిస్థితులలో కూడ గురి తప్పవు. కాని మీరు విసురుతున్న రాళ్ళే చుట్టు ప్రక్కల పడుతున్నాయి. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ వారి ముందు నుండి తప్పుకొని ఇంట్లోకి వెళ్ళిపోయారు.

అనుచరులను హజ్రత్ ఉస్మాన్ రజి వద్ద ఏకం కాకుండ అడ్డుకుంటున్నప్పటికి అనుచరులు తమ బాధ్యతలను విస్మరించలేదు. పరిస్థితులను దృష్టియందుంచుకొని వారు తమ బాధ్యతలను రెండు విధాలుగా పంచుకున్నారు. పెద్ద వయస్సు ఉన్నవారు, అనుభవం గలవారు ఇతరులపై తమ మాటలు ప్రభావం చూపుతాయని భావించినవారు ప్రజలకు పరిస్థితులను గూర్చి ఎప్పటికి అప్పుడు తెలియజేస్తూ వారిని సిద్ధం చేయడం ప్రారంభించారు. పిన్నవయస్సు వారు మరియు ప్రభావం చేయలేని వారు నవయువకులు మొ॥వారు హజ్రత్ ఉస్మాన్ రజిను కాపాడు కార్యక్రమములో పాల్గొనేవారు. మొదటి వర్గంలో హజ్రత్ అలీ, ఫారిస్‌ను జయించిన హజ్రత్ సఅద్ బిన్ వఖాస్‌లు ఆయా అలజడులను తగ్గించుటకు చాలా వరకు ప్రయత్నించారు. ప్రత్యేకించి హజ్రత్ అలీ రజి ఈ అలజడుల కాలంలో తమ పనులన్నింటిని వీడి కేవలం అలజడులను అదుపు చేయు కార్యక్రమములోనే ఉన్నారు. ఈ ప్రయత్నాలు చేయుచుండగా వారిని అబ్దుర్రహ్మాన్ అనే వ్యక్తి చూశాడు, సాక్షిగా నిలిచాడు కూడ. వారు ఇలా సాక్ష్యమిచ్చారు: విపత్తు కాలంలో హజ్రత్ అలీ రజి తమ పనులన్నింటిని వీడి హజ్రత్ ఉస్మాన్ రజి శత్రువుల కోపాన్ని తగ్గించుటకు మరియు వారిని బాధల నుండి కాపాడుతూ, పరిస్థితులను అదుపులోకి తీసుకవచ్చుటకు రాత్రింభవళ్ళు కృషి చేశారు. ఒకసారి హజ్రత్ ఉస్మాన్ రజికు ఆలస్యంగా మంచి నీరు అందినందుకు ఆ బాధ్యతను చేపట్టుచున్న హజ్రత్ తల్హాను హజ్రత్ అలీ రజి కోపగించుకున్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటికి మంచినీరు చేరేవరకు వారు విశ్రంతి తీసుకోలేదు. ఇతరులు ఒక్కొక్కరు, ఇద్దరు ఇద్దరు వారికి అవకాశం లభించినప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి పొరుగు వారి గృహములో ఏకం కావడం ప్రారంభించారు. అవసరమైనచో మేము మా ప్రాణలు అర్పించుటకైన సిద్ధముగా ఉంటాము కాని హజ్రత్ ఉస్మాన్ ప్రాణాలకు ఎలాంటి హాని కలుగకుండా చూస్తాము అని ప్రతిజ్ఞ చేశారు. ఈ వర్గములో హజ్రత్ అలీ, హజ్రత్ తల్హా, హజ్రత్ జుబైర్ రజిల కుమారులతో పాటు ఇతర అనుచరులు కూడ ఉన్నారు. వీరు రాత్రింభవళ్ళు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటికి కాపాల కాసేవారు. శత్రువులను వారి వద్దకు చేరకుండా చూసేవారు. ఇంత చిన్న బృందం అంత పెద్ద బృందాన్ని ఎదుర్కొలేక పోయేది. కాని ఆ ద్రోహులు మాత్రం ఏదో ఒక కారణంతో హజ్రత్ ఉస్మాన్‌ను హతమార్చాలని ఎదురు చూసేవారు, కాని వారి ప్రయత్నాల వలన ఈ ద్రోహులకు అవకాశం లభించేది కాదు. ఆ నాటి పరిస్థితులను చూసినచో హజ్రత్ ఉస్మాన్ రజికు ఇస్లాం సంరక్షణ కోసం తీసుకున్న ముందుచూపు చర్యలను గమణించినచో ఆశ్చర్యం కల్గుతుంది. 3 వేలకు పైగా శత్రువులు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటి గుమ్మంనకు ఎదురుగా ఉన్నారు. వారి నుండి తప్పించుకోనుటకు ఎలాంటి మార్గం లేదు, పైగా తమను కాపాడుటకు వచ్చినటు వంటి వారిని మీరు మీప్రాణాలను ఆపదలో పడవేసుకోకండి, వారికి కేవలం నాపైనే కోపం ఉన్నది, మీపై ఎలాంటి కోపం లేదని వారిని తిరిగి పంపించేవారు. ఈ దృష్టుల చేతిలో ఇస్లాంకు చాలా పెద్ద ప్రమాదం పొంచి ఉన్నదని, దీని వలన కేవలం బాహ్యా ఐక్యతయే గాకుండా ధార్మికత కూడ విఘాతం కల్గుతుందని ఆ సమయంలోనే హజ్రత్ ఉస్మాన్ రజి గ్రహించారు. ఆ సమయంలో ఇస్లాం సంరక్షణ కొరకు, దాని సుస్థిర కొరకు ఒక్కొక్క అనుచరుడి అవసరం చాలా ముఖ్యమని భావించారు. కావున తమ ప్రాణలను కాపాడు క్రమంలో అనుచరులు ప్రాణాలు పోగోట్టుకోవడం హజ్రత్ ఉస్మాన్ రజికు ఇష్టం లేకుండెను. అందుకే ప్రతి ఒక్కరితో మీరు వారిని విడిచి పెట్టకండి, సాధ్యమైనంత వరకు రాబోవు కాలంలో ఉత్పన్నమవు అలజడులను దూరం చేయుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యం పొందిన అనుచరుల సమాజం క్షేమంగా ఉండాలని హితోపదేశం చేసేవారు. అలా వారు ఎంత నచ్చజెప్పిన కూడ అవకాశం లభించిన ప్రతి అనుచరుడు హజ్రత్ ఉస్మాన్ రజిను కాపాడుటకు వారి ఇంటి వద్దకు చేరుకునేవారు. అలా వారు రాబోవు విపత్తులపై ప్రస్తుతం ఉన్నటు వంటి విపత్తుకే అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. ఒకవేళ వారి ప్రాణాలు ఆ సమయంలో సురక్షితముగా ఉండడానికి కారణమేదైన ఉన్నచో అది కేవలం ద్రోహులు తొందరపడక పోవడమే. అనగా ద్రోహులు తొందరపడకుండా అవకాశం కోసం, సాకు కోసం ఎదురు చూస్తుండేవారు. కాని చివరికి వారికి ఆ అవకాశం కూడ లభించినది. ఆ రోజు ఉస్మాన్ రజిపై దాడి చేయుటకు వారికి ఒక కారణం లభించినది.

చివరికి ఆ సమయం కూడ వచ్చింది. ఇంకా ఎదురు చూడలేక పోయారు. ఎందుకనగా హజ్రత్ ఉస్మాన్ మనస్సును కదిలించునట్లుగా వ్రాసి పంపిన లేఖను అందులో ఉన్నటు వంటి సందేశమును హజ్ సమయంలో యాత్రికుల ముందు చదివి వినిపించడం జరిగింది. ఆ లేఖను ప్రత్యేకించి హజ్ యాత్రికులైన ముసల్మానుల కొరకు మాత్రమే పంపించడం జరిగింది. ఫలితముగా మక్కా యొక్క ఒక కొన నుండి మరోక కొన వరకు అందుకు అనుకూలముగా ప్రతిధ్వనించ సాగింది. అంతేగాకా హజ్ కోసం ఏకమైన ముసల్మానులు హజ్ యాత్రను ముగించుకున్న తరువాత జిహాద్ పుణ్యకార్యమును వదులుకోకూడదని నిశ్చయించుకున్నారు. ఈజిప్ట్‌కు చెందిన దుష్టులను మరియు వారి సహచరులను అంతమొందించాలని ప్రతిజ్ఞ చేశారు. ఆ దుష్టులు గూడాచారులు ఆ విషయాన్ని ఆ ద్రోహులకు చేరవేసినారు. ఫలితముగా ఆయా ద్రోహుల గుడారాలలో భయంకరమైన ఆనావాళ్ళు కనిపించ సాగాయి. చివరికి ఇక హజ్రత్ ఉస్మాన్‌ను హత్య చేయడం కన్న మరో మార్గం లేదని వారు గుసగుసలాడ సాగారు. ఒకవేళ హజ్రత్ ఉస్మాన్‌ను హతమార్చనిచో ముసల్మానుల చేతిలో తమ ప్రాణాలు పోవడం తప్పదని భావించుకున్నారు. వారు ఈ భయాందోళనలో ఉండగానే వారికి హజ్రత్ ఉస్మాన్ రజి సిరియా, బస్రా, కూఫాలకు కూడ లేఖలు వ్రాసిన విషయం తెలిసింది. ముందు నుండే హజ్రత్ ఉస్మాన్ రజి ఆదేశం కోసం ఎదురు చూస్తున్న అక్కడి ప్రజలకు హజ్రత్ ఉస్మాన్ లేఖలు ఉత్తేజాన్ని నింపాయి. అనుచరులు తమ బాధ్యతలను గుర్తిస్తూ మస్జిద్‌లలో మరియు సమావేశాలలో ముసల్మానులందరికి వారి వారి కర్తవ్యాలను గూర్చి గుర్తు చేస్తూ ఆయా దుష్టులకు వ్యతిరేకముగా జిహాద్ చేయుటకు ఫత్వా జారి చేశారు. ఈ క్రమంలోనే వారు ఒకవేళ ఈ రోజు జిహాద్ చేయనిచో ఇకపై ఎన్నడు జిహాద్ చేయలేరని ప్రచారం చేయసాగారు. ఈ విషయాలు తెలియగానే ఒకవైపు ద్రోహుల భయం రెట్టింపు అయింది. మరోవైపు కూఫాలో ఉక్బా బిన్ అమర్, అబ్దుల్లాహ్ బిన్ అబీ ఔఫా, హంజలా బిన్ రబిఅ తమైమి మరియు ఇతర అనుచరులు కూడ ప్రజలను మదీనా వారికి సహాయ సహకారములు అందించుటకు సిద్ధము చేయసాగారు. అదే విధముగా బస్రాలో ఇమ్రాన్ బిన్ హుసైన్, అనస్ బిన్ మాలిక్, హష్షామ్ బిన్ ఆమిర్ వంటి అనుచరులు, అదే విధముగా సిరియాలో ఉబాదహ్ బిన్ సాబిత్, అబూ అమామ మరియు ఇతర అనుచరులు ప్రజలను హజ్రత్ ఉస్మాన్ రజి పిలుపుపై నడుచుకొనుటకు సిద్ధం చేయసాగారు. మొత్తానికి నలువైపుల నుండి ముసల్మానులు సైన్యం రూపంలో మదీనా వాసులకు సహాయ సహకారములు అందించుటకు ముందుకు కదలసాగారు. ఈ వార్తలను వినగానే ద్రోహుల గుండెలు భయందోళనలతో కొట్టుకోసాగాయి. చివరికి ఏమి చెయ్యాలో తెలియక హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చుటకు వారి ఇంట్లోకి బలవంతముగా ప్రవేశించుటకు ప్రయత్నించారు. కాని అనుచరులు వారిని అడ్డుకున్నారు. పరసర్పం ఇరు వర్గాల మధ్య యుద్ధం జరిగింది. అనుచరులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి వారి విశ్వాసం వారి సంఖ్యా లోపాన్ని పూర్తి చేసింది. యుద్ధం జరిగిన చోటు అనగా హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటి ముందు చోటు కూడ చాలా తక్కువగా ఉన్నది. అందువలన ఆ ద్రోహులు అధికముగా ఉన్నప్పటికి వారు ఎలాంటి ప్రయోజనాన్ని పొందలేక పోయారు. హజ్రత్ ఉస్మాన్ రజికు ఈ యుద్ధంను గూర్చి తెలియగానే వారు యుద్ధం చేయకూడదని అనుచరులను అడ్డుకున్నారు. ఆ సమయంలో అనుచరులు హజ్రత్ ఉస్మాన్ రజిను ఒంటరిగా వదిలి వేయడం తమ విశ్వాసానికి, విధేయతతో కూడిన ఆదేశానికి విరుద్ధముగా భావించారు. హజ్రత్ ఉస్మాన్ రజి అల్లాహ్‌పై ప్రమాణం చేసిన కూడ అనుచరులు వారిని ఒంటరిగా వదిలి వెళ్ళడానికి సిద్ధంగా లేకుండెను. చివరికి హజ్రత్ ఉస్మాన్ రజి ఢాలును చేత పట్టుకొని బయటికి వచ్చారు. అనుచరులను తమ ఇంట్లోకి తీసుకొని వెళ్ళి తరువాత తలుపులు వేసుకున్నారు. ఆపై వారు అనుచరులకు మరియు వారి సహాయకులకు ఈ విధముగా ఉపదేశించారు: మీరు ప్రపంచం వైపు మొగ్గు చూపుటకు అల్లాహ్ తాలా మీకు ఈ ప్రపంచమును అందించలేదు. దీని ద్వారా మీరు పరలోక ప్రయోజనాలను పొందుటకు మాత్రమే అనుగ్రహించాడు. ఈ ప్రపంచం అంతరించిపోయేది, పరలోకం ఒక్కటే శాశ్వతముగా మిగిలి యుండేది. అందుకే ఈ అంతరించు పోవు వస్తువులు మిమ్ములను పరద్యాసలోకి మరల్చకూడదు. శాశ్వతముగా ఉండునట్టి వస్తువులు అంతరించి పోవు వస్తువులపై ప్రాధాన్యత నివ్వవలెను. దేవున్ని

కలుసుకొను విషయాన్ని గుర్తుంచుకోండి, సమాజం చెడిపోకుండా చూడండి. మీరు వినాశనపు గుండంలో పడిపోవుచుండగా అల్లాహ్ తాలా మిమ్మలను తన అనుగ్రహంతో కాపాడి పరస్పరం సోదరులను చేసిన దైవానుగ్రహాన్ని విస్మరించకండి. ఆ తరువా త వారు అందరిని అక్కడి నుండి పంపించి వేశారు. దేవుడే మికు రక్షణ కల్పించును అని దుఆ చేశారు. ఇక మీరు నా ఇంట్లో నుండి బయటికి వెళ్ళిపోండి, నన్ను కలువకుండా అడ్డుకున్న అనుచరులను కూడ నా వద్దకు తీసుకరండి అని ఆదేశించారు. అనగా ప్రత్యేకించి హజ్రత్ అలీ, హజ్రత్ తల్హా, హజ్రత్ జుబైర్. వారు బయటికి వచ్చి ఇతర అనుచరులను వెంట తీసుకవెళ్ళిపోయారు. ఆ సమయంలో అక్కడ ప్రశాంత వాతవరణం నెలకొన్నది. ఆ వాతవరణానికి ఆ ద్రోహులు కూడ ప్రభావితులైనారు. తాత్కాలికముగా ఆ సమయంలో ఒక ప్రశాంత వాతవరణం నెలకొన్నది. అందుకే హజ్రత్ ఉస్మాన్ రజి ఆదేశం మేరకు అనుచరులు బయటికి వచ్చినను ఆ ద్రోహులు అనుచరులపై ఏ మాత్రం దాడి చేయలేదు. మొత్తానికి ఆ అనుచరులు బయటికి వెళ్ళిపోయారు. ఇతర ప్రముఖ అనుచరులను ఏకం చేశారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహ అలైహి వసల్లం వెలుగు నింపిన ఒక జ్యోతి ఈ ప్రాపంచిక జీవితమును పూర్తి చేసుకొని పరలోకమునకు వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నప్పుడు వారందరు ఎందుకు ఏకం కాజాలరు?.

మొత్తానికి ద్రోహులు అనుచరులను ఏమి అనలేదు, ఏకం అవుచుండగా అడ్డుకోలేదు. కావున అనుచరులు ఏకమైనారు. ప్రజలు ఏకమైన తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటి పై కప్పుపై నిలబడి ఇలా అన్నారు: మీరు నా వద్దకు రండి. అందరు సమీపంలోకి రాగానే అందరు కూర్చోండి అని అన్నారు. అందుకు అనుచరులు మరియు ఆ సమావేశానికి ప్రభావితులైన ద్రోహులు కూడ కూర్చిండి పోయారు. అలా అందరు కూర్చున్న తరువాత ఇలా అన్నారు: ఓ మదీనా వాసులారా! నేను మిమ్మలను అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను. నా తరువాత మీ కొరకు ఒక ఉత్తమమైన ఖలీఫాను నియమించాలని నేను అతనితో దుఆ చేయుచున్నాను. అల్లాహ్ తాలా నా విషయంలో ఏదేని ఒక తీర్పు వెలువడించ నంత వరకు నేను ఈ రోజు నుండి ఇంటి నుండి బయటికి రాను. మీపై ఈ ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక పరంగా అధికారం చెలాయించు బాధ్యతను నేను ఎవరికి అప్పగించను. ఈ బాధ్యతను నేను అల్లాహు తాలాకు అప్పగిస్తున్నాను. నా తరువాత అతడు ఎవరిని కోరుకుంటాడో వారికే ఆ బాధ్యతలను అప్పగించును. ఆ తరువాత వారిని కాపాడే ప్రయత్నంలో తమ ప్రాణాలను అర్పించకూడదని, తమ తమ ఇంటికి వెళ్ళిపోవుదురని అనుచరులు మరియు ఇతర ప్రజలతో ప్రమాణం తీసుకున్నారు. వారి ఈ నిర్ణయం అనుచరులలో ఒక పెద్ద విభేదానికి కారణమైనది. ఆ విభేదంను మించిన విభేదం మరెక్కడ కనిపించదు. అనుచరులు అనుసరించడం తప్ప మరేమియు ఎరుగరు. కాని ఆ రోజు ఆ అదేశాన్ని అనుచరించడంలో విధేయత కన్న ద్రోహపు వాసనయే అధికముగా వీస్తుండెను. కొందరు అనుచరులు మేము అందుకు అనుకూలముగా అనుసరించినచో అది విధేయత కాదు, ద్రోహం అనబడుతుంది అని భావించ సాగారు. కొందరు అనుచరులు విధేయతతో కూడిన ఈ ఆదేశానికి ప్రాధాన్యతనిస్తూ తరువాత కాలంలో శత్రువులను ఎదురించాలనే ఆలోచనలనే వదిలివేశారు. బహుశా వారు కేవలం విధేయతను ప్రదర్శించడమే తమ కర్తవ్యం అని భావించారు. ఆ ఆదేశాన్ని అనుసరించడం వలన కలుగే నష్టాలను మనం పట్టించుకోకూడదని కొందరు అనుచరులు భావించ సాగారు. కాని మరి కొందరు అనుచరులు ఆ ఆదేశాన్ని అనుసరించడాన్ని తిరస్కరించారు. ఎందుకనగా వారు చూస్తున్నారు: నిశ్చయముగా ఖలీఫా ఆదేశాన్ని పాటించుట తప్పనిసరియే. కాని ఖలీఫాయే తమను వీడి వదిలి పొమ్మని ఆదేశిస్తున్నచో దాని అర్థం మీరు ఖిలాఫత్ అనుబంధం నుండి దూరం కండి అని అర్థమని భావించసాగారు. ఇలాంటి అనుచరణ ద్రోహాన్ని తలపించును. హజ్రత్ ఉస్మాన్ రజి అనుచరులను ఇంటికి పంపడంలోని ఆంతర్యం వారి ప్రాణాలను కాపాడడమే అనే విషయం కూడ వారికి తెలుసు. అనగా అనుచరుల ప్రాణాలను కాపాడడం కోసం. అలాంటప్పుడు వారు అంతగా ప్రేమించే వ్యక్తిని ఆపదలో వదిలి ఇంటికి వెళ్ళడం సమంజసం అవుతుందా?. హజ్రత్ ఉస్మాన్ రజి వారిపై ఉన్నటు వంటి ప్రేమ వలన వారి ప్రాణాలను కాపాడాలని చూస్తున్నారు. అలాంటి సమయంలో వారిని అభిమానించేవారు హజ్రత్ ఉస్మాన్ ఒంటరిగా వదిలివేయడం సాధ్యం కాని పని. ఈ రెండవ వర్గంలో గొప్ప గొప్ప అనుచరులు ఉన్నారు. కావున ఈ ఆదేశం తరువాత కూడ హజ్రత్ అలీ, హజ్రత్ తల్హా, హజ్రత్ జుబైర్ రజిల కుమారులు వారి తండ్రుల ఆదేశం మేరకు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటి ప్రాధాన గుమ్మం ముందు కాపాల కాస్తూ ఉన్నారు. తమ ఖడ్గాలను చేత పట్టుకొని నిలబడ్డారు.

మరోవైపు ద్రోహులలో భయాందోళనలు పెరుగసాగాయి. వారిలో ఉద్రేకం హద్దులు మీరిపోతుంది. హజ్‌ను పూర్తి చేసుకొని ఒక్కొరు మదీనాకు చేరుకోసాగారు. ఇక వారి జీవితపు అంకంను గూర్చిన సమయం త్వరలోనే బయటపడుతుందని అర్థం చేసుకున్నారు. ఈ క్రమంలోనే హజ్రత్ ముఫైరహ్ బిన్ అఖ్నస్ హజ్ యాత్రను ముగించుకొని జిహాద్ చేయాలనే ఉద్దేశంతో మదీనా చేరిన వారిలో మొదటి వారు. వారి ద్వారానే మదీనా ప్రజల రక్షణ కోసం బస్రా నుండి బయలు దేరిన సైన్యం మదీనాకు ఒక రోజు దూరంలో ఉన్నటు వంటి సరార ప్రాంతంలో ఉన్నట్లుగా తెలిసింది. ఆయా వార్తలను విన్న తరువాత ఏదో ఒకటి చేసి తమ లక్ష్యమును నెరవేర్చుకోవాలని ఆ ద్రోహులు తీర్మాణించుకున్నారు. ఎందుకనగా అనుచరులు వారి మిత్రులు హజ్రత్ ఉస్మాన్ రజి అడ్డుకున్న తరువాత కూడ మాకు శత్రువులను అడ్డుకొను శక్తి ఉన్నప్పటికి మేము మౌనంగా ఉన్నచో మేము అల్లాహ్ తాలాకు ఏం ముఖము చూపించగలము అని స్పష్టముగా సమాధానం ఇచ్చారు. వారు తక్కువ సంఖ్యలో ఉన్నందున ఇంటిలోపలి భాగంలో నుండే కాపాడుచున్నారు. తలుపుల వరకు చేరుకోవడం ద్రోహులకు కష్టతరం కాదు. వారు తలుపుల ముందు కర్రలను ప్రోగు చేసి మంట పెట్టారు, ఫలితముగా ద్వారం కాలిపోతుందని, లోపలికి ప్రవేశించ వచ్చని భావించారు. అనుచరులు ఆ దృశ్యాన్ని చూసి ఇక ఇంట్లో ఉండకూడదని భావించారు. ఖడ్గాలు తీసుకొని బయటికి రావడానికి ప్రయత్నించారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి వారిని బయటికి వెళ్ళకుండా అడ్డుకున్నారు. ఇంటికి మంట పెట్టిన తరువాత ఇంకా ఏమి మిగిలి యున్నది. జరుగవలసింది జరుగుతుంది. కావున మీరు మీ ప్రాణాలను కాపాడుకోండి. మీ ఇంటికి వెళ్ళిపోండి అని నచ్చజెప్పారు. వారికి కేవలం నా పైనే కోపం ఉన్నది. కాని త్వరగా వీరు తాము చేసిన దానికి బాధ పడుతారు. నా విధేయతను అనుసరించు బాధ్యత గల ప్రతి ఒక్కరిని నేను ఆ బాధ్యత నుండి స్వతంత్రను కల్పిస్తున్నాను. నా హక్కును మన్నిస్తున్నాను అని తెలిపారు. అయినా కూడ అనుచరులు ఇతరులు వారి ఈ నిర్ణయాన్ని అంగీకరించలేదు. ఖడ్గాలు పట్టుకొని బయటికి వచ్చారు. వారు బయటికి వస్తున్నప్పుడు హజ్రత్ అబూహురైరహ్ కూడ బయటికి వచ్చారు. వారు సైనికుడు కాకున్నను వారు కూడ సైనికుల వలే పోరాడారు. ఇలా అన్నారు. నేటి పోరాటంను మించిన పోరాటం మరొకటి ఉంటుందా?. ఆపై ద్రోహులను చూస్తూ ఇలా అన్నారు: యా ఖౌమి మాలి అద్ఊ కుం ఇలా న్నజాతి వతద్ఊనని ఇలన్నారి (అల్ మోమిన్: 42) ఓ నా జాతి ప్రజలారా! నేను మిమ్మలను మోక్షం వైపు స్వాగతిస్తుండగా మీరు నన్ను నరకం వైపు ఆహ్వానిస్తున్నారు ఎందుకు?.

ఇదొక ప్రత్యేకమైన యుద్ధం. పిడికెడు అనుచరులు తమ ప్రాణాలు లెక్కచేయకుండా ఒక గొప్ప సైన్యాన్ని ఎదురించినది. శాంతి కాముకులైన హజ్రత్ ఇమాం హసన్ రజి కూడ ఆ రోజు పద్యాలు పాడుచూ శత్రువులపై బలంగా దాడులు చేయసాగారు. వారి మరియు ముహమ్మద్ బిన్ తల్హా పద్యాలు ఆ రోజు చాలా ప్రధాన పాత్రను పోషించాయి. వాటి ద్వారా వారిలో ఉన్నటు వంటి విశ్వాసంను గూర్చి తెలుస్తుంది. హజ్రత్ ఇమాం హసన్ ఈ పద్యాలను పాడుతూ శత్రువులపై దాడులు చేశారు.

లా దీనుహుం దీని వలా అనా మిన్‌హుం
హత్తా అసీర ఇలా తమారి షమామి

అనగా వారి ధర్మము నా ధర్మము కదు. వారితో నాకు ఎలాంటి సంబంధం లేదు. శమామ్ పర్వతపు అంచుకు చేరు వరకు నేను వారితో పోరాడుతాను. షమామ్ అరబ్‌కు చెందిన ఒక పర్వతము. దానిని తమ లక్ష్యమును చేరుకొను, ఉన్నత శిఖరాన్ని అధిరోహించు ఉద్దేశముతో పోల్చుతారు. మొత్తానికి హజ్రత్ ఇమాం హసన్ ఉద్దేశమేమనగా, నేను నా లక్ష్యయాన్ని చేరుకునే వరకు నేను వారితో పోరాడుతూనే ఉంటాను . ఎలాంటి ఒప్పందం చేసుకోను. ఎందుకనగా మాలో సాధారణ విభేధాలు తలెత్తలేదు. విజయం సాధించనిదే మేము వారితో ఒప్పందం చేసుకోలేము. ఈ ఆలోచనలు ఆ శాంతి కాముకులైన రాజకుమారుడివి. ఇక తల్హా కుమారుడైన ముహమ్మద్ పద్యాన్ని వినండి.

అనాఇబ్ను మన్ హామా అలైహి బిఉహ్‌దిన్
వరద్ద అహ్‌జాబన్ అలా రఘ్‌మి మఅద్దిన్.

అనగా నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉహద్ యుద్ధంలో కాపాడినటు వంటి వీరుడి కుమారుడను. అరబ్ నాయకులు పూర్తి శక్తి సామార్థ్యములను వెచ్చించినను వారిని ఓడించినవారు. అనగా నేడు కూడ ఉహద్ లాంటి యుద్ధం జరుగుతుంది. ఏ విధముగానైతే నా తండ్రి బాణలతో తన చేతులను గాయపర్చుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చూశాడో ఈ రోజు కూడ నేను అలాగే పోరాడుతాను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ కూడ ఆ యుద్ధంలో పాల్గొన్నారు. చాలా తీవ్రముగా గాయపడ్డారు. మర్వాన్ కూడ చాలా తీవ్రముగా గాయపడ్డారు, మరణపు త్రుటిలో నుండి బయటికి వచ్చారు. ముఫైర్ బిన్ అఖ్నస్ మృతి చెందారు. వారిని హతమార్చిన వ్యక్తి వారిని చూసి ఎలాంటి గాయం లేకుండానే మృతి చెందాడని గ్రహించి గట్టిగా **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్** అని పలికారు. ఆ ద్రోహుల నాయకుడు ఆ వ్యక్తిని చూసి సంతోషించ వలసిన సమయంలో బాధపడుతున్నావు ఎందుకు అని మందలించాడు. అందుకు ఆ వ్యక్తి ఇలా అన్నాడు. ఈ రోజు నేను రాత్రి కల చూశాను. అందులో హజ్రత్ ముఫైరహ్‌ను హత్య చేసిన వ్యక్తిని నరకం లభిస్తుందని సందేశం గలదు. కావున నేను వారిని హత్య చేసినది నేనే అని తెలుసుకొని బాధపడుతున్నాను. పైన పేర్కొన్న వారే గాకుండా ఇతరులు కూడ యుద్ధంలో తీవ్రంగ గాయపడి మృతి చెందారు. అలా హజ్రత్ ఉస్మాన్ రజిను కాపాడు సైన్యం తగ్గిపోయింది. మరోవైపు ఆ ద్రోహులు ఆకాశ హెచ్చరికలు విన్నకూడ తమ మొండి వైఖరిని వీడలేదు. పైగా దేవుని ప్రియమైన సమాజపు సైన్యంతో విరోచితముగా పోరాడ సాగారు. మరోవైపు విశ్వాసులు కూడ తమ స్వచ్ఛమైన విశ్వాసాన్ని ప్రదర్శించ సాగారు. కాపాలా దారులలో అనేకులు మృతి చెందినప్పటికి మిగిలిన కొద్ది మంది విశ్వాసులు ఆ తలుపు వద్ద ఉండి శత్రువులను అడ్డుకోసాగారు. ఈ పరంపరం ఇక ముందు కూడ కొనసాగతుంది. ఇన్షా అల్లాహ్ రాబోవు జుమాలో ప్రస్తావించెదను.

పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు దుఆ చేయాలని కోరుతున్నాను. అలాగే అల్‌జీరియా కొరకు కూడ. అక్కడ మరల వాజ్యములు మోపుతున్నారు. వారందరి కొరకు అల్లాహ్ తఆలా సౌలభ్యములను తెరుచుగాక! వ్యతిరేకుల కఠినములను అల్లాహ్ తఆలా త్వరగా దూరము చేయుగాక! వసతులు కల్పించుగాక!.

ఇప్పుడు నమాజుల తర్వాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలను చదివింతును. వారి గురించి ఇక్కడ ప్రస్తావింతును. పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును.

మొదటి జనాజ, ప్రస్తావన గౌ॥ మౌల్వీ ముహమ్మద్ నజీబ్ ఖాన్ నాయిబ్ నాజిర్ దావతె ఇలల్లాహ్ జునూబీ హింద్ ఖాదియాన్ గారిది. వీరు కీ॥ శే॥ మాస్టర్ బి.ఎమ్.ముహమ్మద్ ఆఫ్ అహ్మదియ్య జమాఅత్ కాకనాడ్, జిల్లా ఎర్నాకులమ్, కేరళ గారిది. 14 ఫిబ్రవరి తేదీన గుండె నొప్పి వలన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం వితంతువుతో పాటు ముగ్గురు కుమారులున్నారు. ముగ్గురు కుమారులు కూడ శుభకరమైన పథకము వఖ్ఫె నౌలో చేరి యున్నారు. ఒక కుమారుడు జామిఅహ్ అహ్మదియ్యహ్‌లో చదువుతున్నాను. మృతులు జన్మతః అహ్మదీయులు కాదు. 17 సం॥ల వయసులో మృతునికి తమ తండ్రి ద్వారా అహ్మదియ్య జమాఅత్ గురించి పరిచయం ఏర్పడినది. అనంతరం వారు జమాఅత్ లిటరేచర్‌తో పాటు “ఇస్లాం తత్వజ్ఞాణం” చదివిరి. ఒక బాలుడు ఎన్ని సంవత్సరముల వయసులో స్వంతంగా నిర్ణయములు తీసుకోవచ్చునని వీరు తమ తండ్రిని అడిగిరి. 17, 18 సం॥ల వయసులో స్వంతంగా నిర్ణయములు తీసుకోవచ్చునని మృతుని తండ్రి సమాధానమిచ్చిరి. కావున మృతుడు మౌలానా ముహమ్మద్ అల్వీ గారి ద్వారా బైఅత్ చేసి జమాఅత్‌లో ప్రవేశించిరి. బైఅత్ గురించి మౌలానా అల్వీ గారిట్లు తమ ఒక స్వప్నము తెలిపిరి. నేను నా స్వప్నములో ఇట్లు చూశాను. చాలా నక్షత్రములు నా వైపు వస్తున్నాయి. వాటిలో ఒక చిన్న నక్షత్రము అతి వేగంగా నా వైపు దూసుకొస్తున్నది. ఈ

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda. Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 15, APR 2021 Issue No. 15.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

చిన్న నక్షత్రమనగా ఈ మృతులైన మౌల్వీ ముహమ్మద్ నజీబ్ ఖాన్ గారని అల్వీ గారు భావించేవారు. ఇలా వారు తమ ఇంట్లో అందరికంటే ముందు బైఅత్ చేశారు. బైఅత్ తర్వాత మృతులు ఒక స్వప్నము చూసినందున జామిఅహ్ అహ్మదియ్యహ్‌లో ప్రవేశము తీసుకొనిరి. ఒక జీవిత సమర్పితునిగా జమాఅత్ సేవ చేయాలని నిర్ణయము తీసుకొనిరి. అక్కడ అనగా ఖాదియాన్‌లో విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత భారత దేశములో వారి నియామకం జరిగినది. మొదట చండీగఢ్‌లో తర్వాత వివిధ ప్రాంతాలలో ముబల్లిఘ్ రూపంలో సేవలందించారు. అనంతరం నేను వారిని నాయిబ్ నాజిర్ దావతె ఇలల్లాహ్‌గా నియమించితిని. ఇదే విధంగా నూరుల్ ఇస్లాం విభాగములో చాలా మంచిగా వీరు ప్రచారము చేస్తుండిరి. వీరు ఉపవాసములు, నమాజులు పాటించేవారు. తహజ్జుద్ నమాజ్ సలుపేవారు. ఖిలాఫత్ పట్ల స్వచ్ఛమైన సంబంధము, విశ్వసనీయత, నిజమైన అభిమానము, విశ్వాసము కలిగి వుండిరి. ప్రతి పనిని వినయముతో, అతి శ్రద్ధతో, పద్ధతి ప్రకారము నిర్ణీత సమయములో చేసేవారు. పనిని చాలా గంభీరంగా, సమయస్ఫూర్తితో చేయాలని వారి స్వభావములో ఇమిడి వుండెను. ప్రార్థన వైపు ప్రత్యేక శ్రద్ధ వుండెను. కుటుంబ సభ్యులకు కూడ ఈ విషయములను సూచించేవారు. ప్రజా సేవా కార్యక్రమాలలో సైతం చాలా బాగా పాల్గొనేవారు. నూరుల్ ఇస్లాం విభాగ ఇంచార్జి షీరాజ్ గారిట్లు వ్రాసిరి. క్రమం తప్పకుండా బైతుద్దుఆకు వచ్చి అందులో దుఆ చేసేవారు. చాలా ధర్మమూర్తులు. ధార్మిక సేవ చేయాలనే నిస్వార్థ స్ఫూర్తి కలిగి వుండిరి. వర్తమాన ఖలీఫా ద్వారా నిర్ణయించిన సంస్కరణ, ప్రచార లక్ష్యములను చేరుటకు నిమగ్నమై వుండేవారు. మలయాళం భాషలో జమాఅత్ పుస్తకముల అనువాదముతో పాటు అనువాదము చేసిన పుస్తకముల రివ్యూ, చెకింగ్ చేయు అనుగ్రహము కూడ వీరికి లభించినది. నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ మృతుని సేవల గురించి ఇట్లు వ్రాసిరి. మృతులు అల్ విసియ్యత్, తజల్లియాతె ఇలాహియ్యహ్, ఇర్ఫానె ఇలాహీ, ఖాయిదహ్ యస్సర్నల్ ఖుర్ఆన్, వఖ్ఫె నౌ గురించి నా ఖుత్బాల అనువాదము మలయాళం భాషలో చేయు అనుగ్రహము పొందిరి. ఇదే విధంగా తఫ్సీరె సఘీర్ మలయాళం అనువాదము మలి ముద్రణ సమయములో దానిని చెకింగ్ చేయు అనుగ్రహము కూడ పొందిరి. వీరి ఒక పుస్తకము నిసాబె తాలీమ్ మలయాళం భాషలో మూడు భాగాలలో గలదు. 2013వ సం॥ నుండి 2016వ సం॥ వరకు సదర్ రివ్యూ కమిటి కేరళగా సేవలదించు అనుగ్రహము వీరికి లభించినది. జిల్లా ఎర్నాకులం కేరళ అమీర్ గారిట్లు తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలను అనువదించి ప్రజలకు అందించాలనే తపన మృతునికి వుండెను. బలహీన విశ్వాసులను స్థిరత్వ స్థాయి వరకు చేర్చుటకు, వారు నిలకడగా వుండుటకు ఎల్లప్పుడు కృషి చేసేవారు. అల్లాహ్ తఆలా మృతుని స్థాయి అంతస్థులను పెంచుగాక!

రెండవ జనాజ నజీర్ అహ్మద్ ఖాదిమ్ గారిది. వీరు చౌధ్రీ అహ్మద్ దీన్ చట్టహ్ గారి కుమారులు. మునీర్ బిస్మిల్ అడీష్నల్ నాజిర్ ఇషాఅత్ గారి పెద్ద సోదరులు. ఫిబ్రవరి 6వ తేదీన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్. వీరి దాద చౌధ్రీ షాహ్ దీన్ గారి ద్వారా వీరి వంశములో అహ్మదియ్యత్ ప్రవేశించినది. నజీర్ ఖాదిమ్ గారు కళాశాల కాలము నుండే ధార్మిక సేవను ప్రారంభించిరి. ఉపన్యాసము, రచనలో అల్లాహ్ తఆలా వారికి ప్రత్యేక ప్రతిభ ప్రసాదించెను. యవ్వనము నుండి జీవిత చివరి శ్వాస వరకు ఉపన్యాసము, రచన, ఉపదేశము ద్వారా ధార్మిక సేవ, ధార్మిక ప్రచారములో నిమగ్నమై వుండిరి. ఖుద్దాముల్ అహ్మదియ్యహ్ రబ్వాలో ముఆవిన్ సదర్‌గా వుండిరి. తర్వాత ముతమిద్ రూపంలో సేవలందించు అనుగ్రహము పొందిరి. అనంతరం నాయిబ్ అమీర్ జిల్లా బహావల్‌నగర్‌గా కూడ వుండిరి. నాయిబ్ ఖాయిద్ ఉమూమి మజ్లిస్ అన్సారుల్లాహ్‌గా కూడ సేవలందించిరి. రబ్వాలో ఖాజీ దారుల్ ఖజా (న్యాయమూర్తిగా) కూడ వుండిరి. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణముతో వ్యవహరించుగాక! వారి బంధుమిత్రులు వారి పుణ్యములను కొనసాగింతురు గాక!, వారి పుణ్యములను కొనసాగించుటకు వారి పిల్లలను అనుగ్రహించుగాక!

మరో ప్రస్తావన గౌ॥ అల్‌హాజ్ డాక్టర్ నానా ముస్తఫా ఏటిబాటింగ్ గారిది. వీరు ఘానాలో అల్‌హాజీ చూచూ పేరుతో సుప్రసిద్ధులు. జనవరి 17వ తేదీన 70 సం॥ల వయసులో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు క్రైస్తవ కుటుంబములో జన్మించిరి. 1979వ సం॥లో అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము వీరికి లభించెను. వీరు ఒక డ్రైవర్‌గా తమ ఆదాయమును ప్రారంభించిరి. అమీర్ అబ్దుల్ వహ్హాబ్ ఆదమ్ గారికి సుదీర్ఘ కాలము వరకు డ్రైవర్‌గా సేవలందించు అవకాశము వీరికి లభించినది. ఇంగ్లాండ్, తర్వాత ఘానాలో జమాఅత్ ప్రెస్‌లో సేవలందించు అవకాశము వీరికి లభించినది. కొంత కాలము వరకు జాపాన్‌లో కూడ వుండిరి. అక్కడ వీరిని వీరు నివాసముంటున్న చోట లోకల్ అధ్యక్షులుగా నియమించడం జరిగెను. నేను కూడ వున్నప్పుడు చూశాను. చాలా చిరునవ్వుతో ఎల్లప్పుడు ధార్మిక పనులలో నిమగ్నమై వుండేవారు. ఎలాంటి పదవి లేకున్నను ఎల్లప్పుడు ఏదైనా సేవ కొరకు సిద్ధముగా వుండేవారు. తర్వాత వీరు తమ వ్యాపారము మొదలు పెట్టారు. అనంతరం అభివృద్ధి చెందుతు ఘానాలో ప్రముఖ వ్యాపారులలో వీరు పరిగణించబడేవారు. వీరికి ఒక ఫ్యాక్టరీ కూడ వుండెను. అది చూచూ ఇండస్ట్రీ పేరుతో ప్రసిద్ధి చెందెను. వీరు తమ వ్యాపార సఫలమును అల్లాహ్ తఆలా కృపానుసారము, వర్తమాన ఖలీఫా దుఆలు, త్యాగ స్ఫూర్తితో జోడించేవారు. ధన త్యాగములు చాలా చేశారు. జాతీయ జాయిదాద్ కార్యదర్శిగా ఘానాలో 11 సం॥ల వరకు సేవలందించు అవకాశము వీరికి లభించెను. రీజ్నల్ అధ్యక్షులుగా సేవలందించు అనుగ్రహము వీరికి లభించెను. మృతులు అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం ముగ్గురు భార్యలు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. వీరికి ఒక కుమారుడు కూడ వుండెను. కాని మూడు సంవత్సరముల క్రితం అతడు మృతి చెందెను.

ముబారక్ అహ్మద్ ఆదిల్ అక్కడి అనగా కోఫీరెడ్వా మిష్నరి ఇంచార్జి ఇట్లనిరి. వీరి విశిష్టతలలో ధర్మ, మానవత్వ సేవ కొరకు సమయము, ధనమును నిర్విరామంగా ఖర్చు చేయుట, నిరాడంబరత అధికంగా వుండెను. తహజ్జుద్ నమాజ్, ఐదు పూటల నమాజ్‌లను సలుపుటకు ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. చందాలు క్రమం తప్పకుండా నిర్ణీత సమయములో చెల్లించేవారు. ఒక మస్జిద్‌ను వారు పూర్తిగా తమ ఖర్చులతో నిర్మించిరి. ఇంకా అనేక మస్జిదుల నిర్మాణములో సగం కంటే ఎక్కువ ఖర్చు చెల్లించిరి. ఇంకా కొన్ని ప్రచార కేంద్రముల నిర్మాణము, మరమ్మతులో అధిక భాగము చెల్లించిరి. జమాఅత్ భూములను ఎవరైనా ఆక్రమించినచో లేదా మరేదైనా సమస్య ఎదురైనచో చట్టరీత్యా చర్యలు చేపట్టుటకు స్వయంగా న్యాయవాదిని నియమించుకొని చర్యలు చేపట్టేవారు. తర్వాత ఖర్చులన్ని తమ వద్ద నుండే చెల్లించేవారు. జమాఅత్ నుండి తీసుకునేవారు కాదు. అహ్మదియ్యత్ ప్రచారము కొరకు వారి హృదయములో ఒక ప్రత్యేక ఉత్సాహము, ఆసక్తి వుండెను. తల్లిదండ్రులకు కూడ సందేశమందించి అహ్మదియ్యత్‌లో చేర్చిరి. పది సంవత్సరముల కంటే ఎక్కువ కాలము నుండి ఒక రేడియో స్టేషన్‌లో తమ స్వంత ఖర్చులతో అర గంటతో కూడిన ప్రచార కార్యమ్రము నడుపుతుండిరి. అది ఘానాలో సగం దేశములో ప్రసారమతువుంది. ఇప్పటికి నడుస్తుంది. ఇంకా వారికి ఒక టీ.వి.ఛ్యానల్ కూడ వుండెను. అందులో కూడ తమ ఖర్చుతో ప్రతి రోజు ఒక కార్యక్రమము చూపిస్తుంటారు. ప్రతి వారము ప్రచారముతో కూడిన రేడియో కార్యక్రమము ప్రసారము చేయించేవారు. ఈ కార్యక్రమాల ద్వారా లక్షలాది ప్రజలకు జమాఅత్ సందేశము అందెను. వందలాది మందికి అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము లభించెను. ఒక వాహనమును కేవలం ప్రచార కార్యక్రమాలకు అంకితం చేసిరి. ప్రచార, శిక్షణ బాధ్యతలను నెరవేర్చుటకు సౌలభ్యము కొరకు వాటిని వేగవంతం చేయుటకు కొందరు ముఅల్లిమీన్లు, మురబ్బీలకు మోటర్ సైకిళ్లు, కార్లు కూడ ఇచ్చి వుండిరి. మౌనంగా వారికి ఆర్థిక సహాయము కూడ అందించేవారు. అహ్మదియ్యత్‌ను తమ స్వంత విలువైన ఆస్తిగా ప్రేమించి, ఆదరించి వినయముతో దాని సేవ, రక్షణ చేయవలెనని, ప్రచారము కొరకు అన్ని రకాల త్యాగములు చేయవలెనని, తద్వారా అల్లాహ్ తఆలా అనేక శుభములు, ఉపకారములు చేయునని జమాఅత్ సభ్యులకు హితబోధ చేసేవారు. వీరు స్వయంగా ఆదర్శంగా వుండిరి. వీరు ఇలా ఇతరులకు ఉపదేశములు చేసేవారు. అందుకు తాము స్వయంగా ఆదర్శంగా వుండుటకు ప్రయత్నించేవారు. కోఫోరీడ్వా ఆసుపత్రి రీజన్‌లో అతి పెద్ద ఆసుపత్రి. దానిలోని రహదార్లు పగిలిపోయెను. లోపల రోగులకు ఇబ్బందులు ఎదురయ్యేవి. వారు తమ స్వంత ఖర్చులతో రహదార్లు నిర్మించిరి. ప్రారంభోత్సవము కొరకు రీజ్నల్ మినిస్టర్‌తో పాటు రాజకీయ ప్రముఖులు, వైద్యులను, మీడియా ప్రతినిధులు వచ్చి వుండిరి. వారందరు అహ్మదియేతరులు లేదా క్రైస్తవులే. ఈ సందర్భంగా వారిట్లు తమ అభిప్రాయములు తెలిపిరి. నేనొక అహ్మదీ ముస్లింను. మసీహ్ ద్వితీయ అవతరణ రూపంలో మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అవతరించారని నేను విశ్వసిస్తాను. మసీహ్ మౌవూద్, వారి ఉత్తరాధికారులే నాకు దైవ హక్కులతో పాటు మానవ సేవ చేయాలని నేర్పించిరి. కావున ఒక అహ్మదీ ముస్లింగా నేను మానవులతో సానుభూతి చేయుటకు, వారి బాధను దూరము చేయుటకు ప్రయత్నించుట నా కర్తవ్యమని నేను భావిస్తాను. ఇదే కారణము వలన నేను ఈ ఆసుపత్రిలో రహదార్లు నిర్మించాను. 48 సం॥ల వయసులో వారు మరొక్కసారి జమాలుద్దీన్ ముఅల్లిమ్ గారితో పవిత్ర ఖుర్ఆన్ చదివిరి. సరిగ్గా చదవాలనే ఉద్దేశముతో యస్సర్నల్ ఖుర్ఆన్ కూడ రెండవ సారి నేర్చుకొనిరి. అనంతరం క్రమం తప్పకుండా అనువాదముతో పాటు పవిత్ర ఖుర్ఆన్ పఠనమును కొనసాగించిరి. చాలా గ్రహించేవారు. చాలా మంది పిల్లలను వారు తమ వద్ద వుంచుకొనిరి. వారి నివాసము కొరకు తమ ఇంట్లో గదులు కేటాయించిరి. వారి ధార్మిక, ప్రాపంచిక విద్య కొరకు ఏర్పాట్లు చేసి వుండిరి. సారాంశమేమనగా వీరు అనేక పుణ్యములు చేసేవారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించు గాక!. స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి సంబంధీకులు కూడ వారి పుణ్యములను కొనసాగింతురు గాక!

మరో ప్రస్తావన ఫజల్ దీన్ రబ్వా గారి కుమారులైన గౌ॥ గులాం నబీ గారిది. వీరు జియావుర్రహ్మాన్ తయ్యిబ్ మురబ్బి సిల్సిలహ్ గాబోన్ గారి తండ్రి. ఫిబ్రవరి 2వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. జన్మతః అహ్మదీయులు. బ్యాంకులో ఉద్యోగము చేసేవారు. పదవి విరమణ తర్వాత అక్కడి నుండి దస్క వచ్చి నివాసము ఏర్పాటు చేసుకొనిరి. అక్కడ ఆర్థిక కార్యదర్శిగా వుండిరి. జయీమ్ అన్సారుల్లాహ్‌గా వుండిరి. ఇమాముస్సలాత్‌గా సేవలందించిరి. తహజ్జుద్ తప్పక సలుపేవారు. నమాజులు మస్జిదులో సలుపుటకు ప్రయత్నించేవారు. క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ గట్టిగా చదివేవారు. చాలా మృదుస్వభావికులు, సహనము, కృతజ్ఞత గల వ్యక్తులు. నేనింతకు ముందు చెప్పినట్లు వీరు జియావుర్రహ్మాన్ తయ్యిబ్ మురబ్బి సిల్సిలహ్ గారి తండ్రి. ప్రస్తుత పరిస్థితుల వలన మురబ్బి గారు తమ తండ్రి జనాజ, సమాధి కార్యక్రమములో పాల్గొనలేక పోయిరి. అల్లాహ్ తఆలా వారికి కూడ సహనము, ధైర్యము ప్రసాదించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక!

---ఖుత్బా సానియా---

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz